Pubilshed from Kakinada

PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 117 Issue No : 117 | మంగళవారం Tuesday | మార్చి 10, 2026 10 MARCH 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

- కోటా బియ్యం కొట్టేసిన కేసుల్లో పీడీ యాక్ట్
- పట్టుబడింది కొన్నే.. పట్టుబడనవి మరెన్నో..
- జయంతి గ్రామం ఒక కోటరీగా చేసుకుని..
- నిఘా వ్యవస్థలను సైతం నివ్వెర పోయేలా చేస్తూ...
- అల్లరి మూకలను అండగా ఉంచుకుని..
- అక్రమ రవాణాకు అడ్డొచ్చిన వారిపై ఆంబోతుల దాడి చేస్తూ...
- అనేక మందికి లంచాలు ఇస్తూ..
- పుష్ప సినిమా లాగా రియల్ పుష్ప గా మారి...
- గత ప్రభుత్వంలో చెలరేగి పోయి..
- పేదల బియాన్ని పక్కద్రోవ పట్టించి..
- పందికొక్కులా దోచుకుని తింటూ..
- నందిగామ,ఇబ్రహీంపట్నం, అటు సత్తుపల్లి, ఖమ్మంలో కూడాను దుకాణం తెరిచి..
- దోపిడే ఊపిరి దాడులే ప్రధాన లక్ష్యంగా దందా సాగించి..
- బెంగుళూరు కేంద్రంగా లావాదేవీలు నిర్వహిస్తూ..
- కరుడు గట్టిన రేషన్ మాఫియా గా తయారై..
- కోట్లకు పడగలెత్తిన ఖాజా సత్యం..
- ఖాజా సత్యం తోనే సరి పెడతారా..ఇంకా...?

## కటకటాలకు ఖాజా సత్యం..



(రామమోహన్ రెడ్డి)

ఖాజా సత్యం అలియాస్ సత్యనారాయణ ఒక కరుడు గట్టిన రేషన్ మాఫియా డాన్.ఇతని వ్యాపార సామ్రాజ్యం అంతా ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలంలోని జయంతి గ్రామం.జయంతి గ్రామమంటే ఒక రకంగా చెప్పాలంటే అల్లు అర్జున్ హీరోగా తీసిన పుష్ప-1,పుష్ప-2 సినిమాలు కూడా చాలా తక్కువే అని చెప్పాలి. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజల నోటికాడి బియ్యం ను నందిగామ నియోజకవర్గ పరిధిలోనే కాకుండా మైలవరం, తిరువూరు,నియోజకవర్గ పరిధిలో అనేక మంది దళారులను నియమించుకుని ఇంటింటికి వెళ్లి కలెక్షన్స్ చేసే విధానం ఒకటి నేరుగా రేషన్ డీలర్ల నుంచే కొనుగోలు చేసి తన అడ్డా ,తనకు అండ దండా ఉన్న జయంతి గ్రామంకు తరలించి అక్కడ రీసైకిల్ చేసి అంటే సంచులు మార్పిడి చేసి లారీలకు లారీలు నేరుగా కాకినాడ కు తరలిస్తూ కోటా బియ్యం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగించి కోట్లకు పడగలెత్తారని అటు జిల్లా అధికారులకు ,ఇటు రాజకీయ నాయకులు కు తెలిసిన వ్యవవహారమే.

2 లో

### కరుగట్టిన రేషన్ మాఫియా డాన్ కాజా
## సత్యనారాయణపై పీడీ యాక్ట్

- రేషన్ బియ్యాన్ని అక్రమ మళ్లింపు, రవాణా మరియు స్మగ్లింగ్ వంటి నేరాలకు పదే పదే పాల్పడుతూ
- విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ అధికారులపై దౌర్జన్యాలకు బెదిరింపులకు పాల్పడుతూ
- ప్రజల భద్రతకు భంగం కలిగించడానికి కారణం అవుతూ
- ప్రజల ఆర్థిక మరియు ఆహార భద్రత కు ముప్పు వాటిల్లుతున్నందున , ప్రజా శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తున్నందున
- అతనిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ అమలు చేసేందుకు సీపీ ఎస్.వి.రాజ శేఖర బాబు జిల్లా కలెక్టర్ కి సిఫార్సు
- ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ ( PD ACT ) అమలు చేస్తూ ఆదేశాలు ఇచ్చిన కలెక్టర్ డా.లక్ష్మీష
- రాజమండ్రి జైలుకు సత్యం తరలింపు

వివరాలు లోపల పేజీలో



## ఏపీ మద్యం కుంభకోణం కేసు..

### ఈడీ దర్యాప్తు ముమ్మరం

- ఈడీ విచారణకు హాజరైన ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడు, చాణక్య
- రెండు గంటల విచారణ తర్వాత వెళ్లిపోయిన ధనుంజయరెడ్డి
- నగదు రూపంలో లావాదేవీలపై ఈడీ అధికారుల ప్రశ్నలు

2 పేజీలో..

- గత పాలనలో మంత్రులే ముఠాలు కట్టి భూ అక్రమాలకు పాల్పడ్డారు
- గత పాలకులు కుంభకోణాలు చేశారు... కల్తీ మద్యంతో ప్రాణాలు తీశారు
- నాడు నేరాలు-ఘోరాలు... నేడు అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలు
- నంద్యాల జిల్లా కొత్తబురుజులో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో సీఎం చంద్రబాబు

### భూ అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ పెడతాం
## జైళ్లకు పంపుతాం

ప్రజాభూమి ప్రతినిధి, నంద్యాల జిల్లా :
వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి రాష్ట్రంలోని భూ సమస్యలన్నీ పరిష్కరించేలా ప్రణాళికాబద్ధంగా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎలాంటి భూ వివాదాలు లేకుండా చర్యలు తీసుకుని... ట్యాంపర్ చేయడానికి ఆస్కారం లేని విధంగా రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్రంలోని రైతుల భూములకు భద్రత కల్పించడంతోపాటు... వారి ఆదాయాలు పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నంద్యాల జిల్లా డోన్ మండలం కొత్తబురుజులో మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు సీఎం అందించారు.

2 లో



### ఓటర్ల జాబితా సవరణపై
## అప్రమత్తంగా ఉండాలి

- ఎక్కడా పార్టీ ఓట్లు తొలగించకుండా జాగ్రత్త పడాలి
- అవసరమైతే టాస్క్‌ఫోర్స్‌లా ఏర్పడి పని చేయాలి
- ఈ ప్రక్రియలో పార్టీ బూత్ కమిటీలది కీలకపాత్ర
- సజ్జల రామకృష్ణారెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ బూత్ కమిటీ విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం. పార్టీ జోనల్ ఇంఛార్జ్‌లు, పార్టీ జిల్లాల అధ్యక్షులు, పార్టీ జిలా స్థాయి బూత్ కమిటీల అధ్యక్షులతో రాష్ట్రంలో జరగనున్న ఓటర్ల జాబితా సవరణ..

2 పేజీలో..



### పశ్చిమాసియా
## పరిణామాలు ఆందోళనకరం

విదేశాంగ మంత్రి జయశంకర్

న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో జరుగుతున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని విదేశాంగ మంత్రి ఎస్. జయశంకర్‌లు రాజ్యసభలో పేర్కొన్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు, ప్రాంతీయ ఉద్రిక్తతలపై మాట్లాడుతూ .... సమస్యలకు చర్చలు, సంప్రదింపుల ద్వారా పరిష్కారం కనుక్కోవాలని భారత్ విశ్వసిస్తోందని చెప్పారు. ప్రధాని మోడీ ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నారని ఆయన అన్నారు.

- మిగతా 2లో..

### దేవదేవుడికే భూములమ్మిన వ్యాపారి
## చంద్రబాబు

**ఆలయాలు, కళ్యాణ మండపాలకు దాతల నుంచే భూమి**

- టీటీడీ ఎక్కడా వాటి కోసం భూములు కొనుగోలు చేయలేదు
- చెన్నై, భువనేశ్వర్, మహారాష్ట్ర, జమ్మూ కశ్మీర్‌లోనూ అదే పద్ధతి
- కానీ అమరావతిలో మాత్రం చంద్రబాబు టీటీడీకి భూమి అమ్మారు
- టీటీడీ ముక్కు పిండి మరీ రూ.12.50 కోట్లు వసూలు
- రాజధానిలో చంద్రబాబు రియల్ ఎస్టేట్ వ్యాపారానికి పరాకాష్ట
- చివరకు దేవదేవుడినీ వదిలి పెట్టలేదు
- టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి

2 పేజీలో..



ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి :
తిరుమల సంప్రదాయాలకు భిన్నంగా అమరావతిలో దేవదేవుడి ఆలయ నిర్మాణం కోసం టీటీడీ దగ్గర ముక్కుపిండి డబ్బులు వసూలు చేసిన నీచ చరిత్ర చంద్రబాబుదని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆక్షేపించారు. చంద్రబాబు తన రియల్ ఎస్టేట్ వ్యాపార ప్రయోజనాలకు చివరకు తిరుమలను కూడా వాడుకోవడం అత్యంత హేయమని ఆయన మండిపడ్డారు.



ప్రజాభూమి

మంగళవారం, మార్చి 10, 2026 2

## దేవదేవుడికే భూములమ్మిన వ్యాపారి

# చంద్రబాబు

ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా సరే, శ్రీవారి ఆలయ నిర్మాణానికి దాతలు లేదా ప్రభుత్వాలు ముందుకొచ్చి భూములు ఉచితంగా అందజేస్తుంటే, ఇక్కడ చంద్రబాబు మాత్రం 2018లోనే అమరావతిలో 25 ఎకరాల స్థలాన్ని ఎకరం రూ.50 లక్షల చొప్పున రూ.12.50 కోట్లకు బలవంతంగా కొనిపించారని వెల్లడించారు. శ్రీవారి ఆలయ నిర్మాణానికి భూమి ఉచితంగా ఇవ్వాలని టీటీడీ కోరినా, చంద్రబాబు లెక్క చేయలేదని చెబుతూ, అందుకు తగిన ఆధారాలు చూపారు. చివరకు రియల్ ఎస్టేట్ వెంచర్లలోనూ ఆలయ నిర్మాణాలకు అనుమతి ఇవ్వడం చంద్రబాబు ధన దాహానికి నిదర్శనమని తిరుపతిలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన భూమన కరుణాకర్‌రెడ్డి గుర్తు చేశారు. ఇంకా ఏం మాట్లాడారంటే"

దేశంలోనే కాకుండా, విదేశాల్లో సైతం ఎక్కడ తిరుమల శ్రీవారి ఆలయం కట్టినా, భూమి కొనుగోలు సంప్రదాయం లేదు. చెన్నై, భువనేశ్వర్, మహారాష్ట్ర, జమ్మూ కశ్మీర్‌లోనూ శ్రీవారి ఆలయాలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే ఉచితంగా భూములు సమకూర్చాయి. చివరికి టీటీడీ కళ్యాణ మండపాలకు సైతం దాతలు ముందుకొచ్చి భూములతో పాటు, 40 శాతం నిధులు నిర్మాణానికి డిపాజిట్ చేయాలనే నిబంధన ఉంది. గతంలో చెన్నైలో శ్రీవారి ఆలయం విస్తరించడం కోసం భూములు కొనాల్సి వస్తే టీటీడీ అంగీకరించకపోవడంతో, ఆలయ కమిటీ చైర్మన్ తన సొంత డబ్బుతో భూమి కొనుగోలు చేసి ఆలయానికి విరాళంగా ఇచ్చారు. మాట్లాడితే శ్రీ వెంకటేశ్వరస్వామి తన ఇంటి ఇలవేల్పు అని చెప్పుకునే చంద్రబాబు, అమరావతిలో ఆలయ నిర్మాణం కోసం టీటీడీ నుంచి భూమి కొనుగోలు చేయించడం హేయం. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు తొలిసారి సీం అయ్యాక, అమరావతిలో ఆలయ నిర్మాణం కోసం భూమి ఉచితంగా ఇవ్వాలంటూ, 2018 ఆగసు ?ట28న టీటీడీ, ఏపీ ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. అయినా ససేమీరా అన్న సీఎం చంద్రబాబు, ఎకరాకు రూ.50 లక్షల చొప్పున, 25 ఎకరాలకు రూ.12.50 కోట్లు టీటీడీ ముక్కు పిండి వసూలు చేయడమే కాకుండా, అనేక నియమ నిబంధనలు విధించారు. ఇన్ని చేసిన చంద్రబాబు, దేవదేవుడే తన దగ్గర భంగపడి డబ్బులిచ్చి ఆలయం నిర్మించాలని కోరినట్లుగా వ్యవహరిస్తున్నాడు. అమరావతిలో రియల్ ఎస్టేట్ వ్యాపార అభివృద్ధి కోసం సాక్షాత్తూ శ్రీ వెంకటేశ్వరస్వామినే వాడుకోవాలని భావించిన చంద్రబాబు, నాడు అక్కడ టీటీడీ ఆలయ నిర్మాణాన్ని ప్రతిపాదించారు. ఇంకా ఆలయ నిర్మాణానికి దాదాపు రూ.200 కోట్ల భారీ వ్యయం చేయాలని నిర్ణయించారు. కాగా, కోయంబత్తూరులో జీ స్ట?్వకర్ అనే రియల్ ఎస్టేట్ వెంచర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణానికి సీఎం కార్యాలయం నుంచే ప్రతిపాదనలు వెళ్లాయి. ఆ తర్వాత మూడు నెలల క్రితం టీటీడీ బోర్డు సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. ఇలా శ్రీవారి ఆలయ నిర్మాణాల్లోనూ రియల్ ఎస్టేట్ వ్యాపార ప్రయోజనాలు చూస్తున్న చంద్రబాబుకు, స్వామి వారి మీద భయం, భక్తి ఉన్నాయంటే ఎవరు నమ్ముతారు?. చంద్రబాబు దేవుడిని అడ్డం పెట్టుకుని ఇన్ని దారుణాలు చేస్తున్నాడు కాబట్టే ఆయన పాపాలు వరుసపెట్టి పండిపోతున్నాయి. ఇందాపూర్ ముసుగులో హెరిటేజ్ కి టీటీడీ నిధులు దోచిపెట్టడానికి చంద్రబాబు చేసిన కుట్రల దగ్గర నుంచి ప్రతిదీ స్వామివారే బయటకు తీసి మాతో పలికిస్తున్నాడు. నిన్న ఇందాపూర్ నుంచి నెయ్యి తీసుకొచ్చే నెయ్యి ట్యాంకర్ కడపలో బోల్తా పడింది. తీరా చూస్తే టీటీడీ దగ్గర కొండ మీద రెండు రోజులుకు సరిపోయే నెయ్యి కూడా లేదు. ఈరోజు (సోమవారం) ఉన్న నెయ్యి స్టాక్ కేవలం 3,500 కేజీలు మాత్రమే. వారు ఎంత బుకాయించినా ఇది నిజం. స్వామి వారి లడ్డూ ప్రసాదం పట్ల ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనం.

**ఇకనైనా బీఆర్ నాయుడితో రాజీనామా చేయించాలి :** ఆడవారి జోలికెళితే ఎవరికైనా అదే ఆఖరి రోజు అవుతుందని మహిళా దినోత్సవం సందర్భంగా చెప్పిన చంద్రబాబు.. బీఆర్ నాయుడి వేధింపులపై ఏడాది కిందటే ఒక మహిళ నేరుగా ఆయనకే లేఖ రాస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఆయనకు ఏకంగా టీటీడీ చైర్మన్ పదవి కట్టబెట్టారు. మరి ఇది నిజంగా మహిళలకు న్యాయం చేయడమేనా?. ఆ తర్వాత తాజాగా బీఆర్ నాయుడి అశ్లీల వీడియోలు బయటికొచ్చాయి. అయినా చంద్రబాబు స్పందించడం లేదు. కనీసం మహిళా దినోత్సవం రోజైనా ఆయనతో రాజీనామా చేయించి ఉంటే బాగుండేది. కానీ, చంద్రబాబు ఆ పని చేయలేదు. అలా చంద్రబాబునాయుడు ప్రోత్సహించడం వల్లే, అతి పవిత్రమైన భగవద్గీత గురించి కూడా బీఆర్ నాయుడు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని"భూమన కరుణాకర్‌రెడ్డి గుర్తు చేశారు.

# కటకటాలకు ఖాజా సత్యం..

మొదటి పేజీ తరువాయి

ఇక్కడ ఈ కేటుగాడి నేర చరిత్ర చాలా ఉందని అక్కడి వారు చెప్పుకు రావడం సహజమే. ఇతగాడి నేర సామ్రాజ్యాన్ని కాపాడేందుకు అన్ని వ్యవస్థలు అండగా ఉన్నాయన్నది అక్షర సత్యం గా చెప్పవచ్చు. సమాజానికి అత్యంత ముఖ్యమైన వ్యవస్థ పాత్రికేయ వ్యవస్థ ఖాజా సత్యం చెప్పుచేతుల్లో ఉంచుకున్నారన్న వాస్తవం లేక పోలేదు. ఇక ప్రతినిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేయాల్సిన రెవెన్యూశాఖ, ఎన్ఫోర్స్మెంట్ ,స్థానిక పోలీసు శాఖ ఈ కోటా బియ్యం కేటుగాడు వేసే ఎంగిలి కాగితాలకు ఆశపడి పూర్తిగా అండదండలు అందించారనే ఆరోపణలు లేకపోలేదు. సమాజానికి హానీ చేస్తూ పట్టపగలే నడిరోడ్డుపై అధికారులను కూడా లెక్క చేయకుండా పట్టుబడ్డ బియ్యం ను తీసుకెళ్లే స్థాయి వచ్చిందంటే ఆ నేరుగాడు ఏ స్థాయిలో తన నేర సామ్రాజ్యాన్ని విస్తరించారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం జిల్లా కలెక్టర్, సీపీ పీడీ యాక్ట్ ఉపయోగించి నందుకు కొంత మెచ్చుకున్న ఈ నేరగాడి నేర సామ్రాజ్యం ఇంతలా వ్యాపించడానికి ఇన్ని సంవత్సరాలు లోప భూయిష్టంగా ఉన్నా మిగిలిన వ్యవస్థల పై చర్యలు తీసుకుంటారా లేదా అన్నది ఇక్కడ పలువురి ప్రజల నుండి ఎదురవుతున్న అతి పెద్ద ప్రశ్న. నేరం చేసిన వాడితో పాటు ఆ నేరం చేయడానికి, ఆ నేరం చేస్తూఉంటే చూస్తూ మౌనంగా ఉన్నా సంబంధిత వ్యవస్థలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందననేది యాదార్థం. వ్యక్తిగత స్వార్థం, అవినీతి అడ్డగోలు తనానికి అలవాటు పడ్డ సమాజానికి మూల స్తంభాల లో ఒక న్యాయవ్యవస్థ మినహా మిగిలిన మూడు వ్యవస్థలను కూడా ఇలాంటి నేరుగాడి సరసన నిలబెట్టాల్సిన ఆవశ్యకత ఉంది. ముఖ్యంగా మీడియా ప్రక్షాళన ఎంతో ముఖ్యం మితిమీరిన పోకడలు పోతు అక్షర జ్ఞానం లేని వారు ఈ రంగంలోకి రావడం దనార్జనే ప్రధాన ధ్యేయంగా పనికిమాలిన పనులకు సైతం ఏ మాత్రం వెనుకాడని పరిస్థితులలో ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతీసే ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి. కాబట్టి ఖాజా సత్యం ఉదంతం ఈ రాష్ట్రంలో ఉన్న కోటా బియ్యం కొట్టేసే కేటుగాళ్లకు, ఆ కేటుగాళ్లకు అండగా ఉన్న కలం లోని కలహా ప్రియులకు, అక్రమాలకు అండగా ఉంటున్న ఖాకీ, ఖద్దరుల విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోక పోతే పేద ప్రజల భవిష్యత్ అంధకారం కాకా తప్పదన్న సంకేతాలు కనిపిస్తున్నాయి

## కరుగట్టిన రేషన్ మాఫియా డాన్ కాజా సత్యనారాయణపై పీడీ యాక్ట్

**ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ :** ఖాజా సత్యనారాయణ అలియాస్ జయంతి సత్యం కథ కంచికి చేరింది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు"ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమిషనరేట్, వీరులపాడు మండలం, జయంతి గ్రామానికి చెందిన కాజా సత్యనారాయణ (50 సం.) ఇతను నందిగామా , మైలవరం సబ్ డివిజన్ పరిధిలోని లబ్ధిదారుల వద్దనుండి కొంతమంది డీలర్స్ వద్ద నుండి రేషన్ బియ్యాన్ని తీసుకుని వాటిని అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తుంటాడు. ఇతను ఎక్కువగా వీరులపాడు కంచిక చెర్ల గ్రామాలలో నిర్వహిస్తుంటాడు. ఇతను ఈ గ్రామాలలో కొంతమందిని ఏజెంట్స్ గా ఏర్పాటు చేసుకోవడం ,షాప్ ల వారితో సంబందాలు ఏర్పాటు చేసుకుని ఈ అక్రమ వ్యవహారాలను నిర్వహిస్తుంటాడు. కాజా సత్యనారాయణ తొలిసారిగా రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తూ 2011 లో పట్టుబడినాడు. ఇతనిపై 2011 నుండి 2018 వరకు 8 కేసులు, 2019 లో 2 కేసులు , 2020 లో 11 కేసులు, 2021 లో 6 కేసులు, 2022 లో 6 కేసులు, 2023 లో 2 కేసులు, 2024 లో 4 కేసులు, 2025 లో 2 కేసులు మరియు 2026 లోని మూడు నెలల కాలంలో 2 కేసులు ఇప్పటి వరకు 41 కేసులు ఉన్నవి. ఇతనిపై ఎన్.టి.ఆర్.జిల్లా తో పాటు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలో కేసులు కలవు ,ఇతనిపై నందిగామ సబ్ డివిజన్ పరిదిలో రౌడీషీట్ కలదు. ఇతనిపై ఈ నెల ఒకటవతేదీన స్థానిక తాసిల్దార్ కి రాబడిన పక్కా సమాచారం మేరకు కంచిక చర్ల, జుజ్జూరు రోడ్డు వద్ద ఒక వాహనాన్ని అదుపులోనికి తీసుకుని పోలీసు స్టేషన్ కు తరలిస్తున్న సమయంలో కాజా సత్యనారాయణ అతని అనుచరులతో వాహనాన్ని అడ్డగించి ప్రభుత్వ అధికారులపై ద్వౌర్జన్యం చేస్తూ తన వాహనాన్ని , వాహనంలోని రేషన్ బియ్యాన్ని తీసుకుని అక్కడ నుండి వేగంగా పారిపోయినాడు. దీనిపై వీరులపాడు పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఈ నెల రెండవ తేదీన డిప్యూటీ తాసిల్దార్ కి రాబడిన పక్కా సమాచారం మేరకు వీరులపాడు మండలం జయంతి గ్రామంలోని ఒక షెడ్ ను తనిఖీ చేసి 147.5 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని ఎనిమిది వాహనాలను స్వాదీనం చేసుకుని వీరులపాడు పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేయడం జరుగుతుంది. కాజా సత్యనారాయణ వలన పి.డి.ఎస్.రైస్ పంపిణీకి విఘాతం కలగటమే కాకుండా రేషన్ బియ్యం లబ్ధిదారులను పలు ప్రలోభాలకు గురిచేసి ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థకు తూట్లు పొడవటమే కాకుండా రేషన్ లబ్దిదారులకు నష్టం చేకూరుస్తున్నాడు. ఇతనిమీద గట్టి నిఘా ఏర్పాటు చేసి ఇతని స్థావరాలను వ్యాపార ఏజెంట్లపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రజా పంపిణీ వ్యవస్థకు తూట్లు పొడుస్తున్న ఈ ఆర్థిక నేరగాన్ని జిల్లా యంత్రాంగం ద్వారా పక్కా ఆధారాలతో పి.డి.యాక్ట్ క్రింద నమోదు చేయించి అరెస్టు చేయడం జరిగింది. ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఇటువంటి ఆర్థిక నేరగాళ్ల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడమే కాకుండా సి.సి.కెమెరాలు డ్రోన్ ల ద్వారా మారు మూల ప్రదేశాల లో కూడా వీరి ఆగడాలను నియంత్రించి ప్రభుత్వ ప్రజా పంపిణీ ఫలాలను ప్రజలకు చేరుటకు గట్టి కృషి చేయడం జరుగుతుందిఈ ఆర్థిక నేరగాడైన కాజా సత్యనారాయణ ను అదుపులోనికి తీసుకుని పి.డి. యాక్ట్ అమలు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించడం జరిగింది. నగర ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ రవాణా లేదా నేరాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112, 7328909090 నెంబరుకు సమాచారం ఇవ్వాలని అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో సహకారం అంధించాలని, ప్రజల భద్రత కోసం నగరంలో నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని నేరాలకు పాల్పడే వ్యక్తులపై అవసరమైతే పి.డి. యాక్ట్ వంటి కఠిన చట్టాలు అమలు చేయడంలో ఎటువంటి సందేహం ఉండదని" నగర పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# ఏపీ మద్యం కుంభకోణం కేసు..

## ఈడీ దర్యాప్తు ముమ్మరం

- ఈడీ విచారణకు హాజరైన ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడు, చాణక్య
- రెండు గంటల విచారణ తర్వాత వెళ్లిపోయిన ధనుంజయరెడ్డి
- నగదు రూపంలో లావాదేవీలపై ఈడీ అధికారుల ప్రశ్నలు



**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో విచారణను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముమ్మరం చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న కె.ధనుంజయరెడ్డి , కృష్ణమోహన్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడు, చాణక్య ఈరోజు ఈడీ విచారణకు హాజరయ్యారు. రెండు గంటల విచారణ తర్వాత కృష్ణమోహన్‌రెడ్డి వెళ్లిపోగా... ఇతర నిందితులను అధికారులు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం పాలసీని ఎలా రూపొందించారు? కేవలం నగదు రూపంలోనే లావాదేవీలు ఎందుకు నిర్వహించారు? అనే అంశాలపై ఈడీ అధికారులు ఆరా తీశారు. ముఖ్యంగా పాప్యులర్ బ్రాండ్లను కాదని, కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇవ్వడం వెనుక ఉన్న కారణాలపై సమాచారాన్ని రాబట్టేందుకు ఈడీ అధికారులు ప్రయత్నించారు.. ఈ కుంభకోణం వల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ. 4,000 కోట్ల నష్టం వాటిల్లిందని ఈడీ ప్రాథమికంగా అంచనా వేసింది. అక్రమ సొమ్మును షెల్ కంపెనీల ద్వారా మళ్లించి, తిరిగి నిందితుల ఖాతాల్లోకి చేరేలా ప్రణాళిక రచించినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే ఈ కేసులో నిందితులైన రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డి, చాణక్యలకు చెందిన రూ. 441 కోట్లకు పైగా విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది.

# పశ్చిమాసియా పరిణామాలు ఆందోళనకరం

సంక్షోభం ప్రారంభమైనప్పటి నుంచి ప్రాంతంలోని పరిస్థితులను అంచనా వేస్తున్నామని, ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న దేశాల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని జయశంకర్ అన్నారు. ఇరాన్‌లో వేలాది మంది భారతీయులు వున్నారని, కొందరు చదువు కోసం వెళ్లగా, మరికొందరు ఉద్యోగాల కోసం వెళ్లారని చెప్పారు. దేశ ఇంధన భద్రతకు ఈ ప్రాంతం కీలకమని, ఆయిల్-గ్యాస్ సరఫరా కంపెనీలు ఉన్నాయని పేర్కొన్నారు. అత్యవసరం కాని పర్యటనలు మానుకోవాలని భారతీయులకు మంత్రి సలహా ఇచ్చారు.



## ఓటర్ల జాబితా సవరణపై అప్రమత్తంగా

# ఉండాలి

'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్--సర్)'పై సమాశంలో చర్చించారు. అధికార పక్షం చేసే అవవతకలు, అక్రమాలను అడ్డుకోవడంతో పాటు, ఎక్కడా పార్టీ ఓట్లు తొలగించకుండా చూడాల్సిన అవసరం, ఆ ప్రక్రియపై ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ"

మీరు చేయబోయే పని చాలా కీలకం. ఇటీవల సాంకేతిక పరిజ్ఞానం చాలా పెరిగింది. దాన్ని అన్వయించుకుని, మనం ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. మరోవైపు అదే టెక్నాలజీ మోసం చేయడానికి కూడా వినియోగపడుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, మనం చాలా అప్రమత్తంగా పని చేయాల్సి ఉంటుంది. ఆ దిశలో మీరంతా సన్నద్ధంగా ఉండాలి. ఉన్న ఓట్లు తీసివేయకుండా, అక్రమ ఓట్లు చేర్చకుండా చాలా జాగ్రత్త పడాల్సి ఉంటుంది. మనపార్టీ సానుభూతిపరుల ఓట్లు అక్రమంగా తొలగించకుండా చూడాలి.

ఇప్పటికే తెలంగాణలో ఇంటింటి సర్వే జరుగుతుండగా, ఇక్కడ కూడా సచివాలయాల సిబ్బంది పని మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. 2019 ఎన్నికల మందు టీడీపీ ప్రభుత్వం అదే పని చేసింది. ఇంటింటికి వెళ్లి వారు వైయస్సార్‌సీపీ సానుభూతిపరులని తెలియగానే ఓట్లు తీసేశారు. అలా దాదాపు 40 లక్షల ఓట్లు తీసేస్తే, మనం పోరాడాల్సి వచ్చింది. ఇప్పుడు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి. మన ఓటర్లను కాపాడుకోవాలి. వారి ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాలి. అందుకు అవసరమైతే టాస్క్‌ఫోర్స్ కూడా ఏర్పాటు చేసుకుందాం. బూత్ లెవెల్ పరిధిలో నాయకులను ఈ ప్రక్రియలో ప్రమేయం చేయాలి. ఆ విధంగా రాష్ట్ర స్థాయి నుంచి కింది వరకు ఒక పక్కా వ్యవస్థ.. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసుకుని, స్పెషల్ టాస్క్‌తో పని చేయాల్సిన అవసరం ఉందని, అలా అధికార పక్షం వారి ఆటలు సాగనీయకుండా లక్ష్యాన్ని సాధించుకోవాలని సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

## భూ అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ పెడతాం

# జైళ్లకు పంపుతాం

అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత ప్రభుత్వం రెవెన్యూ శాఖను అస్తవ్యస్తం చేసింది. నాడు మంత్రులే భూ కబ్జాలకు పాల్పడ్డారు. డోన్ లో మంత్రిగా ఉన్న వ్యక్తి ఒక సాధారణ రైతు భూమిని తన అనుచరులకు కట్టబెట్టేశారు. గత ప్రభుత్వంలో 1.95 లక్షల ఎకరాలను 22ఏలో పెట్టారు. ప్రైవేట్ భూముల రికార్డులను తమ ఇష్టం వచ్చినట్టు మార్చేశారు. అడిగిన భూమి ఇవ్వకపోతే 22ఏలో పెట్టేసేలా గత ప్రభుత్వం వ్యవహరించింది. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తెచ్చి ప్రైవేట్ భూములపై అజమాయిషీని సొంత వాళ్లకు కట్టబెట్టాలని చూశారు. అప్పీల్ కు వెళ్లడానికి వీలు లేకుండా నిబంధనలు చేశారు. ఇదే జిల్లా పాణ్యం నియోజకవర్గంలో నాటి ప్రభుత్వం తప్పుల తడకగా జారీ చేసిన పట్టాదారు పుస్తకాన్ని కాల్చి ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేస్తామని హామీ ఇచ్చాను. అధికారంలోకి రాగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశాం. భూ రికార్డుల్లో తప్పులను సరిదిద్దుతున్నాం. వారసత్వంగా వచ్చిన భూములు, సొంత శ్రమతో కొనుగోలు చేసిన భూములకు చెందిన పుస్తకాలపై నాటి పాలకుల ఫోటోలు వేసుకున్నారు. ఫోటోల పిచ్చితో జీవితాలతో ఆడుకునే పరిస్థితికి వచ్చారు. సర్వే రాళ్లపైనా ఫోటోలు ముద్రించుకున్నారు... రూ.750 కోట్లు ఫోటోలకు ఖర్చు చేశారు. ఎక్కడెళ్లినా భూ సమస్యలపై కట్టకట్టలు అర్జీలు వచ్చాయి"అని సీఎం చెప్పారు.

**రెవెన్యూ వ్యవస్థను గాడిన పెట్టేందుకు 20 నెలలు పట్టింది :** "వాళ్లు చేసిన ఒక దుర్మార్గాన్ని సరిదిద్దడానికి 20 నెలలు పట్టింది. రైతుల సమక్షంలోనే భూ కొలతలు తీసుకుని రైతుల ఆమోదంతో భూ వివరాలతో పుస్తకాలు ఇస్తున్నాం. భూ రికార్డులు తారుమారు చేయకుండా పక్కాగా పట్టా ఇస్తున్నాం. క్యూఆర్ కోడ్ విధానం తీసుకొచ్చాం. ఎవరు రికార్డులు తారుమారు చేసినా తెలిసిపోతుంది. ఎమ్మార్వో, వీఆర్వోలు తప్పు చేసినా బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా తెలిసిపోతుంది. మేం ఇచ్చిన పట్టాదార్ పుస్తకాలను ట్యాంపర్ చేయలేరు. వివాదాల్లేని పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇప్పించే బాధ్యత నాది. రాష్ట్ర వ్యాప్తంగా 16,816 గ్రామాలున్నాయి. 6,860 గ్రామాల్లో సర్వే గత ప్రభుత్వంలో చేశారు. తప్పుల తడకతో 19.93 లక్షల పుస్తకాలు ఇచ్చారు. రికార్డులు తారుమారు చేసి ఇచ్చారు. అవన్నీ పక్కనపెట్టి మళ్లీ కొత్తగా రైతులకు పుస్తకాలు అందిస్తున్నాం. గత పాలకులు చేసిన తప్పును సరిదిద్దుతూ ప్రభుత్వమే ఉచితంగా పట్టాలు ఇస్తోంది. రిజిస్ట్రేషన్ విధానం కూడా సులభతరం చేస్తున్నాం."అని సీఎం చెప్పారు.

**భగీరథ స్ఫూర్తితో సీమలో ప్రతి ఎకరాకు నీరు**

"సీమలో ముఠా నాయకులు ఉండేవారు. ఎన్నికల సమయంలో డబ్బుల కంటే బాంబులు అడిగే పరిస్థితి ఉండేది. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దౌర్భగ్యాలు ఉండకూడదని... ఈ ప్రాంతంలో ముఠా తగాదాలను తుదముట్టించాం. ముఠాలు వద్దు గ్రామాల్లో ప్రశాంతతే ముద్దు అని చెప్పి వైరం ఉన్న నేతలను కలిపాను. రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరివ్వాలన్నది నా సంకల్పం. మొదట హంద్రీ-నీవా ఆలోచన చేసింది ఎన్టీఆర్. హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ సహా అనేక ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. వాటిని నేను పూర్తి చేస్తున్నాను. ఈ డోన్ నియోజకవర్గంలో హంద్రీ-నీవా ద్వారా 30 చెరువులకు నీరిచ్చాం. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం. ఇక్కడి ఉత్పత్తులను ప్రపంచమంతా ఎగుమతి చేసే సౌకర్యాలు కల్పిస్తాం. అగ్రో ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేస్తాం. మామిడికి తెగులు వస్తే పేపర్ కవర్ పెట్టే పద్ధతి తెచ్చాం. మామిడి పండ్లకు తొడిగే కవరుకు 50 శాతం సబ్సీడీ ఇస్తున్నాం. దీంతో నాణ్యత పెరిగింది... లాభాలు వచ్చాయి. కవరు తొడిగిన పండ్లకు రూ.40 వేల దాకా ఆదాయం వస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో మామిడికి ధర పెరిగి ఒక టన్నుకు రూ. లక్షా 70 వేల వరకూ ఆదాయం వస్తోంది. మామిడికి రేటు తగ్గితే కేజీకి రూ.4 సబ్సీడీ ఇచ్చాం. సీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం. కేంద్రం రూ.30 వేల కోట్లు పూర్వోదయ పథకం కింద ఇస్తుంది"అని ముఖ్యమంత్రి చెప్పారు.

**విద్యుత్ ఛార్జీలు పెంచబోం**

"సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుంది. నేను కష్టపడేది ప్రజల కోసమే. ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం ఇస్తున్నాం. జనాభా పెరుగుదలపై దృష్టి పెట్టాం. పాపులేషన్ మేనేజ్ మెంట్ పాలసీ తెచ్చాం. పెద్ద కుటుంబమే మనకు రక్ష. పెద్ద కుటుంబాలకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అధికంగా ఇస్తాం. అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి రూ. 20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నాం. వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టాం. రైతును రాజు చేస్తాం. టెక్నాలజీ సాయంతో అగ్రి టెక్ ద్వారా ముందుగానే తెగులు పసిగట్టి నివారణ సూచిస్తాం. ఆడబిడ్డలకు దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. స్త్రీ శక్తి ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. మెగా డీఎస్సీ నిర్వహించాం. రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 23 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఈ 20 నెలల్లో 6.88 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదే. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతులు చేశాం. పంచాయతీరాజ్ శాఖ రోడ్ల విషయంలో ఉన్న సమస్యలనూ పరిష్కరిస్తాం. రూ.4 వేల కోట్లు పంచాయతీ రోడ్లకు కేటాయిస్తున్నాం. గత పాలనకు, కూటమి ప్రభుత్వ పాలనకు తేడా ఏంటో ప్రజలు గ్రహించాలి. రాయలసీమలో స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్, ఆటో మొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వస్తున్నాయి. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులు పెడుతున్నాం. భూగర్భ జలాల పెంపుపై దృష్టి పెడుతున్నాం. గత ప్రభుత్వంలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల మేర విద్యుత్ భారాన్ని మోపారు. కూటమి ప్రభుత్వం భవిష్యత్ లో కరెంటు చార్జీలు పెంచబోదని హామీ ఇస్తున్నాను.. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు అందిస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరుల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. ఒక ఏడాదిలో లక్షమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేశాం. ఈ ఏడాదికి ఇంకో 5 లక్షలమందిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తాం. స్వయం ఏపీ ఏపీ పేరుతో స్వయం సహాయక బృందాల ఉత్పత్తులకు బ్రాండ్ తీసుకొచ్చాం. సమాజంలో ఆర్థికంగా ఇబ్బందులో వారికి చేయూత కోసం పీ4 అమలు చేస్తున్నాం. డోన్ నియోజకవర్గంలో అన్ని సమస్యలను పరిష్కరించి అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు విడుదల చేస్తాం. కొత్త బురుజులో సీసీ రోడ్లు వేసేందుకు నిధులు కేటాయించడంతో పాటు అర్హులకు ఇళ్లు నిర్మిస్తాం"అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**పాపాలు చేశారు... ప్రాణాలు తీశారు**

"గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. మూడు పార్టీలు కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేశాం. రాష్ట్రానికి పూర్వవైభవాన్ని తీసుకొస్తామన్న మా మాటను నమ్మి అధికారం ఇచ్చారు. నంద్యాల జిల్లాలో పార్లమెంట్ సహా 8 మందిని గెలిపించారు. సీమలో 7 సీట్లు తప్ప అన్నింటా కూటమి అభ్యర్థులను గెలిపించారు. ప్రజాహితం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. గత ప్రభుత్వంలో అన్నీ కుంభకోణాలు, వివాదాలే. 30 వేల మంది కల్తీ మద్యం తాగి ప్రభుత్వంలో చనిపోయారు. ఎక్సైజ్ శాఖలో నెలకు రూ.100 కోట్లు అవినీతి చేశారు. పేదల ఆరోగ్యానికంటే వారికి డబ్బులే ముఖ్యం. ప్రజల జీవితాలు, ఆరోగ్యంతో ఆడుకున్నారు. తిరుమల లడ్డూలో వాడే నెయ్యిని కూడా కల్తీ చేశారు. తిరుమల లడ్డూ కల్తీ, మద్యం అవినీతి, భూ దోపిడీ వంటి వాటిని ప్రక్షాళన చేస్తున్నాం... వాటిపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. లడ్డూ విషయంలో సీబీఐ ఇచ్చిన రిపోర్టుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేస్తే ఉపేక్షించను... ఎవరు చేసినా ఒప్పుకోను. తిరుమల లడ్డుపైనా రాజకీయం చేసి తప్పును కప్పి పుచ్చుకునేందుకు ఎదురుదాడి చేస్తున్నారు. నేను వెంకటేశ్వర స్వామి భక్తుడిని. 23 క్లైమోర్ మైన్లతో దాడి చేస్తే ఆ వెంకటేశ్వర స్వామే నన్ను రక్షించాడు. వివేకానందరెడ్డిని హత్య చేసి నా చేతిలోనే కత్తిపెట్టి నారాసుర రక్త చరిత్ర అని రాశారు. నేరాలు ఘోరాలు చేశారు. జగన్ చేసిన అన్యాయాన్ని ఆయన సోదరి సునీత తెలుసుకున్నారు. వివేకా కుమార్తె న్యాయం కోసం నేటికీ కోర్టులు చుట్టూ తిరుగుతోంది. ప్రజలు ఏది మంచి ఏది చెడు అనేది ఆలోచించాలి. 2019లో వారిని గెలిపించడంతో రాష్ట్రంలో ఏం జరిగిందో మీరే చూశారు. అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు"అని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ప్రజావేదికకు చేరుకునే ముందు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్య ప్రసాద్, బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మీకోసం అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం : ప్రజల నుండి అందే మీకోసం అర్జీల పట్ల అత్యధిక ప్రాధాన్యత నిచ్చి సానుకూలంగా సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ చంద్రశేఖర రావు, మెప్మా పీడీ సాయిబాబు, డీఎస్పీ శ్రీనివాసరావు లతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక.... మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను జిల్లా కలెక్టర్ ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి ప్రత్యేక శ్రద్ధ వహించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఆ ప్రకారం కలెక్టరేట్లో ప్రజల నుండి మొత్తం 126 అర్జీలు అందాయి. వాటిలో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి: మొవ్వ మండలం యద్దనపూడి గ్రామ కాపురస్తులు ఎంపీ ఎంపిసిఎస్ యద్దనపూడి ప్రస్తుత అధ్యక్షులు పామర్తి వీర జనార్దన్ రావు మాట్లాడుతూ యద్దనపూడి గ్రామంలో రీ సర్వే 180 లో మూడు సెంట్లు లేదా 145.2 చదరపు గజాల స్థలములో గ్రామపంచాయతీ వారు తీర్మానం మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం యద్దనపూడి పాల సేకరణ కేంద్రం 1982 సంవత్సరంలో భవన నిర్మాణం చేపట్టి అప్పటినుండి ఇప్పటివరకు యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని, ఆ స్థలానికి దక్షిణ వైపున ఉన్న సరిహద్దుదారు అయిన పామర్తి సాయిరాణి పాలసేకరణ కేంద్రం నిర్వహించుచున్న స్థలమును కూడా కలిపి 2022 సంవత్సరం దాఖలు దస్తావేజును వ్రాయించుకొని మచిలీపట్నం రిజిస్టార్ కార్యాలయంలో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, సదరు స్థలము ఖాళీ చేయాలని పాల సేకరణ కేంద్రానికి నోటీసు పంపియున్నారని, ఆమె కావాలనే దురుద్దేశపూర్వకంగా దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకుని పాల సేకరణ కేంద్రము ఖాళీ చేయాలని నోటీసు పంపి ఉన్నారని ప్రస్తుతం ఆమె ఆశ వర్కర్ గా కూడా పనిచేయుచు ప్రభుత్వం నుండి జీతం పొందుతుందని, అంగ వైకల్యం కలిగి ఉన్నట్లుగా దొంగ సర్టిఫికెట్లు పుట్టించి పించను కూడా పొందుతున్నారని ఫిర్యాదు చేస్తూ ఆమెపై తమ చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు. స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) కృష్ణాజిల్లా అధ్యక్షులు బి పూజిత జిల్లా కార్యదర్శి ఎస్ సమరం అర్జీ అందజేస్తూ ఉయ్యూరు మండలం లోని విజయసాయి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న వంశీకృష్ణ అనే విద్యార్థి మార్చి 6వ తేదీన షూ బదులు చెప్పులు వేసుకు వచ్చారనే కారణంతో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కనక లక్ష్మి అందరి ముందు విద్యార్థి వేసుకొచ్చిన చెప్పులను విద్యార్థి మెడలో దండగా వేసి తరగతి గదిలో నిలబెట్టడం జరిగిందని ఈ సంఘటన చాలా అవమానకరమైన సంఘటన అంటూ ప్రిన్సిపాల్ కనకలక్ష్మి పై తగు చర్యలు తీసుకొని వచ్చే విద్యా సంవత్సరంనుండి ఆ పాఠశాల అడ్మిషన్లు నిలుపుదల చేయాలని, గుర్తింపు కూడా రద్దు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మచిలీపట్నం నగరం సర్కిల్ పేటకు చెందిన దివ్యాంగులు గుంజి వీరయ్య తనకు సంవత్సరం కిందట నరాల బలహీనత వలన కాళ్లు చచ్చుపడి పోయి నడవలేని స్థితిలో ఉన్నానని, వృద్ధాప్య పించను వస్తోందని, తనకు చక్రాల కుర్చీని ఇవ్వడంతో పాటు దివ్యాంగుల పింఛను పొందే అవకాశం కల్పించాలని వేడుకున్నారు. దీంతో సంయుక్త కలెక్టర్ వెంటనే స్పందించి అతనికి చక్రాల కుర్చీలు తెప్పించి అందజేయడంతో పాటు సదారంలో పేరు నమోదు చేసుకునేందుకు వీలు కల్పించి దివ్యాంగుల పింఛను పొందే విధంగా చూడాలని వయోవృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ పర్యవేక్షకులు ప్రశాంతికి సూచించారు.

తదనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 11 12 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న దృశ్య అందుకు సంబంధించిన వివిధ ప్రభుత్వ శాఖల నివేదికలను సంక్షిప్తంగా వెంటనే అందజేయాలని ఆదేశించారు.ఇంకా క్లెయిమ్ చేయని బ్యాంకు ఖాతాలకు సంబంధించిన ఈ కేవైసీలను వెంటనే అందజేసి ఆ ఖాతాలు చురుకుగా పనిచేసే విధంగా సిద్ధం చేయాలన్నారుమీకోసం అర్జీల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గత 24 గంటలలోగా పరిష్కరించవలసిన అర్జీలు ఇంకను 37 పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు.పి...ఫోర్ బంగారు కుటుంబాల పరిశీలన నివేదిక ఇంకా అపరిష్కృతంగా ఉందని దానిని వెంటనే పంపాల న్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనంద కుమార్, డ్వామా పిడీ శివప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, డిపిఓ డాక్టర్ జె అరుణ, ఆర్ అండ్ బి ఈ ఈ లోకేష్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, డీఎస్ఓ మోహన్ బాబు, పౌరసరఫరాల సంస్థ డిఎం శివరాం ప్రసాద్, మార్కెఫెడ్ డి ఎం మురళీ కిషోర్, మత్స్యశాఖ జేడీ అయ్యా నాగరాజు డి సి ఓ చంద్రశేఖర్ ఎల్డిఎం రవీంద్రారెడ్డి తదితర ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నేడు కోడూరులో ప్రజాదర్బార్



అవనిగడ్డ/ కోడూరు ప్రజాభూమి ప్రతినిధి : అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ప్రజా దర్బార్ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుధాప్రవీణ్ తెలిపారు. మంగళవారం ఉదయం 10:30 నుంచి 12:30 వరకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయి బాబు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని కోడూరు మండల ప్రజలు ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కోరారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు అవుతారని తెలిపారు.

## క్రీడాకారిణి చలమల శెట్టి సునంద ను అభినందించిన మైత్రి ఫౌండేషన్



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం : అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆదివారం సెలవు కావడంతో మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మచిలీపట్నం గాంధీ నగర్‌లోని హైని గర్ల్స్ హాస్టల్‌లో మహిళా దినోత్స వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడా రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన చలమలశెట్టి సునంద (టీచర్), తోట విజయ కుమారి లను ఘనంగా సత్కరించారు.మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్‌లో జరిగిన 45వ జాతీయ అథ్లెటిక్ పోటీలలో మూడవ స్థానం సాధించి అంతర్జాతీయ అథ్లెటిక్ పోటీలకు అర్హత పొందిన సునంద ని అభినందించారు. అలాగే 70 సంవత్సరాల వయసులో కూడా అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరిచి యువతకు ఆదర్శంగా నిలుస్తున్న తోట విజయ కుమారి ని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మాతృమూర్తి సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మల్లికార్జునుడు ముఖ్య అతిథిగా పాల్గొని మహిళల సాధికారత, క్రమశిక్షణ లక్ష్యసాధనపై ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. సన్మాన గ్రహీతలు కూడా హాస్టల్ బాలికలకు తమ అనుభవాలను పంచుకుని కృషి, సమయపాలన ఉంటే విజయాన్ని సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు వేణు కుమార్, గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, ఉపాధ్యక్షులు రిలాక్స్ ప్రసాద్, అనిల్, రామకృష్ణ, సుధీంద్ర కుమార్, మాణిక్యాలరావు, అలాగే సభ్యులు పావని, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంస్కార్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే..




మచిలీపట్నం టౌన్ ప్రజాభూమి ప్రతినిధి: మచిలీపట్నం 10వ డివిజన్ సుకర్లాబాదు లో సంస్కార్ పాఠశాలలో సోమవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ క్రాంతి కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ చేతుల మీదుగా విద్యార్థులు సర్టిఫికెట్ ను అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ఉపాధ్యాయురాలు రామ తులసి మాట్లాడుతూ సంస్కార్ పాఠశాలలో ప్రతి సంవత్సరం విద్యార్థులకు వినూత్నంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తామని అన్నారు. అదేవిధంగా పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ,నృత్య ప్రదర్శనలను ,సంగీతమును, క్రీడలు, ఆటల లో విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తామన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించి తల్లిదండ్రులను ప్రత్యేకంగా దుశ్శాలువాలతో సన్మానించారు. విద్యార్థుల గ్రాడ్యుయేషన్ దుస్తులు పాఠశాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.


కార్యక్రమం అనంతరం విద్యార్థులకు, తల్లిదండ్రులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ సుమజ్యోతి, తల్లిదండ్రులు వాసా హేమలత, రామకృష్ణ ,సునీత ,మాధురి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టి పెట్టండి

- అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించండి
- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందుతున్న ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలని.. అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం-పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ.. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడుతో కలిసి అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 131 అర్జీలు అందగా.. వీటిలో ఎంఏయూడీకి 37, రెవెన్యూ 28, పంచాయతీరాజ్19, పోలీస్ 16, హౌసింగ్ 4, వ్యవసాయం 3, విభిన్న ప్రతిభావంతులు 3, డీఆర్డీఏ 3, విద్య 3, ఏపీ సీపీడీసీఎల్ 2, పౌర సరఫరాలు 2, మైన్స్ 2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 2, గ్రామీణ నీటిసరఫరా 2 అర్జీలు రాగా వైద్యఆరోగ్యం, మార్కెటింగ్, దేవదాయ, ఇరిగేషన్, రవాణా శాఖలకు సంబంధించి ఒక్కో అర్జీ స్వీకరించినట్లు జేసీ తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన ప్రతీ అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాల్సిందేనన్నారు.

నిబంధనలను పాటిస్తూ అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. సమస్యకు సంబంధించిన శాఖ జిల్లా స్థాయి అధికారి ప్రత్యేక దృష్టి సారించి సమస్యకు స్పష్టతతో కూడిన పరిష్కారం చూపాలన్నారు.హెచ్‌పీవీ వ్యాక్సిన్ పోస్టర్ల ఆవిష్కరణ:జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం పీజీఆర్ఎస్ హాల్‌లో జేసీ ఇలక్కియ.. డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, వివిధ శాఖల అధికారులతో కలిసి హెచ్‌పీవీ వ్యాక్సిన్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార కేన్సర్‌తో పాటు నివారించదగిన మరికొన్ని కేన్సర్లను అరికట్టడమే లక్ష్యంగా ఈ వ్యాక్సిన్ ను 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా వేస్తున్నారు.





## బందరుని మోడల్ నియోజకవర్గంగా మార్చి చూపిస్తా

- గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట
- విద్య, వైద్యంతో పాటు గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం
- జగన్ రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్ధి ప్రశ్నార్ధకంగా మార్చారు
- మచిలీపట్నం రూరల్ మండలం చిన్నాపురంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం : మచిలీపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రానికి మోడల్‌గా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం రూరల్ మండలం చిన్నాపురం గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.60 లక్షలతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ భవనం, రూ.4.79 కోట్ల ఉపాధి హామీ నిధులతో చేపట్టిన శ్మశాన వాటిక అభివృద్ధి, ప్రహరీ, అంత్యక్రియలు నిర్వహణ భవనం వంటి సుమారు 40 పనులు, రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన ఐదు అంగన్వాడీ భవనా లను ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు తో కలిసి ప్రారంభించారు. భారీ ర్యాలీగా వెళ్లి గ్రామీణ అభివృద్ధి పనుల్ని దగ్గరుండి పరిశీలించారు. పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన సదుపాయాలను పర్యవేక్షించారు. అందుబాటులో ఉన్న వైద్య పరిక రాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అంగ న్వాడీ సెంటర్ల నిర్మాణ నాణ్యతను పరిశీలించారు.అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. 2014-19 మధ్య అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేశారు. మళ్లీ కూటమి అధికారంలోకి రావడంతో అభివృద్ధి ప్రారంభమైంది. సుమారు రూ.20 లక్షల వ్యయంతో పీహెచ్సీ నిర్మాణం చేయడం ద్వారా స్థానిక ప్రజలకు సత్వర వైద్య సదుపాయం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే తాళ్ల పాలెంలో మరో పీహెచ్సీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలో రెండు అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏర్పాటు చేశామని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో పెద్దపట్నం, గోకవరం, పోలాటి తిప్ప, అరిసెపాలెంలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌లో భాగంగా రూ.1.80 కోట్ల వ్యయంతో నూతన పీహెచ్సీలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే పోలియో రహితంగా రాష్ట్రాన్ని మార్చామన్నారు. కేన్సర్ మహమ్మారిని శాశ్వతంగా సమాధి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రధానంగా ఆడబిడ్డలు కేన్సర్ బారిన ఎక్కువగా పడుతున్నారని గుర్తించి రూ.4 వేల విలువైన వేక్సిన్‌ను బాలికలకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, వైద్యారోగ్యం కోసం బడ్జెట్లో రూ.18 వేల కోట్లు, విద్య కోసం రూ.22 వేల కోట్లు కేటాయించాం. ఆ నిధుల్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాష్టరంలోని ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందించేలా ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రంలో వ్యవసాయంలో విచ్చలవిడిగా రసాయనాల వినియోగంతో అక్కడి నేల చౌడుబారిపోయింది. అదే సమయంలో రసాయనాల వినియోగం కారణంగా కేన్సర్ సహా అనేక రకాలైన ఆరోగ్య సమస్యలతో ప్రతి రోజూ ఒక రైలు ఢిల్లీకి నడిచే పరిస్థితి వచ్చింది. ఆ దుస్థితి మనకు ఎదురవ్వకుండా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం నేచురల్ ఫార్మింగ్‌ను ప్రోత్సహిస్తున్నాం. ప్రపంచ వ్యాప్తంగా నేచురల్ ఫార్మింగ్ వైపు అడుగులు వేస్తున్న సమయంలో.. మన ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిచ్చి ముందుకు వెళ్తోంది.

మరోవైపు మచిలీపట్నం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచేందుకు ప్రయత్నిస్తున్నాం. బందరు నుండి చిన్నాపురం వరకు ఉన్న రోడ్డును విస్తరించిన ఘనత కూడా మన ప్రభుత్వానిదే. బ్రిడ్జి నిర్మాణం, డ్రైన్స్ నిర్మాణం కోసం రూ.38 కోట్లతో శంకుస్థాపన చేశాం. ఐదారు నెలల్లోనే పూర్తి చేసి చూపిస్తాం. ఇక్కడి పిల్లలకు ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా స్థానికంగా ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు కొంత భూమి కేటాయించే బాధ్యత స్థానిక నాయకత్వం తీసుకోవాలి. త్వరలోనే బందరు పోర్టు పూర్తి కాబోతోంది. ఈ ప్రాంత అవసరాలకు తగ్గట్లుగా ఇక్కడే పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. యువతకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ , మచిలీపట్నం రూరల్ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు , మార్కెట్ యార్డు ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ , చిన్నాపురం సర్పంచి కాగిత గోపాల్ రావు , క్లస్టర్ ఇంఛార్జి తలారి సోమశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## గ్లకోమా వ్యాధిపై అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం : ప్రపంచ గ్లకోమా(నీటి కాసులు)వారోత్సవాల సందర్భంగా సోమవారం మీకోసం మందిరంలో కృష్ణా జిల్లా కలెక్టరేట్ డీకే బాలాజీ పోస్టర్లు ఆవిష్కరించారు. ఇటీవల కృష్ణా జిల్లా లో గ్లకోమా జబ్బులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి,దీనికి సంబంధించిన గ్లకోమా విభాగం ప్రభుత్వ సర్వజన వైద్య శాలలో ప్రారంభించారు. గ్లకోమా వ్యాధిగ్రస్తులకు పూర్తి స్థాయిలో ప్రభుత్వాసుపత్రిలో చికిత్సలు అందిస్తున్నామన్నారు. మంగళవారం మధ్యాహ్నం 12గంటలకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గ్లకోమా రోగులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని వైద్య నిపుణులు, అంధత్వ నివారణ అధికారి ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా.భానుమూర్తి తెలిపారు.

## సీనియర్ పాత్రికేయులు నందం రామారావు సన్మానించిన కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్




ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం : చిత్రకళ తపస్వి, ప్రముఖ చిత్రకారుడు, కళాకారుడు దామర్ల రామా రావు జన్మదిన సందర్భంగా మచిలీపట్నంలో ఆదివారం సన్ స్టార్ పాఠశాలందు ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కే రాంజీ, రిజిస్టర్ ఉషాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో పేరు ప్రఖ్యాతలు గాంచిన పలువురిని అత్యంత ఘనంగా సత్కరించారు. ప్రముఖ కథ ,నవల రచయిత, ఆంధ్రప్రభ మచిలీపట్నం స్టాఫ్ రిపోర్టర్ నందం రామారావు ను కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కే రాంజీ , కృష్ణా యూనివర్సిటీ రిజిస్టర్ ఎన్ ఉష లు పూలమాలతో దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. పలువురు విలేకరులు, మిత్రులు, అభిమానులు నందం రామారావు ను పూలమాలలతో శాలువాలతో అభినందన పూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో నిష్ణాతులైన ఆర్ట్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి కే మృత్యుంజయరావు, ఆర్ట్ టీచర్ మృత్యుంజయరావు, జడ్పీహెచ్ఎస్ కృతివెన్ను ఉపాధ్యాయురాలు స్వర్ణలత, జడ్పీహెచ్ఎస్ గూడూరు అరుణ లను కృష్ణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కే రాంజీ , రిజిస్టర్ ఉషాలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో దూరదర్శించి చీఫ్ కెమెరామెన్ నందం శ్రీనివాస్, నాగేశ్వరమ్మ లక్ష్మీ కుమారి ఉషా లక్ష్మి రాంబాబు సత్యదేవ్ నూకరాజు శర్మ మోహన ప్రియ తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతంపై మంత్రి కొల్లు రవీంద్ర సమన్వయ సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం : మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మచిలీపట్నం నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. రానున్న రోజుల్లో జరిగే పంచాయతీ మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి కొల్లు రవీంద్ర పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. అధికారాన్ని కోల్పోయిన వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజల్లోకి వెళ్లి సమర్థంగా ఎదుర్కోవాలని, సోషల్ మీడియాలో జరుగుతున్న అపప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని మంత్రి సూచించారు. ప్రజలకు నిజాలను తెలియజేసేలా పార్టీ నాయకులు చురుకుగా పని చేయాలని పేర్కొన్నారు.నియోజకవర్గంలో డ్రైనేజ్, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. అదేవిధంగా పార్టీ ఇంచార్జ్లు గ్రామాలు, వార్డుల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్-6 హామీలు, సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని మంత్రి కొల్లు రవీంద్ర దిశానిర్దేశం చేశారు.ఇకపోతే టౌన్, రూరల్ అనుబంధ సంఘాల నియామకాలు, అంతర్గతంగా కేఎస్ఎస్‌ల నియామకం తదితర పార్టీ వ్యవహారాలపై కూడా సమావేశంలో చర్చించారు. పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలని నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య), జిల్లా పార్టీ కార్యదర్శి గోపు సత్యనారాయణ, మార్కెటింగ్ యాడ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ నాని, కార్పొరేటర్లు మరకాని సమతా కీర్తి, దేవరపల్లి అనిత, దింతకుర్తి సుధాకర్, అన్నం ఆనంద్, చిత్తజల్లు నాగరాము, పార్టీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

మంగళవారం 10, మార్చి 2026

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన బడేటి చంటి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

అసాధ్యాలను సుసాధ్యం చేసి చూపిస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. దాంట్లో భాగంగానే అవసరార్ధులకు ఎటువంటి ఆలస్యం లేకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నిరంతరాయంగా అందిస్తున్నామని వెల్లడించారు. ఏలూరు అసెంబ్లీ నియోజవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతోంది. దీనిలో భాగంగా సోమవారం స్థానిక పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతోన్న నియోజకవర్గానికి చెందిన 58 మందికి ముఖ్య



మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 32లక్షల, 7వేల, 513 రూపాయల విలువైన చెక్కులను, 2లక్షల, 21వేల, 727 రూపాయల విలువైన ఒక ఎల్‌వోసి కాపీని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అందజేశారు. వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మీడియాతో మాట్లాడుతూ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ పరంపర నిరంతరాయంగా కొనసాగుతోందన్నారు. ఈ విషయంలో అవసరార్ధులందర్ని చైతన్యపరుస్తోన్న కూటమి నాయకులను, కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కేవలం 20నెలల కాలంలోనే 5కోట్ల, 5లక్షల, 39వేల, 612 రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నియోజకవర్గంలోని బాధితులకు అందించి, వారికి భరోసా కల్పించామన్నారు.

కోట్లాదిరూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా అందించి అనారోగ్యవంతులను ఆదుకుంటోన్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇదేతరహాలో రానున్న కాలంలో మరింత మంది బాధితులకు సహాయం అందించనున్నట్లు ఎమ్మెల్యే చంటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్ధసారధి, డిప్యూటి మేయర్ కర్రి శ్రీనివాస్, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, నాయకులు బెల్లపుకొండ కిషోర్ పలువురు కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జీలు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చట్టాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి



ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

నేర రహిత సమాజమే లక్ష్యం లో భాగముగా పెదపాడు మండలం తాళ్ళగూడెంలో పోలీసుల పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్, పెదపాడు ఎస్ఐ ఆర్. శ్రీను సిబ్బంది తో కలిసి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు.ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమానికి ముఖ్య ఉద్దేశంగకల్పించడమే ఈ కార్యక్రమానికి ముఖ్య ఉద్దేశమన్నారు.ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిం చడం, పోలీసు-ప్రజల మధ్య సమన్వయాన్ని పెంచడమే లక్ష్యంగా పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్. రాజశేఖర్ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అందిస్తున్న శక్తి యాప్ లను గురించి చట్టపరమైన వెసులు బాటులు, ముఖ్యంగా పోక్సో చట్టం గురించి ఇన్స్పెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమములో తాళ్ళ గూడెం గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని చట్టపరమైన అంశాలపై తమ సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. పోలీసులకు, ప్రజలకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, పరస్పర నమ్మకాన్ని పెంపొందిం చేందుకు ఇటువంటి గ్రామ సభలు ఎంతో దోహదపడతాయని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

## గ్యాస్ సిలిండర్ బుకింగ్.. కొత్త రూల్స్.

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు



గ్యాస్ సిలిండర్ బుకింగ్ నిబంధనల్లో మార్పులు వచ్చాయి. ఇకపై ఒక సిలిండర్ డెలివరీ అయ్యా క.. రెండో దాని కోసం 21 రోజులు వేచి చూడాలి.అంతర్జాతీయ ఉద్రిక్తతల వల్ల మార్చి 7 నుంచి సిలిండర్ ధర రూ.60 పెరిగింది. మరోవైపు బుకింగ్ చేసిన తర్వాత 24 గంటలలోపువినియోగదారులకు సిలిండర్ డెలివరీ చేయాలని చమురు కంపెనీలు ఏజెన్సీలకు సూచించాయి. ఏడాదికి గరిష్టంగా 15 సిలిండర్ల (12 సబ్సిడీ) పరిమితి కొనసాగుతోంది.

హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రారంభం...

# బాలికల ఆరోగ్య రక్షణకు కీలకం

## 14-15 ఏళ్ల లోపు బాలికలకు వ్యాక్సినేషన్ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని ఆగిరిపల్లి, సగ్గూరు, ఈదర ప్రాథమిక వైద్యశాలల్లో సోమవారం హెచ్‌పీవీ ( హెచ్ పి వి ) వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 14 నుండి 15 సంవత్సరాల లోపు వయస్సు గల బాలికలకు ఈ వ్యాక్సిన్‌ను వైద్య సిబ్బంది అందించారు.ఆగిరిపల్లి ప్రాథమిక వైద్యశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆగిరిపల్లి, వడ్లమాను గ్రామాల సర్పంచ్‌లు లక్ష్మీ విక్టర్ బాబు, వంశీ పాల్గొన్నారు. సగ్గూరు ప్రాథమిక వైద్యశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగమణి హాజరయ్యారు.ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ జగన్ మోహన్ రావు, డాక్టర్ మంజులాదేవి, డాక్టర్ సునంద మాట్లాడుతూ బాలికల ఆరోగ్య రక్షణ కోసం హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో కీలకమని



తెలిపారు. బాలికల్లో ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో ఈ వ్యాక్సిన్ ప్రభావవంతంగా పనిచేస్తుందని చెప్పారు. హెచ్‌పీవీ వైరస్ వల్ల కలిగే కొన్ని రకాల ఇన్ఫెక్షన్లు మరియు క్యాన్సర్‌ల నుంచి కూడా ఈ టీకా రక్షణ కల్పిస్తుందని వివరించారు. చిన్న వయసులోనే ఈ వ్యాక్సిన్ తీసుకుంటే భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తగ్గే అవకాశం ఉంటుందని వైద్యులు తెలిపారు.వ్యాక్సినేషన్ ప్రక్రియ ఇలా ఉంటుంది.వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం వ్యాక్సిన్ ఇవ్వడానికి ముందు కొన్ని దశలను అనుసరిస్తారు.ముందస్తు నమోదు (ప్రీ రిజిస్ట్రేషన్) నమోదు ప్రక్రియ పూర్తి చేయడం తల్లిదండ్రుల సమ్మతి పత్రం పొందడం,వ్యాక్సిన్ ఇవ్వడం,45 నిమిషాల పాటు పరిశీలనలో ఉంచడం, వ్యాక్సినేషన్ సర్టిఫికేట్ అందించడం, ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## అభయాంజనేయ స్వామి అన్న ప్రసాద ట్రస్ట్‌కు రూ.1,00,116 విరాళం.



ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

హనుమాన్ జంక్షన్ వాస్తవ్యులు కొమ్మినేనీ శ్యామ సుందర్ ముఖర్జీ, అనిత దంపతులు కుటుంబ సమేతంగా అప్పనవీడు, శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించి, శ్రీ అభయాంజనేయ అన్నప్రసాద ట్రస్ట్ నకు విరాళంగా రూ.1,00,116 అందించారు. ఆలయ ఉప ప్రధాన అర్చకులు ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించి శ్రీ స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, పాల్గొన్నారు.

# మహిళలూ... మీ గుండె ఆరోగ్యం పట్ల బీ కేర్ ఫుల్

- మహిళలకు పెనుముప్పుగా మారుతున్న ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్..
- భారతదేశంలో మహిళల మరణాలకు గుండె జబ్బులే ప్రధాన కారణం
- మహిళల్లో విభిన్నంగా ఉండే హార్ట్ ఎటాక్ లక్షణాలు
- మెనోపాజ్ తర్వాత తగ్గే ఈస్ట్రోజెన్ హార్మోన్ రక్షణ
- అధిక రక్తపోటు, ఊబకాయంతో పెరుగుతున్న ముప్పు
- జీవనశైలి మార్పులతోనే గుండె ఆరోగ్యం పదిలం

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.

గుండెపోటు అనగానే సాధారణంగా పురుషులకే వస్తుందనే అపోహ చాలామందిలో ఉంది. కానీ వాస్తవానికి ఇది మహిళల ప్రాణాలకు కూడా పెనుముప్పుగా మారుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గణాంకాల ప్రకారం.. 2021లో భారతదేశంలో కొవిడ్-19 తర్వాత మహిళల మరణాలకు 'ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ (ఐహెచ్ డీ)' రెండో ప్రధాన కారణమని తేలింది. ఆ ఏడాది లక్ష మందిలో 159.9 మంది కొవిడ్ వల్ల మరణించగా, 99.4 మంది ఈ గుండె జబ్బు కారణంగా ప్రాణాలు కోల్పోయారు.ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్‌నే కరోనరీ హార్ట్ డిసీజ్ అని కూడా పిలుస్తారు. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనుల గోడలలో కొవ్వు పదార్థం (ప్లాక్) పేరుకుపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. కాలక్రమేణా రక్తనాళాలు సన్నబడి, రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఒకవేళ ఆ ప్లాక్ పగిలి రక్తం గడ్డకడితే.. గుండెకు ఆక్సిజన్ అందక హార్ట్ ఎటాక్ వచ్చే ప్రమాదం ఉంది. ప్రపంచవ్యాప్తంగా మహిళల మరణాల్లో మూడో



వంతు ఈ వ్యాధి వల్లే సంభవిస్తున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### లక్షణాలు ఎలా ఉంటాయి?

మహిళల్లో గుండెపోటు లక్షణాలు పురుషులతో పోలిస్తే భిన్నంగా ఉంటాయి. సినిమాటిక్ స్టైల్లో ఛాతీలో తీవ్రమైన నొప్పి అందరికీ రాకపోవచ్చు. అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వాంతులు, దవడ లేదా వీపు భాగంలో నొప్పి వంటివి కనిపిస్తాయి. వీటిని చాలామంది ఒత్తిడి లేదా గ్యాస్ సమస్యగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు. ఇదే ప్రాణాల మీదకు తెస్తోంది.

### ప్రమాద కారకాలు ఏంటి?

ముఖ్యంగా మహిళల్లో 'మెనోపాజ్' (నెలసరి ఆగిపోవడం) తర్వాత గుండె జబ్బుల ముప్పు పెరుగుతుంది. శరీరంలో రక్తనాళాలను రక్షించే 'ఈస్ట్రోజెన్' హార్మోన్ తగ్గడమే ఇందుకు కారణం. దీనికి తోడు అధిక రక్తపోటు, షుగర్, ఊబకాయం, వ్యాయామం లేకపోవడం వంటివి పరిస్థితిని మరింత దిగజారుస్తాయి. పొగతాగే అలవాటు ఉన్నవారిలో రక్తనాళాలు త్వరగా దెబ్బతింటాయి.

### జాగ్రత్తలు ముఖ్యం

గుండెను కాపాడుకోవడానికి ఆరోగ్యకరమైన ఆహారం, రోజువారీ వ్యాయామం, బరువు నియంత్రణ చాలా అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. సమస్య తీవ్రతను బట్టి యాంజియోప్లాస్టీ లేదా బైపాస్ సర్జరీ ద్వారా చికిత్స పొందవచ్చు. లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్‌ను సంప్రదిస్తే ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## ముసునూరు మండలంలోని రాత్రి సమయంలో దొంగల హడావిడి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ఏలూరు జిల్లా ముసునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నిత్యం ఏదో ఒక దొంగతనం జరుగుతూనే ఉండటం వలన గ్రామాల్లోని ప్రజానికం బెంబేలెత్తిపోతున్నారు. గ్రామానికి చెందిన మామిడి శెట్టి సత్యనారాయణ కు చెందిన జెసిబి తన సొంత పొలంలో సాయంత్రం సమయంలో ఆరు గంటలకు డ్రైవర్ పార్కింగ్ చేసి ఇంటికి వచ్చారు. మరుసటి రోజు ఉదయం 7 గంటలకు పని ఉండడం వల్ల వెళ్లి చూడగా జెసిబి డోర్ తీసి ఉండడం ఒక్కసారిగా ఉలిక్కిపడి చూడగా స్పీడోమీటర్ బోర్డు, స్విచ్లు, తాళం కిట్టు, టేపురి కార్డు బాక్సులు, రెంచీలు గుర్తు తెలి యని వ్యక్తులు దొంగతనం చేసి ఎత్తుకెళ్లారు. వీటి యొక్క వస్తువుల విలువ సుమారు 30 వేల రూపాయలు చేస్తాయి.అయితే ఇది దొంగల పన లేకపోతే శత్రువుల పనా అనేది అనుమానం గా ఉంది అని యజమాని వాపోయారు.ఈ దొంగల హడావిడి వలన గ్రామంలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కావున ప్రభుత్వం ఈ దొంగతనానికి పాల్పడిన వారిని గుర్తించి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సింది గా, అలాగే ఇటువంటి దొంగతనాలు మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా గ్రామాల్లో కట్టుదిద్దమైన నిఘా పెట్టవలసిన బాధ్యత ఎంతైనా ఉందని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## తాళాలు వేసిన ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్.

-45 లక్షల విలువైన సొత్తు స్వాధీనం.




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

సుమారు సంవత్సరం కాలంగా ఏలూరు జిల్లా ముదినేపల్లి, కలిదిండి, మండవల్లి, బంటుమిల్లి, పెదన, మొగల్తూరు తదితర ప్రాంతాల్లో తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని బంగారం, వెండి, నగదు మరియు విలువైన వస్తువులు దొంగలిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.జిల్లా ఎస్పీ కె.ప్రతాప శివ కిషోర్ ఆదేశాల మేరకు, డీఎస్పీ డి. శ్రావణ కుమార్ పర్యవేక్షణలో, కైకలూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. రవికుమార్ ఆధ్వర్యంలో ముదినేపల్లి పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం, స్థానిక సమాచారంతో నిందితులను గుర్తించి ముదినేపల్లి వద్ద గొల్ల వంశీ 25 సం", కాల దేవి వర ప్రసాద్26 సం" అరెస్టు చేశారు.ఈ నిందితులు ఏలూరు, కృష్ణ , వెస్ట్ గోదావరి జిల్లాల్లో మొత్తం 7 కేసుల్లో నేరాలకు పాల్పడినట్లు పోలీసులు వివరించారు.బంగారం సుమారు 200 గ్రాములు (25 కాసులు), వెండి సుమారు 3 కేజీలు, ఎల్ఈడి టీవీలు 3,గ్యాస్ సిలిండర్లు - 3,మోటార్ సైకిళ్లు - 3, ఇతర విలువైన వస్తువులు నిందితుల వద్ద నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సొత్తు విలువ: సుమారు రూ. 45 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.ఈ కేసును ఛేదించిన సి.ఐ., ఎస్.ఐ, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు (82) కన్నుమూత

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు హైదరాబాద్ హాస్పిటల్ లో మృతి చెందారు. ఆయన మరణ వార్త రాజకీయ వర్గాల్లోనే కాకుండా ప్రజల్లో కూడా తీవ్ర విషాదాన్ని కలిగించింది.ఐదు సార్లు లోక్‌సభ సభ్యుడిగా ప్రజల విశ్వాసాన్ని పొందిన ఆయన, మచిలీపట్నం, ఏలూరు నియోజకవర్గాల నుంచి ఎంపీగా ఎన్నికై ప్రజలకు సేవలందించారు. ముఖ్యంగా ఏలూరు పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయంలో జిల్లాకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి విశేష సేవలు అందించారు. ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు.2013లో కేంద్ర ప్రభుత్వంలో టెక్స్టైల్స్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించి దేశానికి సేవ చేశారు. తన అనుభవం, దూరదృష్టితో రాజకీయాల్లో సుదీర్ఘకాలం ప్రజల మన్ననలు పొందారు. కావూరి మృతి చెందిన విషయం కొంతమంది నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు.

# సర్పంచ్‌ల పదవీ కాలం... నెల రోజులే మిగిలింది

- ఏప్రిల్ 2తో ముగుస్తుంది
- ప్రత్యేక అధికారుల పాలన వచ్చేస్తుంది

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సర్పంచులు,ఉప సర్పంచ్‌లు,వార్డు సభ్యుల పదవీకాలం గడువు నెల రోజుల్లో ముగుస్తుంది. 2021 ఫిబ్రవరి 9,13,19,21 తేదీలలో నాలుగు విడతలుగా ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో గెలిచినప్పటికీ అధికారం మాత్రం ఆ ఏడాది ఏప్రిల్ 3న చేపట్టారు.అంటే ఏప్రిల్ రెండవ తేదీన వీరు మాజీలు అవుతారు. మూడవ తేదీ నుంచి ప్రత్యేక అధికారులు బాధ్యతలు చేపట్టనున్నారు.అయితే వీరి పదవీ కాలం సాగింది అనేది ఒక్కసారి పరిశీలిస్తే... పదవీ భాధ్యతలు చేపట్టిన. సర్పంచ్ లు, పాలకవర్గం ఎంతో ఉత్సాహంగా ఊరిని బాగు చేయాలని తాపత్రయం పడ్డారు.గెలిచిన వెంటనే గ్రామపంచాయతీలో నిధులు లేకపోయినప్పటికీ సొంత డబ్బు (వారి స్థాయిని మించి) అప్పులు తెచ్చి మరీ అభివృద్ధి పనులు చేశారు.కానీ ప్రభుత్వం నుంచి ఆ చేసిన పనులకు సకాలంలో బిల్లులు రాక అల్లాడిపోయారు. కొందరు సర్పంచులు అప్పుల పాలయ్యారు.మళ్లీ సొంతంగా పనులు చేయడానికి ఎవరూ సాహసించలేదు. అంటే ఆ ఎన్నికల్లో సుమారు 90 శాతం అధికారి పార్టీ వారే రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులుగా గెలిచారు.ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఎక్కువ శాతం సర్పంచ్ లు వైకాపా మద్దతు దారులే




గెలిచారు. అయినప్పటికీ తమకు వైఎస్ఆర్ ప్రభుత్వం ఏమాత్రం గుర్తింపు ఇవ్వడం లేదంటూ స్వయంగా వారే ఆందోళనకు దిగాల్సిన పరిస్థితి వచ్చింది.కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే 14,15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామ పంచాయతీలకు విడుదల చేయకుండా పక్కదారి పట్టించారని ప్రభుత్వంపై చాలా మంది ఎదురు తిరిగారు. అయినా ఎలాంటి ప్రయోజనం కనిపించలేదు. గ్రామాల్లో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా వాలంటీర్లతోనే అన్ని ప్రభుత్వ పథకాలు అమలు చేయడంతో ఇక సర్పంచులు ఇతర పాలక వర్గం సభ్యులు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోవాల్సి వచ్చింది.ఆ సర్పంచ్ ప్రమేయం లేకుండానే ఆయా వాలంటీర్లు,సచివాలయ ఉద్యోగులు మంజూరు చేసే అధికారాన్ని పొందారు.దీంతో నాటి సర్పంచ్ లను కనీసం పలకరించేవారే కరువయ్యారు. అన్నిటికంటే బాధాకరమైన విషయం ఏమిటంటే నాయకుల ప్రమేయం లేకుండా పింఛన్లు మంజూరు అయినప్పటికీ కనీసం ఆ సొమ్ము లబ్ధిదారుల కు ఇచ్చే సమయంలో వీరు పక్కనుండి ఫోటో తీసుకునే అధికారం కూడా సర్పంచ్ లకు, పార్టీ నాయకులకు లేకుండా పోయింది. అం దుకనే వీరంతా తీవ్ర అసంతృప్తితో ఉండి గత ఎన్నికలలో వైఎస్ఆర్ పార్టీకి మనస్ఫూర్తిగా పనిచేయలేదనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు కూడా వేగవంతమయ్యాయి. ఇసుక కూడా అందుబాటు ధరలో దొరుకుతుండంతో సిమెంట్ రోడ్లు,డ్రైన్లు వంటి పనులు చురుగ్గా చేయబడుతున్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి బాధ్యతలు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టడంతో పంచాయతీలకు ప్రాధాన్యత పెరిగిందని అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతుంది.అంతేగాక ప్రతీ పంచాయతీకి గ్రామ కార్యదర్శి ఉండేలా పవన్ కళ్యాణ్ ప్రక్షాళన చేపట్టారు. అందులో భాగంగా కస్టర్ పంచాయతీ లను రద్దు చేసారు.చిన్న పెద్ద అనే తేడాలేకుండా అన్ని పంచాయతీలకు కార్యదర్శిలను నియమించారు. ఇందుకోసం సచివాలయ గ్రేడ్ 5 కార్యదర్శులకు వారు నియామకపు సమయంలో వచ్చిన మార్కులు ఆధారంగా గ్రామ పంచాయతీ గ్రేడ్ 4 కార్యదర్శులుగా పదోన్నతి కల్పించారు.ఇప్పటికే వారికి కౌన్సిలింగ్ పూర్తయి గ్రామ పంచాయతీలు కేటాయించారు.అలాగే అన్ని కేటగిరీల కార్యదర్శిలకు పదోన్నతులు ఇచ్చారు. ఇంచార్జ్ కార్యదర్శిలకు అవకాశం లేకుండా అన్ని పంచాయతీలకు కార్యదర్శిలను నియమించి వ్యవస్థను పటిష్ఠ పరిచారు.అయితే పంచాయతీలలో అభివృద్ధి పనులు అధికంగా జరుగుతున్నప్పటికీ అవన్నీ కూటమి నాయకుల కనుసైగలో జరగడం వల్ల వైకాపా పార్టీకి చెందిన సర్పంచ్ లకు కొన్ని చోట్ల నిరుత్సాహం వ్యక్తమవుతుంది. అయితే అంతిమంగా ఎవరు పనులు చేసినా పలానా సర్పంచ్ సమయంలో జరిగిన పనులుగానే గుర్తింపు ఉంటుంది. అయితే ప్రస్తుతం గడువు లోపల పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపించడం లేదు. అందువల్ల ఈ పంచాయతీలన్నీ ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళుతుందని స్పష్టంగా చెప్పవచ్చు.ప్రస్తుత పాలక వర్గానికి ముందు 32 నెలలు పాటు ప్రత్యేక అధికారుల పాలన సాగింది. ఈసారి అంత వ్యవధి రాదు కాని ఆగస్టు, సెప్టెంబర్ నెలలలో మండల, జిల్లా పరిషత్ ఎన్నికలతోపాటు ఈ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది.

# 'తదేకం ఫౌండేషన్' సేవలు అభినందనీయం

- మంత్రి కందుల దుర్గేష్
- తదేకం ఫౌండేషన్ సహకారంతో నిడదవోలు క్యాంప్ కార్యాలయంలో దివ్యాంగులకు ట్రైసైకిల్స్, ఎలక్ట్రికల్ స్కూటర్ పంపిణీ
- రాబోయే రోజుల్లో ఫౌండేషన్ సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడి
- 2027 గోదావరి పుష్కరాల్లోనూ తదేకం ఫౌండేషన్ భాగస్వామ్యం ఉంటుందని ప్రకటన

ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

సమాజంలోని అట్టడుగు వర్గాలకు, ముఖ్యంగా దివ్యాంగులకు అండగా నిలవడమే పరమావధిగా 'తదేకం ఫౌండేషన్' అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. సోమవారం నిడదవోలులోని తన క్యాంప్ కార్యాలయంలో తదేకం ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ట్రైసైకిల్స్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గ్రీన్ రిబ్బన్ కట్ చేసి వాహనాలను ప్రారంభించారు. లబ్ధిదారులు కొప్పాక సీతారాంబాబు, మంత్రి ప్రగడదేవి, దాసరి శివలకు ట్రైసైకిల్స్, అలాగే పిడుగు గోవింద రాజుకు ఎలక్ట్రికల్ స్కూటర్‌ను అందజేశారు. ఈ పరికరాలను సద్వినియోగం చేసుకుని ఆనందంగా ఉండాలని లబ్ధిదారులను మంత్రి దుర్గేష్ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ..ఒక ప్రైవేట్ సంస్థ అయినప్పటికీ సామాజిక బాధ్యతతో తదేకం ఫౌండేషన్ ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ ఫౌండేషన్ స్థానిక ఇన్ఛార్జ్ సుధా మరియు వారి బృందం నిడదవోలు నియోజకవర్గంలోని దివ్యాంగులకు సహకరించేందుకు ప్రత్యేక చొరవ



తీసుకున్నారని తెలిపారు. గత ప్రభుత్వాల కంటే మిన్నగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3,000 నుండి రూ.6,000 కు పెంచిందని మంత్రి దుర్గేష్ గుర్తు చేశారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.15,000 సాయం అందిస్తున్నట్లు తెలిపారు. తదేకం ఫౌండేషన్ సహకారంతో రాబోయే రోజుల్లో మరిన్ని పంపిణీ కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల్లోనూ తదేకం ఫౌండేషన్ సహకారాన్ని కోరామని, వచ్చే నెల నుండి దీనికి సంబంధించిన కార్యాచరణ సిద్ధం చేస్తామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ఇలాగే చేతులు కలిపితే పేదలకు మరింత మేలు జరుగుతుందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

---

### సేవా పథంలో సరికొత్త రికార్డు..

# 19 నెలల్లో 673 మందికి రూ. 5.12 కోట్ల లబ్ధి

- మంత్రి కందుల దుర్గేష్
- పేదవాడి గుండె ధైర్యం.. ముఖ్యమంత్రి సహాయనిధి అని పేర్కొన్న మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు క్యాంపు కార్యాలయంలో 38 మంది లబ్ధిదారులకు రూ.26.32 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాలు పంపిణీ చేసిన మంత్రి దుర్గేష్
- ప్రతి పేద కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య భీమా.. విప్లవాత్మక మార్పుకు సీఎం చంద్రబాబునాయుడు త్వరలోనే శ్రీకారం చుడతారని వెల్లడి
- సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి దుర్గేష్ లకు కృతజ్ఞతలు తెలిపిన బాధిత లబ్ధిదారులు
- ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని, భరోసాగా సీఎం సహాయనిధి ఉందని ధైర్యం ..సీఎంఆర్ఎఫ్ తో నిరుపేదలకు ఆర్థిక రక్ష కల్పిస్తున్నామన్న మంత్రి దుర్గేష్



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

కన్నీరు తుడిచే చేయి.. కష్టం తీర్చే గుండె.. కూటమి ప్రభుత్వానికి నిరంతర ఆయుధాలు" అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఉద్ఘాటించారు. నిరుపేదల ఆరోగ్య భద్రతే ధ్యేయంగా, ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక సంజీవనిలా మారుతోందని ఆయన అభివర్ణించారు. సోమవారం నిడదవోలులోని తన క్యాంపు కార్యాలయంలో 38 మంది లబ్ధిదారులకు రూ. 26,32,753 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మరియు ఎల్ వోసీ పత్రాలను మంత్రి దుర్గేష్ స్వయంగా పంపిణీ చేశారు. అందులో 35 మందికి రూ. 19,76,689 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను, ముగ్గురికి రూ. 6,56,064 విలువైన ఎల్ వోసీ పత్రాలను మంత్రి దుర్గేష్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, గత 19 నెలల కాలంలో నిడదవోలు నియోజకవర్గంలో అక్షరాలా 673 మందికి రూ. 5,12,20,251 లబ్ధి చేకూర్చామని సగర్వంగా ప్రకటించారు. "ప్రతి 15 రోజులకొకసారి పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించడం నా రాజకీయ జీవితానికి లభిస్తున్న అసలైన సంతృప్తి" అని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు. వైద్య ఖర్చుల భారంతో కుంగిపోతున్న కుటుంబాలకు ఈ నిధులు కొత్త ఆశలను చిగురింపజేస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల నుంచి పుట్టిన విప్లవాత్మక మార్పును మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య భీమా కల్పించే దిశగా అడుగులు పడుతున్నాయని, ఇది 5 కోట్ల ఆంధ్రుల జీవితాలకు కొండంత అండగా నిలుస్తుందని వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో ప్రతి ఇంట్లో ఒక మహిళా పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ సంకల్పమని గుర్తు చేశారు. కార్పొరేట్ స్థాయి వైద్యం తమకు ఉచితంగా అందేలా చొరవ చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేష్‌లకు లబ్ధిదారులు నిండు మనసుతో ధన్యవాదాలు తెలిపారు. ఆపదలో అండగా నిలిచిన నేతలను వారు ఆశీర్వదించడం కార్యక్రమానికి ఒక ప్రత్యేక శోభను చేకూర్చింది. ప్రభుత్వం చేస్తున్న ఈ మంచి కార్యక్రమాల్లో ప్రజలు కూడా భాగస్వాములై, సమాజ పునర్నిర్మాణానికి సహకరించాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

---

### నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్య పరికరాల ప్రారంభం




ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్, చెవి వినికిడి పరీక్షా యంత్రం, లాప్రోస్కోపీ యంత్రాన్ని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. నూజివీడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సుమారు రూ.11 కోట్ల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు బీమా సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని త్వరితగతిన నిధులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సుమారు రూ.4 కోట్లతో పలు పనులు చేపట్టినట్లు తెలిపారు. బ్లడ్ బ్యాంక్ ద్వారా పది మండలాల ప్రజలకు సేవలు అందుతాయని పేర్కొన్నారు. అలాగే ఇటీవల క్యాన్సర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో 14 సంవత్సరాల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### ప్రజల సమస్యల పరిష్కారానికి పి.జె.ఆర్.ఎస్ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి- ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం పి.జె.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎం.ఆర్.ఓ పి.ఎన్.వి ప్రసాద్ తెలిపారు. అందిన ప్రతి అర్జీని పరిశీలించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రసాద్ తెలిపారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా సూచించారు.

---

# లేబర్ కోడ్‌లు అమలు అయితే శ్రామిక మహిళలకు తీవ్ర నష్టం

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు




ఏప్రిల్ 1 నుండి లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే శ్రామిక మహిళలకు తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉందని రిటైర్డ్ జిల్లా జడ్జి అడబాల లక్ష్మి ఆందోళన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్లను రద్దు చేసి పాత 29 కార్మిక చట్టాలను కొనసాగించాలని ఆమె డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రామిక మహిళా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. కార్మిక చట్టాలు కార్మిక వర్గం పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులని, అవి లేకపోతే ముఖ్యంగా మహిళా కార్మికుల పరిస్థితి మరింత దిగజారుతుందని ఆమె తెలిపారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ మాజీ జిల్లా నాయకురాలు కాగిత నాగమణి మాట్లాడుతూ దేశంలో మహిళలకు పూర్తి సమానత్వం ఇంకా రాలేదని, అనేక రంగాలలో వివక్ష కొనసాగుతోందన్నారు. ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు కే. రమాదేవి మాట్లాడుతూ మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మద్యాన్ని ఆదాయ వనరుగా చూడకూడదన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహిళా విభాగం అధ్యక్షురాలు బండి భవాని, హాస్టల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు ఎస్. లక్ష్మి కుమారి మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాల వల్ల మహిళా కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని, వారికి రెగ్యులరైజేషన్ కల్పించాలని కోరారు. స్కూల్ స్వీపర్స్ యూనియన్ నాయకురాలు ఎస్. కృష్ణవేణి మాట్లాడుతూ స్వీపర్లు, శానిటేషన్ వర్కర్లకు తక్కువ వేతనాలు అందుతున్నాయని, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి యు. వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షుడు బి. సోమయ్య తదితరులు పాల్గొన్నారు. శ్రామిక మహిళా కన్వీనర్ కే. విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ రంగాల మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

---

# గాయపడిన గీత కార్మికునకు ఆర్థిక చేయూత

### శెట్టిబలిజ సంఘాల ద్వారా రూ.1.10 ఆర్థిక సహాయం.

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.



చెట్టు పైనుండి పడిన ప్రమాదంలో గాయపడిన గీత కార్మికునకు శెట్టిబలిజ సంఘం సభ్యులు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. మండలంలోని ముప్పినవారిగూడెంకు చెందిన దొంగల రమేష్ (35) సుమారు నెలరోజుల క్రితం కల్లు గీస్తూ, ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి పడిపోయాడు. ఈ ప్రమాదంలో రమేష్ తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలయ్యాడు. పేద కుటుంబానికి చెందిన రమేష్ ను ఆదుకోవాల్సిందిగా పోలవరం నియోజకవర్గం శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు పిల్లి అరవాల రాజు సోషల్ మీడియా ద్వారా పిలుపునిచ్చాడు. ఈ పిలుపుతో వివిధ శెట్టిబలిజ సంఘాల సభ్యులు క్షతగాత్రునికి ముప్పినవారిగూడెంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్ ఏ ఎఫ్ నేతలు చొల్లంగి వెంకటరమణ, గుబ్బల రాజేష్, గుత్తుల వాసు, పిల్లి అరవాల రాజు మాట్లాడుతూ రమేష్ ప్రమాద సమాచారం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పందించి ఆయన నెలకొల్పిన ఎస్ ఏ ఎఫ్ సంస్థ ద్వారా రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు చెప్పారు. ఈ క్రమంలోనే జంగారెడ్డిగూడెం కు చెందిన బత్తిన చిన్న రూ. 5 వేలు, జీఎంకే చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు గుత్తుల మీరా కుమార్ రూ. 10 వేలు, వివిధ గ్రామాల శెట్టిబలిజ సంఘాలురూ.70 వేలు, మొత్తం రూ. 1.10 లక్షలు సహాయం చేసినట్లు వివరించారు. ఈ మొత్తాన్ని బాధితుడు రమేష్ కు అందించారు. ఆర్థికంగా వెనుకబడిన సంఘ సభ్యులను నిస్సహాయ స్థితిలో ఆదుకోవడం సంఘ సభ్యుల బాధ్యత అని అన్నారు. రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలోని ఎస్ఐఎఫ్ సంస్థ ద్వారా శెట్టిబలిజల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు ఇళ్లా వరప్రసాద్, ఉపాధ్యక్షుడు జుత్తిగ శ్రీనివాసరావు, గుబ్బల దుర్గారావు, కుక్కల గోపి, జాలిపాటి శ్రీనివాసరావు బొక్క నరేంద్ర, గుబ్బల రాంబాబు, చిట్టూరి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

---

### నూజివీడులో అభివృద్ధి పనులకు శ్రీకారం



ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలో సుమారు రూ.21 కోట్ల వ్యయంతో 253 అభివృద్ధి పనులకు రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టారు. పట్టణంలోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ట్రాఫిక్ సమస్యలు పరిష్కారానికి రింగ్ రోడ్డు పనులను కూడా చేపడుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

### క్యాన్సర్ వ్యాధిని అరికట్టే హెచ్ పి వి వ్యాక్సినేషన్

## కార్యక్రమాన్ని ప్రారంభించిన బడేటి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు




ప్రస్తుత కాలంలో క్యాన్సర్ మహమ్మారి మరింత విజృంభిస్తోందని, దాన్ని అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషిచేస్తున్నాయని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరు పవర్ పేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వ్యాధిని అరికట్టే హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించారు. తొలుత వ్యాక్సినేషన్ రూమ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం హెచ్‌పివి వ్యాక్సిన్ వైల్ మానిటర్ - వివిఎమ్ రంగును స్వయంగా పరిశీలించి, వ్యాక్సిన్ స్థాయిని తెలుసుకున్నారు. వ్యాక్సిన్‌కు సంబంధించిన వివరాలను పవర్ పేట యూపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గౌతమ్ రాజు ఎమ్మెల్యేకు వివరించారు. తదనంతరం పద్నాలుగేళ్ళు నిండిన బాలికలకు ఎమ్మెల్యే బడేటి చంటి సమక్షంలో వైద్య సిబ్బంది హెచ్‌పివి వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారిని అరికట్టే ఉద్యమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో పద్నాలుగేళ్ళు నిండిన బాలికలకు భవిష్యత్తులో క్యాన్సర్ నుండి ఎటువంటి ముప్పు వాటిల్లకూడదనే సదుద్దేశంతో హెచ్‌పివి వ్యాక్సిన్ వేస్తున్నట్లు చెప్పారు. బయట 6వేల రూపాయలు నుండి 10వేల రూపాయలు ధర ఉండే హెచ్‌పివి వ్యాక్సిన్‌ను ఉచితంగా అందిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. దీన్ని అర్హులైన బాలికలు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు శ్రద్ధచూపాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే వెంట ఏపి మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఏఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, కార్పొరేటర్ యర్రంశెట్టి సుమన్, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి ఉన్నారు.ద


### గాయపడిన గీత కార్మికునకు ఆర్థిక చేయూత

-శెట్టిబలిజ సంఘాల ద్వారా రూ. 1.10 ఆర్థిక సహాయం.





ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

చెట్టు పైనుండి పడిన ప్రమాదంలో గాయపడిన గీత కార్మికునకు శెట్టిబలిజ సంఘం సభ్యులు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. మండలంలోని ముప్పినవారిగూడెంకు చెందిన దొంగల రమేష్ (35) సుమారు నెలరోజుల క్రితం కల్లు గీస్తూ, ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి పడిపోయాడు. ఈ ప్రమాదంలో రమేష్ తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలయ్యాడు. పేద కుటుంబానికి చెందిన రమేష్ ను ఆదుకోవాల్సిందిగా పోలవరం నియోజకవర్గం శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు పిల్లి అరవాల రాజు సోషల్ మీడియా ద్వారా పిలుపునిచ్చాడు. ఈ పిలుపుతో వివిధ శెట్టిబలిజ సంఘాల సభ్యులు క్షతగాత్రునికి ముప్పినవారిగూడెంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్ ఏ ఎఫ్ నేతలు చొల్లంగి వెంకటరమణ, గుబ్బల రాజేష్, గుత్తుల వాసు, పిల్లి అరవాల రాజు మాట్లాడుతూ రమేష్ ప్రమాద సమాచారం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పందించి ఆయన నెలకొల్పిన ఎస్ ఏ ఎఫ్ సంస్థ ద్వారా రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు చెప్పారు. ఈ క్రమంలోనే జంగారెడ్డిగూడెం కు చెందిన బత్తిన చిన్న రూ. 5 వేలు, జీఎంకే చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు గుత్తుల మీరా కుమార్ రూ. 10 వేలు, వివిధ గ్రామాల శెట్టిబలిజ సంఘాలురూ.70 వేలు, మొత్తం రూ. 1.10 లక్షలు సహాయం చేసినట్లు వివరించారు. ఈ మొత్తాన్ని బాధితుడు రమేష్ కు అందించారు. ఆర్థికంగా వెనుకబడిన సంఘ సభ్యులను నిస్సహాయ స్థితిలో ఆదుకోవడం సంఘ సభ్యుల బాధ్యత అని అన్నారు. రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలోని ఎస్ఐఎఫ్ సంస్థ ద్వారా శెట్టిబలిజల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు ఇళ్లా వరప్రసాద్, ఉపాధ్యక్షుడు జుత్తిగ శ్రీనివాసరావు, గుబ్బల దుర్గారావు, కుక్కల గోపి, జాలిపాటి శ్రీనివాసరావు బొక్క నరేంద్ర, గుబ్బల రాంబాబు, చిట్టూరి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.


### రక్తదానం - జీవనదానం"... 300 మంది స్వచ్ఛందంగా రక్తదానం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



రక్తదానం ప్రాణదానంతో సమానమని హెచ్ ఫౌండేషన్ కో-చైర్మన్ మరియు మేనేజింగ్ ట్రస్టీ మొగులూరి ఎలిజబెత్ రాణి తెలిపారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం గ్రామంలోని కుశలవా ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌లో సోమవారం హెచ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో "రక్తదానం - జీవనదానం" పేరుతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొత్తం 300 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మొగులూరి ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు రక్తం అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రక్తదానం మహాదానం అని, సమాజంలో యువతతో పాటు సంస్థలు కూడా ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధన్ మోహన్ మరియు వారి వైద్య బృందం పాల్గొని రక్త సేకరణ ప్రక్రియను నిర్వహించారు. హెచ్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు టి. రేఖ, సోఫియా, స్వర్ణకుమారి, ప్రత్యూషా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం మండల శాఖ ఏర్పాటు



ప్రజాభూమి, ఎన్ పి కుంట

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఎన్ పి కుంట మండల శాఖ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా వేడిగింజల వీరారెడ్డి ఉపాధ్యక్షుడిగా పల్లె మోహన్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా కంప ఆంజనేయులు కోశాధికారిగా దేవేంద్ర ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మహిళలు కమలమ్మ గౌరవ అధ్యక్షురాలిగా అనసూయమ్మ జిల్లా కార్యదర్శులుగా అరుణమ్మ సుకన్య కాత్యాయని సురేంద్ర లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ముఖ్య అతిథిగా ఎక్స్ ఎమ్మెల్యే పార్థసారధి పాల్గొని భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు విలువలను విద్యార్థులకు తెలియచేయాలని,అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయినిలను ఘనంగా సత్కరిం చడం జరిగింది. కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు అమరా చంద్రబాబు ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు అదన ప్రధాన కార్యదర్శి ప్రసన్న లక్ష్మి జిల్లా ఉపాధ్యక్షులు హర్షజిల్లా కార్యదర్శి చిన్న రెడ్డప్ప తదితరులు పాల్గొనడం జరిగింది

## సమాజ సేవకుడికి ఘన సన్మానం

### -మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యా, వైద్యం, సామాజిక సేవలకు పాంచజన్య శ్రీనివాసులుకు గౌరవ డాక్టరేట్ దక్కిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో సోమవారం పాంచజన్య బ్రిలియంట్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సమాజ సేవకుడు శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు. జర్మనీ కి చెందిన సంస్కృత ప్రాచీన మెగా విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ కు శ్రీనివాసులుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. సామాజిక సేవా రంగంలో ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందజేయగా అంతర్జాతీయ సెమినార్ లో గౌరవ డాక్టరేట్ సర్టిఫికెట్ ను అందచేశారు. ఈ సందర్భంగా పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతూ, తల్లిదండ్రులు నాకు నేర్పినది సమాజానికి చేతనైనంత చేయూతనివ్వడం. నేను ఏనాడు గుర్తింపు కోసం సేవాకార్యక్రమం చేపట్ట లేదన్నారు. కష్టమని నా గడప దాటి వచ్చిన ఏ వ్యక్తిని సంస్థ ఒట్టి చేతులతో తిరిగి పంపలేదని, ఏ సేవా కార్యక్రమం ప్రారంభించినా వెనుక మేమున్నామంటూ బంధువులు, స్నేహితులు ప్రోత్సహిస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. దేవుడు శక్తి ఇచ్చినన్ని రోజులు సమాజ సేవలు మరింత ఉత్సాహంతో కొనసాగిస్తూ పేదవాళ్లకు అండగా ఉంటానని తెలియజేశారు. నా తోటి చాలా సంవత్సరాలుగా ప్రయాణిస్తున్న ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది కూడా మీకు చేతనయిన సహాయాన్ని సమాజానికి అందజేయాలని సూచించారు. విద్యార్థులైన కూడా భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉన్నప్పటికీ సమాజ శ్రేయస్సు మరచిపోకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ నందకుమార్, ప్రధానోపాధ్యాయురాలు గాయిత్రి గారు, పరిపాలన అధికారి భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, సహాయ ప్రధానోపాధ్యాయు లు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికాభివృద్ధి సాధించాలి

### -సంఘం సభ్యులకు ఎగ్ కార్ట్స్ అందజేత

ప్రజాభూమి, హిందూపురం టౌన్

స్వయం సహాయక సంఘాలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలతో ఆర్థిక అభివృద్ధి సాధించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, బాలాజీ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సూచించారు. సోమవారం అర్హత కలిగిన స్వయం సహాయక సంఘాలకు ఎగ్ కార్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూపురం పురపాలక సంఘంలో మెప్మా, ఎన్ఇసిసి సౌజన్యంతో శ్రీ సత్యసాయి జిల్లా కు ఎగ్ కార్ట్స్ 10 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. అందులో హిందూపురం పురపాలక సంఘానికి 2 ఎగ్ కార్ట్స్ మంజూరైనట్లు తెలిపారు. అర్హత కలిగిన స్వయం సహాయక సంఘం సభ్యులు రెహానా బాను, మేళాపురం, వరలక్ష్మి లక్ష్మీపురంలకు పంపిణీ చేశారు. ఒక ఎగ్ కార్ట్ రూ.50 వేల విలువైన కార్ట్ పాత్రలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ మెప్మా సి. ఓ. లు పాల్గొన్నారు.



## రహదారి విస్తరణకు అందరూ సహకరించాలి

### -మేళాపురం రహదారి విస్తరణపై ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో చేపడుతున్న రహదారుల విస్తరణకు ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, బాలాజీ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కోరారు. హిందూపురం పట్టణంలో మేళాపురం, ముద్దిరెడ్డిపల్లి సింగిరెడ్డిపల్లి రోడ్డు విస్తరణపై సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారుల విస్తరణ చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రజలందరూ పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలన్నారు. తద్వారా భావితరాలకు మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. హిందూపురం అభివృద్ధిలో భాగంగా మేళాపురం నుండి ముద్దిరెడ్డిపల్లి మీదుగా సింగిరెడ్డిపల్లి సిరా జాతీయ రహదారికి అనుసంధానం చేస్తూ 80 అడుగులు విస్తరణ చేయాలని ప్రతిపాదించగా, అందుకు ఆ ప్రాంత వాసులు వివిధ రకాల అభిప్రాయాలు తెలిపారు. ఇందుపై ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణతో విషయమై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, టి.పి.ఓ. అబ్దుల్ సత్తార్, టిపిఎస్ చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మండల స్థాయిలో గ్రీవెన్స్ ను మరింత బలోపేతం చేయాలి

- క్షేత్ర స్థాయిలో రెవెన్యూ సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలి
- పిజిఆర్ఎస్ మండల స్థాయిలో జరుగుతుంది.. అక్కడికి వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజల్లో నమ్మకం

**కలగాలి జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురము

మండల స్థాయిలో గ్రీవెన్స్ ను మరింత బలోపేతం చేయాలని, రెవెన్యూ సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ క్లినిక్స్ నందు ఎక్కువ శాతం రెవెన్యూ అంశాలపై అర్జీలు వస్తున్నాయని, వాటి కారణాలపై, వాటి పరిష్కారం క్షేత్ర స్థాయిలో చేయడానికి అవకాశాలపై పలువురు తహశీల్దార్లు, ఆర్డీఓలతో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ మలోలలతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో రెవెన్యూ అర్జీలపై సంబంధిత రెవెన్యూ అధికారులు వారి పరిధిలో మెరుగైన సేవలు అందించి నాణ్యతగా పరిష్కరించాలనీ, కోర్టు కేసులు, పరిష్కారానికి చేయడానికి వీలుకాని వాటిని అర్జీదారులకు అర్థమయ్యేలా తెలపాలని, అప్పుడే రెవెన్యూ క్లినిక్స్ కి వచ్చే ఫిర్యాదులు తగ్గుతాయన్నారు. పిజిఆర్ఎస్ మండల స్థాయిలో జరుగుతుంది.. అక్కడికి వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజల్లో నమ్మకం కలగాలన్నారు. మండల స్థాయిలో గ్రీవెన్స్ ఎలా తగ్గించాలి, ఎలా పరిష్కరించాలి అనే దానిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజల రెవెన్యూ అర్జీలను ఎంతో ప్రాధాన్యతగా పరిష్కరించాలని సూచించారు. మండల స్థాయి రెవెన్యూ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం కలిగేలా పనిచేయాలని, వచ్చే నాలుగు వారాల్లో మండల స్థాయి గ్రీవెన్స్ ని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు సలహాలు కలెక్టర్, జేసి దృష్టికి ఆర్డీఓలు, తహసీల్దార్లు తీసువచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ తహశీల్దార్లు, ఆర్డీఓలు క్షేత్ర స్థాయిలో అర్జీదారుల రెవెన్యూ సమస్యలపై బాధ్యతగా పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, పరిష్కారానికి సాధ్యం కానివి, కోర్టులో ఉన్న వాటిపై అర్జీదారులకు అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. వెబ్ ల్యాండ్ కరెక్షన్స్, ఆర్ఓఆర్ కేసులు, జాయింట్ ఎల్పిఎం, మ్యుటేషన్స్ తదితర అంశాలు వారి వారి పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. కోర్టు కేసులు చాలా వస్తున్నాయని, వాటికి సంబంధించి అర్జీదారులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని, వివరించి తెలియజేయాలన్నారు. మెరుగైన సేవలు క్షేత్ర స్థాయిలో అందిస్తే రెవెన్యూ అర్జీలు జిల్లా పీజీఆర్ఎస్ కి వచ్చేవి గణనీయంగా తగ్గుతాయని సూచించారు. వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ కి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని, ప్రతి వారం ఒక మండలంలో కరెక్షన్స్ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. రెవెన్యూ క్లినిక్స్ నందు ఎందుకు ఎక్కువ అర్జీలు రావడానికి కారణాలపై, వాటి పరిష్కార చర్యలకు సంబంధించిన సూచనలు, సలహాలపై కలెక్టర్ ఆర్డీఓలు, పలువురు తహసీల్దార్లతో చర్చించారు. ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై పట్టించుకోవడంలేదని, రహదారులు, ఇతర కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అధికారుల పనితీరు మరింత మెరుగుపరచాలన్నారు. వచ్చే సమావేశంలో ఆర్డీఓలు, తహసిల్దారులు వారి నియోజకవర్గ, మండల కేంద్రంలో పీజిఆర్ఎస్ కు హాజరుకావాలని, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ లు కలెక్టరేట్ లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్ లకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలనన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు వసంతబాబు, శ్రీనివాస్, ఎస్డీసి పద్మాలత, ఆయా మండలాల తహసీల్దార్లు, కలెక్టరేట్ సెక్షన్ ల సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, యుగేశ్వరిదేవి, పిజిఆర్ఎస్ డిటి జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాల విభజన సాకుతో చిన్న పత్రికలకు అన్యాయం చేయొద్దు

**దేవాదాయ శాఖ ప్రకటనలు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన ఇవ్వాలి - శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్‌కు 'చిన్న పత్రికల సంక్షేమ సంఘం' విన్నపం**



ప్రజా భూమి, ధర్మవరం

జిల్లాల విభజన సాకుతో చిన్న పత్రికలకు దేవాదాయ శాఖ నుంచి అందే ప్రకటనలను నిలిపివేయడం సరికాదని, దీనివల్ల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందలాది మంది ఎడిటర్ల మనుగడ ప్రశ్నార్థకమవుతోందని అనంతపురం చిన్న పత్రికల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఓబులంపల్లి రామక్రిష్ణ ఆవేదన వ్యక్తం చేసారు . సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లో నిర్వహించిన 'స్పందన' (గ్రీవెన్స్ డే) కార్యక్రమంలో సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఓబులంపల్లి రామక్రిష్ణ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా రామక్రిష్ణ మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం నుంచి వచ్చే సాధారణ ప్రకటనలు నిలిచిపోవడంతో చిన్న పత్రికల నిర్వహణ కత్తిమీద సాములా మారిందన్నారు. ఇలాంటి గడ్డు పరిస్థితుల్లో దేవాదాయ శాఖ ద్వారా వివిధ దేవాలయాల బ్రహ్మోత్సవాలు, ఉత్సవాలకు ఇచ్చే ప్రకటనలను కూడా నిలిపివేస్తే పత్రికలను మూసివేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కదిరి శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వంటి ప్రముఖ ఆలయాల ప్రకటనలు ఉమ్మడి జిల్లాలోని అన్ని చిన్న పత్రికలకు అందేవి. కానీ, ప్రస్తుతం అధికారులు కేవలం శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని పత్రికలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇది సరికాదని పేర్కొన్నారు. భౌగోళికంగా జిల్లాలు విడిపోయినప్పటికీ, భక్తులు మరియు పాఠకులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తరించి ఉన్నారని ఆయన గుర్తు చేశారు. "ఇదే ధోరణి కొనసాగితే అనంతపురం జిల్లా పరిధిలోని కసాపురం, గూగుడు, పంపానూరు, పెన్నహోబిలం, గవిమఠం వంటి పుణ్యక్షేత్రాల ప్రకటనలను శ్రీ సత్యసాయి జిల్లా పత్రికలు కోల్పోయే ప్రమాదం ఉంది" అని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కూడా ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన ప్రకటనలు ఇచ్చే వెసులుబాటు ఉందని, చిన్న పత్రికల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని దేవాదాయ శాఖ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ను కోరారు. చిన్న పత్రికల సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్, ఈ విషయంపై సానుకూలంగా స్పందించారని రామక్రిష్ణ తెలిపారు. తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి, చిన్న పత్రికల మనుగడకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు.

## ముదిగుబ్బ ఎంఆర్సీ కంప్యూటర్ ఆపరేటర్‌పై చర్యలు తీసుకోవాలి

### - మండల ఉపాధ్యాయుల డిమాండ్



ప్రజాభూమి, ముదిగుబ్బ:

ముదిగుబ్బ మండలంలోని ఎంఆర్సీ కార్యాలయంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ అభిదాబిపై తక్షణ చర్యలు తీసుకోవాలని మండల ఉపాధ్యాయ బృందం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం మండల విద్యాశాఖాధికారులు వెంకటాచలపతి, రమణప్పలను కలిసి ఉపాధ్యాయ సంఘాల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముదిగుబ్బ ప్రాథమిక పాఠశాలలో విధి నిర్వహణలో ఉన్న ఉపాధ్యాయుడు బాబాఫరెజ్ అహ్మద్ పై అభిదాబి దాడి చేసి గాయపరిచిందని ఆరోపించారు. విధి నిర్వహణలో ఉన్న ఉపాధ్యాయుడిపై దాడి చేయడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు విద్యాశాఖలోని ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. అభిదాబి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం, ఉపాధ్యాయులతో అమర్యాదగా మాట్లాడటం, అధికారులను బెదిరించడం వంటి చర్యలు తరచుగా జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ఇలాంటి ప్రవర్తన వల్ల ఎంఆర్సీ కార్యాలయంలో ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారుల ద్వారా పూర్తి స్థాయి విచారణ జరిపించి, అభిదాబిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంగీత, ఫకృద్దీన్, ఈశ్వరయ్య, నాగేంద్ర, సైపుల్ల, షబ్బీర్, రంగనాయకులు, కుళ్ళాయప్ప, కుమార్, వీరేంద్ర, చక్రపాణి, మదన్మోహన్, నారాయణస్వామి, మహమ్మద్ రఫీ, నాగరాజు, గౌడ్, మదన్, నరేష్, భాస్కర్ రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో, డ్రగ్స్ అవగాహనపై సైకిల్ యాత్ర

### -ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్, డి.ఎస్.పి.



ప్రజాభూమి, హిందూపురం టౌన్

యువతలో రోజురోజుకు పెరుగుతున్న మత్తు అలవాట్లపై చోటుచేసుకుని దుష్పరిణామాలను వివరిస్తూ సైకిల్ యాత్ర చేపట్టారు హిందూపురం పట్టణానికి చెందిన మంజునాథ్. ఈ మేరకు మంజునాథ్ చేపట్టిన హిందూపురంలో అమరావతి సైకిల్ యాత్రను సోమవారం చిన్న మార్కెట్ కూడలిలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, హిందూపురం డి.ఎస్.పి మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంజునాథ్ మాట్లాడుతూ, యువతకు ఫోక్సో చట్టం, డ్రగ్స్ పై అవగాహన కల్పించడం కోసం హిందూపురం నుండి అమరావతికి సైకిల్ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. అభం, శుభం తెలియని చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడడం, డ్రగ్స్ కు బానిసలు కావడం వల్ల చోటుచేసుకుని పరిణామాలు, అనారోగ్యంపై వివరిస్తూ సైకిల్ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. చేయు కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, డి.ఎస్.పి. మహేష్, పాల్గొన్నారు. అనంతరం డివిస్పీ మాట్లాడుతూ, సమాజానికి చేటుగా మారిన వ్యసనాల బారిన పడకుండా అవగాహన కల్పించేందుకు మంజునాథ్ సైకిల్ యాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు. సైకిల్ యాత్రతో యువతకు మంచి సందేశం ఇవ్వనున్నారని, యువత కూడా డ్రగ్స్ అలవాటు పడకుండా దూరంగా ఉండి తమ జీవితాన్ని ఆరోగ్యకరంగా గడపాలని అందరికీ తెలియజేశారు. ఇందులో భాగంగా మంజునాథ్ చేపట్టిన యాత్రకు తమ వంతు సహకారంగా ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు రూ 3 వేల సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ ప్రతినిదులు కళ్యాణ్ కుమార్, శ్రీధర్ గౌడ్, రంగారావు, లక్ష్మీ, స్వాతి, భువనేశ్వరి, మానహ హక్కుల పరిరక్షణ సభ్యులు దేవాంగం శంకరప్ప, ఆకారుల ఐక్యవేదిక ప్రతినిధి శివకుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిలాట్ క్రీడాకారిణులకు ఘన సన్మానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో పెంకాక్ సిలాట్ క్రీడలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిణులను స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, వీరయ్య, బాలాజీ అభినందించారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో సిలాట్ కోచ్‌లు, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిణులు రుచిత, కృశ్మిత, సానియా, గౌతమి, మదిహా భాను, జాహ్నవి, భావన శ్రీలు మర్యాదపూర్వకంగా కలువగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సురేంద్ర క్రీడాకారిణుల సాధన వెనుక సిలాట్ కోచ్‌ల కృషి అమోఘమని కొనియాడారు. శిక్షకుల శ్రమ ఫలితంగానే హిందూపురం నుంచి జాతీయ స్థాయికి ప్రతిభావంతులు వెలుగులోకి వస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి క్రీడా విజయాలు జిల్లాకు, రాష్ట్రానికి మరింత గుర్తింపు తీసుకువస్తాయని తెలిపారు. ఎమ్మెల్యే బాలకృష్ణ మార్గదర్శకత్వంలో హిందూపురం ప్రాంతంలో క్రీడలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని, భవిష్యత్తులో ఇలాంటి ప్రతిభావంతులైన క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, ఐటీడీపీ నాయకులు శ్రీనివాసు నాయుడు, సీనియర్ నాయకులు రామాంజనేయులు, అయూబ్, మురళి, పెంకాక్ సిలాట్ జిల్లా ఉపాధ్యక్షులు ఖాన్ బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, కోశాధికారి రియాజ్ భాష, కోచ్ ప్రవీణ్ కుమార్, ఎల్ఆర్జీహెచ్ఎం సుధ, కేజీబీవీ ఎస్ఓ మాధవి, పీఈటీ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల పాలిట వరం జాబ్ మేళా -సప్తగిరి కళాశాలలో ఏర్పాట్ల పరిశీలన

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో ఈ నెల 15వ తేదీన నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా నిరుద్యోగుల పాలిట వరంగా నిలుస్తుందని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీలు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని సప్తగిరి కళాశాలలో జాబ్ మేళా నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు ఉన్నాయా లేదా అన్న విషయాలను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ, నిరుద్యోగులకు అండగా ఉండాలన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వివిధ కంపెనీల ప్రతినిధులతో చర్చించి ప్రత్యేకంగా జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అర్హత కలిగిన నిరుద్యోగులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 90 కి పైగా కంపెనీలు 5 వేల మందికి పైగా ఉద్యోగ నియామకాలు జరుగుతాయని తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్ కుమార్, సప్తగిరి కళాశాల ఏవో గంగిరెడ్డి, ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, మంజునాథ, శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న వెబ్ ల్యాండ్ సమస్యలకు పరిష్కారం!...-- రైతులకు 1బి పత్రాల పంపిణీ!!...

## మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో 33 వెబ్ ల్యాండ్ 1దీ పత్రాలకు ఆమోదం- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు....

ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య



ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రెవెన్యూ వెబ్లాండ్ సమస్యలకు పరిష్కారం చూపుతూ.. మదనపల్లి సబ్ డివిజన్లో 33 వెబ్ ల్యాండ్ 1బి అడంగల్ పత్రాలకు జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. రెవెన్యూ వెబ్ల్యాండ్ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిరంతరం చర్యలు చేపడుతోందని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో గత అనేక సంవత్సరాలుగా సర్వే నంబర్ సవరణలు, సర్వే నంబర్ అడిషన్స్, అడంగల్ వివరాల సరిదిద్దడంపై పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ చూపిన ప్రత్యేక చొరవతో ఏళ్ల తరబడి పరిష్కారం కాని పలు రెవెన్యూ సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వెబ్ ల్యాండ్ సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి పరిష్కరించడంతో పాటు మదనపల్లి సబ్ కలెక్టర్ ఆమోదించిన 33 వెబ్ ల్యాండ్ 1దీ పత్రాలను అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆమోదం తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని కోర్ట్ హాల్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో 09 మంది రైతులకు వెబ్ ల్యాండ్ సమస్యలు పరిష్కరించి సంబంధిత 1దీ పత్రాలను జిల్లా కలెక్టర్ స్వయంగా రైతులకు అందజేశారు. మిగిలిన దరఖాస్తులపై త్వరితగతిన చర్యలు తీసుకుని పూర్తిస్థాయిలో పరిష్కారం కల్పిస్తామని పేర్కొన్నారు. మదనపల్లి మండలం కోళ్ళ బయలు, కొత్త వారి పల్లి, వేంపల్లి, సిటిఎం తదితర గ్రామాలకు చెందిన పలు రెవెన్యూ సమస్యలకు సంబంధించి 1బి పత్రాలను నేడు జిల్లా కలెక్టర్ స్వయంగా రైతులకు అందజేశారు. ఏళ్ల తరబడి పరిష్కారం కాని భూమి సమస్యలకు పరిష్కారం పొందిన పలువురి లబ్ధిదారుల స్పందన.....నాగరాజు, సిటిఎం గ్రామం, మదనపల్లి మండలం - 25 సంవత్సరాల నిరీక్షణ అనంతరం పరిష్కారం.... మదనపల్లి మండలం సిటిఎం గ్రామానికి చెందిన నాగరాజు గత 25 సంవత్సరాల పరిష్కారం కానీ తన భూ సమస్య ను త్వరగా పరిష్కరించినందుకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలోని జిల్లా పాలన యంత్రాంగానికి, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు. బాలాజీ వరప్రసాద్ కోళ్ల బైలు గ్రామం మదనపల్లి మండలం - 10 సంవత్సరాల నిరీక్షణ అనంతరం పరిష్కారం....మదనపల్లి మండలం కోళ్లబైలు గ్రామానికి చెందిన పి బాలాజీ వరప్రసాద్ నాయక్ 2016 ( 10 సంవత్సరాలు) నుండి పరిష్కారం కానీ తన భూమి స్వరూపం సవరణ సమస్యను త్వరితగెత్తిన పరిష్కరించినందుకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలోని జిల్లా పాలన యంత్రాంగానికి, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో వెబ్ ల్యాండ్‌కు సంబంధించి వచ్చిన 33 దరఖాస్తులను సంబంధిత రెవెన్యూ రికార్డులు, పాత దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించినట్లు తెలిపారు. ముఖ్యంగా గత తొమ్మిది నుంచి పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కారం అందించేందుకు జిల్లా రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకున్నదని తెలిపారు. భూమి రికార్డులు సరిగ్గా ఉండటం రైతులకు అత్యంత ముఖ్యమని, భూమి లావాదేవీలు, పంట రుణాలు మరియు ఇతర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడంలో వెబ్ ల్యాండ్ రికార్డులు కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. రెవెన్యూ రికార్డుల్లో ఉన్న లోపాలను సరిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడమే జిల్లా పరిపాలన ముఖ్య లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా రెవెన్యూ శాఖ అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత పవర్‌లిఫ్టింగ్‌లో బాబురావుకు రజత పతకం

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని శ్రీనివాస హైస్కూల్ లో ఫిజిక్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బాబురావు దక్షిణ భారత స్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో రజత పతకం సాధించారని ఆ పాఠశాల కరస్పాండెంట్ కేశవులు తెలిపారు. మార్చి 7, 8 తేదీల్లో బెంగళూరులో నిర్వహించిన సౌత్ ఇండియా ఈక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో 59 కిలోల బరువు విభాగంలో పాల్గొని ఈ విజయాన్ని అందుకున్నారు. పోటీల్లో బాబురావు స్క్వాట్‌లో 212.5 కిలోలు, బెంచ్ ప్రెస్‌లో 90 కిలోలు, డెడ్‌లిఫ్ట్‌లో 185 కిలోలు ఎత్తి మొత్తం 487.5 కిలోల బరువుతో ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. ఈ విభాగంలో కేరళకు చెందిన క్రీడాకారుడు ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ తన విజయానికి డాక్టర్ బాలగోవింద్ తివారి అందించిన ప్రోత్సాహం ఎంతో సహాయపడిందన్నారు. యువత ఆరోగ్యంపై దృష్టి పెట్టి వ్యాయామం చేయాలని సూచించారు. జిల్లాలోని పాఠశాలల్లో వెయిట్‌లిఫ్టింగ్, బాడీబిల్డింగ్, రెజ్లింగ్ వంటి క్రీడలకు ఫిట్‌నెస్ అకాడమీలు ఏర్పాటు చేస్తే విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు ఉంటాయని తెలిపారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ కేశవులు మాట్లాడుతూ బాబురావు సాధించిన విజయం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. సహచర ఉపాధ్యాయులు కూడా ఆయనను అభినందించారు.

# మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## రెడ్డప్ప గారి మాధవి రెడ్డి కడప ఎమ్మెల్యే

## రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి పోలిట్ బ్యూరో సభ్యులు తెదేపా

ప్రజాభూమి కడప



మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాదకద్రవ్యాలు నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కడప నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు రెడ్డప్ప మాధవి రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో మాదకద్రవ్యాలు నిర్మూలన కోసం చేపడుతున్న దండి మార్చ్ 2.0 పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వైబ్రంట్స్ ఆఫ్ కలాం సొసైటీ జిల్లా సమన్వయకర్త రాజశేఖర్ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన కడప పట్టణం నందు మాదకద్రవ్యాల నిర్మూలనకు ఆర్ట్స్ కాలేజీ నుండి మహావీర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు రాష్ట్రవ్యాప్తంగా వంద నియోజకవర్గాల్లో 100 మీటర్ల జాతీయ జెండాతో దండి మార్చి 2.0 నిర్వహిస్తున్నట్లు విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు విజనరీ నాయకులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశేషంగా విద్యార్థులు ప్రజాసంఘాలు సామాజిక కార్యకర్తలు తదితరులు అందరూ పాల్గొనాలని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ ఎస్వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల :




డాక్టర్ ఎస్.వి.వి. ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏ శ్రీ వైష్ణవి హై స్కూల్ నందు సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ప్రముఖ సర్జన్ ఎస్. కళ్యాణ చక్రవర్తి, డాక్టర్ మృదుల నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుండి పుట్టుకొచ్చిందని దీనిని ఐక్యరాజ్యసమితి 1980వ సంవత్సరంలో గుర్తించి నిర్వహించడం జరిగిందన్నారు. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు అసలు సృష్టి లేదు అన్నారు. ఇంట్లోనూ వృత్తిలోనూ రాజకీయాలలో ఒకప్పుడు వెనుకబాటు తనం ఉండేదని ఇప్పుడు అన్ని రంగాలలో మగవారికి సమానంగా ముందుకు వస్తున్నారని అభినందనీయమని తెలిపారు. అనంతరం ఎంపీడీవో మహబూబ్ బీ, అంగన్వాడి సూపర్వైజర్ చంద్రకళ, ఏ కస్తూర్బా స్కూల్ టీచర్ పద్మావతి, వైష్ణవి స్కూల్ ప్రిన్సిపాల్ కళ్యాణి, కరెస్పాండెంట్ రామకృష్ణ, టీచర్ ప్రసాద్ పాల్గొన్నారు.

# సమేరిటన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ

ప్రజాభూమి,సిద్ధవటం



మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీకి చెందిన 'మన ఊరి కోసం స్వచ్ఛంద సేవా సంస్థ' ఆధ్వర్యంలో కడప నగరానికి చెందిన 'సమేరిటన్ ఛారిటబుల్ ట్రస్ట్' వారి సహకారంతో మండలంలోని మాధవరం-1 పరిసర ప్రాంతాలలో అర్హులైన రెండు నిరుపేద కుటుంబాలకు ఒక నెల రోజులకు సరిపడా దాదాపు మూడు వేల రూపాయల విలువగల నిత్యావసర సరుకులను (బియ్యం, ఉప్పు, పప్పు, నూనె, కూరగాయలు) పంపిణీ చేశారు. ముందుగా యస్.కె.ఆర్ నగర్ గ్రామంలో వృద్ధాప్యంతో బాధపడుతున్న పుత్తా మాసయ్య కుటుంబానికి, మరొకరు జగనన్న కాలనీలో నివాస ముండే వాసి అరుణ అనే కుటుంబాలకు ఈ సహాయం అందించారు. సమేరిటన్ ఛైర్మన్ భరత్ కుమార్ మాట్లాడుతూ, వారి పరిస్థితిని చూసి చలించి దాతల సహకారంతో నిత్యావసర సరుకులు అందించామని తెలిపారు. అదేవిధంగా ఇంటర్ మట్నదటి సంవత్సరం చదువుతున్న మాసయ్య మనుమరాలు లక్ష్మి శైలజ కు ఆమె చదువుకునే పుస్తకాలకు, ఫీజులకు 2100 రూపాయలు నేరుగా కాలేజీకి కట్టేందుకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిరుపేదలకు సహాయం చేసిన సమేరిటన్ సంస్థకు ధన్యవాదాలు తెలుపుతూ, మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమేరిటన్ ట్రస్ట్ చైర్మన్ భరత్ కుమార్, 'మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ' చైర్మన్ అవ్వారు రవిశంకర్, విష్ణు, కానల ఈశ్వరయ్య, శ్యాంసుందర్, సామల చెంగయ్య, పుత్తా సుధీర్ రాయల్, జానపాటి సుబ్బరాయుడు, టి.పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కావూరి సాంబశివరావుకు శ్రద్ధాంజలి ఘటించిన

## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్. తులసి రెడ్డి

ప్రజా భూమి, కడప సిటీ :



మాజీ కేంద్ర మంత్రివర్యులు మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ కావూరి సాంబశివరావు మృతి పట్ల రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విచారం వ్యక్తం చేశారు. స్వర్గీయ సాంబశివరావు ప్రజా సమస్యలపై మంచి అవగాహన ఉన్న నాయకుడని, స్నేహశీలి అని తులసి రెడ్డి కొనియాడారు. మూడుసార్లు మచిలీపట్నం లోక్సభ సభ్యుడిగా, రెండుసార్లు ఏలూరు లోక్సభ సభ్యుడిగా ఎన్నికయ్యారన్నారు.స్వర్గీయ సాంబశివరావు పవిత్ర ఆత్మకు పరమేశ్వరుడు ప్రశాంతిని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు.

# వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం : బాల్ రెడ్డి

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణం వైయస్సార్ కాలనీలో సోమవారం అనుబంధ సంఘాల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైసీపీ పట్టణ అధ్యక్షుడు బాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ.. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు వైసిపి కాలనీలో అనుబంధ సంఘాల కమిటీ నాయకులతో సమావేశం నిర్వహించామన్నారు. ముఖ్యంగా వచ్చే స్థానిక ఎన్నికల్లో, 2029 ఎలక్షన్లో వైసిపి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ధర్మవరంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని ఎమ్మెల్యేగా, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందాం అన్నారు. కూటమి నాయకులు వైఎస్సార్సీపీని ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక తప్పుడు ఆరోపణలతో నాయకులపైన, పార్టీ సానుభూతిపరులపై కేసులు పెడుతున్నారన్నారు. తద్వారా పార్టీని బలహీనపర్చాలన్న వారి లక్ష్యం మాత్రం నెరవేర దన్నారు. తప్పుడు కేసులకు భయపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఆచరణ సాధ్యంకాని హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. సంక్షేమ పథకాలు అందించిన మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ప్రజల్లో సానుభూతి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డు పరిశీలికుడు రాయపాటి రామకృష్ణ, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.





# స్మశానంలో మేస్త్రి మృతి

ప్రజభూమి ప్రతినిధి, మైదుకూరు:



మండల పరిధిలోని వనిపెంట స్మశానంలో సెంట్రింగ్ పనులు చేస్తున్న మెస్త్రీ విష్ణు మృతి చెందాడు. మృతుడు స్థానిక గంజిగుంటకు చెందిన గారెల్ల విష్ణుగా గుర్తించారు. సోమవారం స్మశానంలో నిర్మించిన భవనం యొక్క సెంట్రింగ్ తీస్తుండగా నిచ్చెన కరెంటు వైర్లను తగులుకొని షాక్కు గురైనట్లు తెలిసింది. వెంటనే మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడంతో అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరణ చేసి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసుల ద్వారా తెలిసింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదు

## -పులివెందుల అర్బన్ సీఐ గా బాధ్యతలు చేపట్టిన శ్రీరామ్

ప్రజాభూమి,పులివెందుల



అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తి లేదని కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ శ్రీరామ్ అన్నారు సోమవారం ఆయన అర్బన్ పోలీస్ స్టేషన్లో సీఐ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎవరికైనా అన్యాయం జరిగితే పోలీస్ స్టేషన్లో తమకు ఫిర్యాదు చేయాలని వారికి న్యాయం చేస్తానని ఆయన అన్నారు.పట్టణ పరిధిలో మట్కా,జూదం, క్రికెట్ బెట్టింగ్ తదితర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై గట్టి నిఘా వుంచి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాజంపేటలో జనసేన సభ్యత్వ ప్రభంజనం

## 5000 మార్కు దాటడంతో ఘనంగా సంబరాలు



ప్రజాభూమి, రాజంపేట: జనసేన పార్టీని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలన్న అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, రాజంపేట నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక మహాయజ్ఞంలా కొనసాగుతోంది. రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ ఆధ్వర్యంలో తన జన సాధక్ ఐడి ద్వారా ఇప్పటికే 5000కు పైగా సభ్యత్వాలను నమోదు చేసి నియోజకవర్గం రికార్డు సృష్టించింది. ఈ విజయం సందర్భంగా రాజంపేటలోని భువనగిరి పల్లెలో గ్రామస్థాయిలో కష్టపడి పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న జనసాధకులు, జనసైనికులు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో అతికారి కృష్ణ స్వయంగా పాల్గొని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. జనసైనికులు కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఇంటింటికీ తిరిగి పార్టీ సిద్ధాంతాలను వివరిస్తూ సభ్యత్వాలు నమోదు చేస్తున్న సాధకులను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల మేధాశక్తికి విజ్ఞాన ప్రదర్శనలు దోహదం

## -రిటైర్డ్ ఎంఈఓ శంకరయ్య



ప్రజాభూమి,సిద్ధవటం: విద్యార్థులలో జ్ఞాపకశక్తిని, నైపుణ్యాన్ని పెంపొందించడానికి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు ఎంతో అవసరమని రిటైర్డ్ ఎంఈఓ శంకరయ్య పేర్కొన్నారు. సోమవారం దిగువపేటలోని శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫేర్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల కోసం ఏటా ఇలాంటి ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్న కరస్పాండెంట్ వినోద్ సేవలను కొనియాడారు. అనంతరం రిటైర్డ్ ప్రిన్సిపాల్ బండారు రాజగోపాలయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రదర్శించిన జల చక్రం, వర్షపు నీటి సంరక్షణ, ఉచిత విద్యుత్ వంటి నమూనాలు వారి సృజనాత్మకతకు అద్దం పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ పాలెం నారాయణ, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిఐ శ్రీ రామ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన హ్యూమన్ రైట్స్ సభ్యులు ముని యాదవ్, ముని వర్ధన్

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల అర్బన్ సీఐ గా బాధ్యతలు చేపట్టిన శ్రీరామ్ ని తన కార్యాలయంలో సోమవారం హ్యూమన్ రైట్స్ ఫర్ జస్టిస్, కడప జిల్లా వైస్ ప్రెసిడెంట్ ముని యాదవ్, పులివెందుల టౌన్ ప్రెసిడెంట్ మునివర్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం దుశాల్వాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది

## రాజంపేటలో ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజాభూమి, రాజంపేట: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని రాజంపేట




జనసేన పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి క్రిష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని, తెలుగుదేశం పార్టీ పార్లమెంటు మహిళా ఉపాధ్యక్షురాలు దాసరిరాజు వాణి మరియు ప్రముఖ టీవీ యాంకర్ గుత్తా శ్రీలతలను ప్రత్యేకంగా గౌరవించారు. వారికి శాలువాలు కప్పి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అతికారి క్రిష్ణ మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని, ప్రతి మహిళా శక్తి స్వరూపిణి అని కొనియాడారు. మహిళలకు సరైన గౌరవం, అవకాశాలు కల్పించినప్పుడే దేశం పురోగమిస్తుందని పేర్కొన్నారు. ఆడబిడ్డల రక్షణ మరియు వారి సాధికారత కోసం జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత యస్.వి రమణ, సింగిల్ విండో అధ్యక్షుడు మాడా జయక్రిష్ణ, చిన్న వెంకటయ్య, అవ్వారు రవిశంకర్, కొరముట్ల హరి, గురివిగారి వాసు, జనసేన పార్టీ సిద్దవటం మండల నాయకుడు బాబీ, అబ్బిగారి గోపాల్, గంగయ్య, విజయ్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

మంగళవారం 10 మార్చి 2025

# అమరలో అంగరంగ వైభవంగా నిర్వహించిన మహిళా దినోత్సవం




ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

అమర హాస్పిటల్ ఐదవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అమర హాస్పిటల్ అధినేత. గౌరీ నేనిదంపతులు. కరకంబాడి సమీపంలో ఉన్న, అమర హాస్పిటల్ 5వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆడిటోరియం నందు హాస్పిటల్ చైర్మన్ డా. ప్రసాద్ గౌరినేని, మేనేజింగ్ డైరెక్టర్ డా. రమా దేవి గౌరినేని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ చైర్మన్ డా. ప్రసాద్ గౌరినేని, మేనేజింగ్ డైరెక్టర్ డా. రమాదేవి గౌరినేని మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. మహిళల ఆరోగ్య సమస్యలకు ప్రత్యేక వైద్య సేవలను అందిస్తూ అమర హాస్పిటల్ ముందంజలో ఉందన్నారు.గత ఐదు సంవత్సరాలుగా తిరుపతి మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన, ఆధునిక వైద్య సేవలను అందిస్తూ అమర హాస్పిటల్ ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని తెలిపారు. మెదడు సంబంధిత వ్యాధులకు చికిత్స అందించేందుకు పుర్రెను తెరవకుండా ఇంట్రావాస్కులర్ విధానంలో నరాల మార్గం ద్వారా చికిత్స అందించే న్యూరో సర్జన్ సేవలను అమర హాస్పిటల్‌లో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రమాదాలు లేదా తీవ్రమైన అనారోగ్య పరిస్థితుల తర్వాత రోగులు త్వరగా కోలుకునేందుకు ప్రత్యేకంగా రీహాబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కేంద్రం ద్వారా ఫిజియోథెరపీ, న్యూరో రీహాబిలిటేషన్, పునరావాస చికిత్సలు అందించి రోగుల ఆరోగ్య పునరుద్ధరణకు తోడ్పడుతున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా అత్యాధునిక వైద్య సదుపాయాలను మరింత విస్తరించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు అమర హాస్పిటల్ కట్టుబడి ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు,రవికుమార్ రెడ్డి, లోకేష్ రెడ్డి, వరుణ్, వాసుదేవ రెడ్డి, ముని కృష్ణ, విజయేంద్ర రెడ్డి,బేబీ షాలిని, అశోక్ రెడ్డి,వెంకట శివ కృష్ణ,టమారేష్ కొలె, సిబ్బంది (సీ,ఈ,ఓ)భాగ్యలక్ష్మి , (సి ,బి ఓ,) వేణుగోపాల్ మునినాథం, హేమ కుమార్ పలువురు ప్రముఖులు,మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కేక్ కట్ చేసి వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు.

## అంబేద్కర్ ఆశయాలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోటీల్లో విజయం సాధించిన వీర మహిళ




ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి.

చంద్రగిరి నియోజకవర్గం తొండవాడ గ్రామానికి చెందిన శ్రీమతి సుభాషిణి . (ఆశ వర్కర్ తొండవాడ) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏ.పి.ఎన్.జి.జి.ఓ /ఏ.వి.జె.ఏ.సి అసోషియేషన్ తిరుపతి వారు నిర్వహించిన ఆటల పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని 100 మీటర్స్ రన్నింగ్ లో మొదటి స్థానం మరియు కబడ్డీ లో మొదటి స్థానం మరియు షాట్ పుట్ లో రెండవ స్థానం గా నిలిచి బహుమతి పొందారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే ఏమైనా సాధించగలరు అని సంకల్పంతో కృషి చేస్తే విజయం వారి సొంతం అవుతుంది అన్నారు అదే విధంగా మాదిగ బిడ్డనైన తను అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి ఉంటానని ఈ విజయాలని ఆయనకు అంకితం చేస్తున్నాను అని చెప్పారు,ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ తొండవాడ గ్రామ కమిటీ అధ్యక్షులు నాగేంద్ర నారిపాగు మరియు జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా "తేజోవతి" కి ఘన సత్కారం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

దేశాభివృద్ధిలో స్త్రీ శక్తీ అభినందనిమని. మహిళ దినోత్సవం సందర్భంగా "తేజోవతిని, గౌరవించి,ఘనంగా సన్మానించిన మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, వన్నెకుల జిల్లా ఉపాధ్యక్షులు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ,వన్నెకుల క్షత్రియ అభివృద్ధి కమిటీ రాష్ట్ర డైరెక్టరు, బీజేపీ నాయకురాలు శ్రీమతి జీపాలెం తేజోవతిని ఘనంగా





సన్మానించినా పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సభ ప్రాంగణంలో శ్రీకాళహస్తీశ్వరా స్వామీవారి దేవస్థాన శేషవస్త్రం తో ,సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ "కుటుంబానికి ఆధారం, సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్న మహిళల శక్తీ, సహనం, ప్రేమ, మహిళల త్యాగం" అపూర్వమైనది. ఓర్పులో, నేర్పులో, తనకు తానే సాటిగా నిలిచే,స్త్రీ శక్తీ,భూదేవికి ఉన్నంత సహనం. రుద్రమదేవిఅంత పరాక్రమం, సీతాదేవి అంత సౌశీల్యం, ఉన్న నేటి మేటి మహిళాలోకానికి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు పేరుపేరునా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా మహిళాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. తేజవతి తనదైన శైలిలో, చేస్తున్న అనేక సమాజ సేవా కార్యక్రమాలు,చేస్తూమహిళా లోకానికి ఆదర్శప్రాయమని, నిలిచిందన్నారు,ఆమె చేస్తున్నఉచిత వైద్యశిబిరం , పారిశుధ్య కార్మికులను గుర్తించి గౌరవించడం,లాంటి అనే కార్యక్రమాలను నిర్వహిస్తూ, మహిళ శక్తి ఎందులోనూ తక్కువకాదంటూ ముందుకెళ్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో జీపాలెం తేజోవతి, చిన్నా రెడ్డి, మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, మునికృష్ణా రెడ్డి, చెంబేడు జయశంకర్ రెడ్డి, పరుకూరు మునిబాబు, పైమాల గెరటరెడ్డి, కారూరు జనార్ధన్ రెడ్డి, కరుణకర్ రెడ్డి, కంద్రిగ యాతీంద్ర రెడ్డి, రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెవెన్ హిల్స్ ఫార్మసీకళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రాంగణంలో సోమవారం నాడు కెరీర్ గైడెన్స్, ప్లేస్మెంట్ మరియు ట్రైనింగ్ సెల్ ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీస్ లిమిటెడ్






సంస్థ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించింది. ఈ నిమామక ప్రక్రియలో బి. ఫార్మసి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా మొత్తం 11 మంది విద్యార్థులు ఆపొలో ఫార్మసీస్ సంస్థలో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ యిం . నిరంజన్ బాబు. తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపకులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు తమ వృత్తి జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అపోలో ఫార్మసిస్ సంస్థ తరుపున వాసు, ప్రతాప్ నాయిక్, కిరట్, తేజశ్రీ పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయం విస్తరణకు బిఆర్సి యాజమాన్యులకు శిక్షణ



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ కార్యక్రమంలో భాగంగా రాయలసీమ రీజియన్‌కు చెందిన ఎనిమిది జిల్లాల బిఆర్సి (బయో ఇన్పుట్స్ రిసోర్స్ సెంటర్) యాజమాన్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం తిరుపతి జిల్లా డీఆర్‌డీఏ కార్యాలయంలో కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా డిపిఎం షణ్ముగం పర్యవేక్షణలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.శిక్షణలో భాగంగా నాలుగో రోజు ఆదివారం



తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ రైతు అయ్యప్ప నాయుడు క్షేత్రాన్ని 88 మంది బిఆర్సి యాజమాన్యులు సందర్శించారు. అక్కడ ఘనజీవామృతం, జీవామృతం, బ్రహ్మాస్త్రం, అగ్నియస్త్రం, దశపర్ణి కషాయాలు, పంచగవ్య వంటి బయో ఇన్పుట్స్ తయారీ విధానాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అలాగే పలు రకాల విత్తనాల నాటడం, నారు తయారీ విధానాలను పరిశీలించారు.మధ్యాహ్నం గ్రామంలోని మహిళా సంఘ సభ్యులతో ప్రకృతి వ్యవసాయంపై బిఆర్సి యాజమాన్యులు ముఖాముఖి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అడిషనల్ డిపిఎం పట్టాభిరెడ్డి మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో బయో ఇన్పుట్స్ తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామ స్థాయిలో విస్తరించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళలు పెరటి తోటల ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఈడీపీ లికిత, వైఈఎల్ నాగేంద్ర, రవికుమార్ సైదవల్లి, ఎంఫీఎంఎంలు రామకృష్ణారెడ్డి, శివరామయ్య, బిఆర్సి యాజమాన్యులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న ఇంటి పట్టాదారులైన రేణిగుంట నిరుపేదలు 4,500 మందికి న్యాయం చేయాలి!




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

జిల్లా కలెక్టరేట్ ' గ్రీవెన్స్ సెల్ ' లో సిపిఎం పార్టీ నేత కొండ్రెడ్డి హరినాథ్ ఫిర్యాదు. పేదవాడి సొంత ఇంటి కల, సాధనకై సిపిఎం పార్టీ పోరుబాట. తిరుపతి జిల్లా రేణిగుంట మండలంలోని ఇంటి స్థలం లేని అర్హులైన నిరుపేదలందరికీ ఈ నెల 19వ తేదీ ఉగాది పండుగ కానుకగా 3 సెంట్లు స్థలంబి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సోమవారం "గ్రీవెన్స్ డే సందర్భంగా డిప్యూటీ కలెక్టర్" ను రేణిగుంట సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్ కలిసి సిపిఎం పార్టీ ద్వారా "వినతి పత్రం" సమర్పించారు. గత ప్రభుత్వంలో రేణిగుంట పట్టణ పేదలకు సుమారు 4,500 మందికి "జగనన్న ఇంటి పట్టాలు"ఏర్పేడు మండలం పాగలి గ్రామం వద్ద కేటాయించిన స్థలాలు ఇప్పటివరకు రేణిగుంట మండల రెవెన్యూ అధికారులు పేదల సమస్యను పరిష్కరించ లేదని తక్షణమే రేణిగుంట పేదలకు ఇచ్చిన జగనన్న పట్టాలకు ఇంటి జాగా చూపించి న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా వివేకానంద కాలనీ, చెంగారెడ్డిపల్లి, సిబిఐడి కాలనీ, కుర్రకాలువ అంబేద్కర్ కాలనీ, పద్మా నగర్ వంటి ప్రాంతాల్లో నిరుపేదలు "రేకుల ఇండ్ల నిర్మాణం" చేపట్టిన ఇండ్లను ఈ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఒత్తిడితో మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో జెసిబి యంత్రాలు పెట్టి ఇల్లు కూల్చివేశారు. కాబట్టి ఇండ్లు కోల్పోయిన దళితబి గిరిజనబి బీసీ కులాల నిరుపేదలు ప్రతి ఒక్కరికి 3 సెంట్లు ఇంటి జాగా కేటాయించాలని జిల్లా డిప్యూటీ కలెక్టర్ ను రేణిగుంట సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్ డిమాండ్ చేశారు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన విధంగా ఈ ఉగాది పండగ నాటికి రేణిగుంట పేదలకు న్యాయం చేయకపోతే ప్రజలను ఐక్యపరిచి "పేదవాడి సొంత ఇంటి కల సాధనకై నిరాహార దీక్షలు" చేపడతామన్నారు. రేణిగుంట పత్రిక మరియు మీడియా ప్రకటన ద్వారా తెలిపారు.

# బాల కార్మికుల నివారణకు చర్యలు ఏంటి -- లోక్‌సభలో ఎంపీ గురుమూర్తి ప్రశ్న



ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి

దేశంలో బాల కార్మికుల నివారణ, అసంఘటిత రంగం, కుటుంబ ఆధారిత చిన్నతరహా పరిశ్రమల్లో పిల్లలను ఉపయోగిస్తున్న అంశాలపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి లోక్‌సభలో ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కర్లందాజే సమాధానం ఇచ్చారు. బాల కార్మికుల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం బాల కార్మికుల నిషేధం, నియంత్రణ చట్టం 1986 ను అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ చట్టం ప్రకారం 14 సంవత్సరాల లోపు పిల్లలను ఏ విధమైన పనుల్లోనూ నియమించడం పూర్తిగా నిషేధించబడిందని పేర్కొన్నారు. అలాగే 14 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న బాల, బాలికలను ప్రమాదకరమైన పనుల్లో పనిచేయించడం కూడా చట్టం నిషేధించిందని వివరించారు. అయితే పిల్లలు పాఠశాల సమయం తరువాత లేదా సెలవుల సమయంలో మాత్రమే ప్రమాదకరం కాని కుటుంబ ఆధారిత పనుల్లో సహాయం చేయడానికి అనుమతి ఉందని మంత్రి పేర్కొన్నారు. 2016లో ఈ చట్టంలో మార్పులు చేసి "పిల్లలు" అనే పదానికి నిర్వచనాన్ని ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009లో పేర్కొన్న విదంగా తప్పనిసరి విద్యా వయస్సుకు అనుగుణంగా మార్చినట్లు తెలిపారు. చట్టం అమలును మరింత బలోపేతం చేయడానికి జిల్లా స్థాయిలో జిల్లా సమన్వయ అధికారి, ప్రత్యేక కార్యాచరణ బృందాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. బాల కార్మికుల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి వాటిపై చర్యలు తీసుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక ఆన్‌లైన్ వేదికను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ వేదిక ద్వారా బాల కార్మికులకు సంబంధించిన ఫిర్యాదులను నమోదు చేసి, వాటి పరిష్కారాన్ని పర్యవేక్షించే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎంపీ వ్యాఖ్య: ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులు, భవిష్యత్ భారత నవనిర్మాణ సారదులు విద్యాభ్యాసం చేయాల్సిన వయసులో వారి ఆశలను, హక్కులను చిదిమేయడం నేరమని అన్నారు. ప్రతి పిల్లవాడికి విద్య పొందే హక్కు ఉందని, చిన్న వయస్సులోనే పనుల్లోకి వెళ్లే పరిస్థితులు రాకుండా ప్రభుత్వం, సమాజం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. బాల కార్మికుల వినియోగాన్ని నివారించడానికి కఠినమైన చట్టాలను అమలు చేయాలనని ఆయన కోరారు.

## రాడిసన్ బ్లూ రిసార్ట్స్ నందు ఘనంగా సన్నారెడ్డి దయాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**మహాబలిపురం బీచ్ రిసార్ట్స్ లో సన్నా దయాకర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు కోలా ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు**



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పీ.వీ.ఎన్. మాధవ్ సమక్షంలో, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నేతృత్వంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మహాబలిపురం బీచ్ దగ్గర గల "రాడిసన్ బ్లూ రిసార్ట్స్" నందు ఘనంగా నిర్వహించారు. ఈ రోజు దయాకర్ రెడ్డి 46 వ పుట్టినరోజు సందర్భంగా అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ , ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాయలసీమ జోన్ ఇంచార్జి నాగోతు రమేష్ నాయుడులు కలిసి శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించి కేక్ కటింగ్ చేసిన అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ... దయాకర్ రెడ్డి పార్టీ కోసం అలుపెరుగని పోరాట యోధుడుగా



పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియా డారు. అనంతరం పలువురు నేతలు దయాకర్ రెడ్డి కీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ , ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, సీనియర్ నాయకులు కోలా గోవర్ధన్, వినోద్ బాలాజీ, మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సేవా ప్రతిభలకు గుర్తింపు- ప్రగతి సంస్థ సిబ్బంది, బాలల సంఘం విద్యార్థులకు మహిళా దినోత్సవం సందర్భంగా అవార్డులు :




ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలాల్లో గత 15 సంవత్సరాలుగా బాలల హక్కుల కోసం ప్రగతి సంస్థ పనిచేస్తోంది. బడి బయట పిల్లలను, బాలకార్మికులని బడిలో చేర్పించడం, బాల్య వివాహాలను నిర్మూలించడం, బాలల సంఘాలు, కిషోర బాలికల సంఘాల ద్వారా పిల్లలకు అనేక రకాలైన అవగాహన కార్యక్రమాలు చేపట్టడం,పాఠశాలలు, అంగన్వాడీ మౌలిక వసతులను మెరుగు పరచడం, స్టెమ్ ల్యాబ్ ఏర్పాటు చేయడం, గ్రామీణ ప్రాంతాలలో సమస్యల పరిష్కారం కోసం అడ్వకసిలు చేయడం ద్వారా గత 15 సం. లు నుండి ప్రగతి సంస్థ పనిచేస్తున్న గ్రామాల్లో అభివృద్ధి దిశగా ప్రయాణం సాగుతోంది. ప్రగతి సంస్థలో రేణిగుంట మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి, ఏర్పేడు మండల కో ఆర్డినేటర్ శిరీష దశాబ్ద కాలంగా ఈ సేవలు చేస్తున్నందుకు గాను -(చైల్డ్ రైట్స్ అండ్ యు ) బెంగళూరు వారు గుర్తించి మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో జరిగిన వేడుకలో వీరికి అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఇదే సందర్భంగా ప్రగతి పని చేస్తున్న గ్రామాల నుంచి సైన్స్ విభాగంలో డిగ్రీ చదువుతూ గ్రామంలో ఆదర్శవంతంగా ఉన్నా బాలల సంఘాల సభ్యులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన మేకల గంగోత్రి, చైతన్యపురం మరియు తోటి సౌమ్య అంజిమేడు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్ర స్థాయిలో తమ సిబ్బందికి, పిల్లలకు అవార్డులు రావడంపై ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ హర్షం వ్యక్తం చేశారు.




# ఈ నెల 11న త్రాగునీటి సరఫరాకు అంతరాయం

**- కమిషనర్ ఎన్. మౌర్య**



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

నగరంలో తెలుగుగంగ నీటి సరఫరా పైప్ లైన్ మరమ్మతులు చేయనున్న కారణంగా ఈ నెల 11 వ తేదీ త్రాగునీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరానికి నీటి సరఫరా చేయు తెలుగు గంగ హెడ్ వాటర్ వర్క్స్ మెయింటెనెన్సు చేయుటలో భాగంగా లీలా మహల్ పంపింగ్ స్టేషన్ నుండి పళణి ఈ.యల్.యస్.ఆర్ వరకు ఉన్న 600 యం.యం. డయా పంపింగ్ మెయిన్ పైపు లైను, లీలా మహల్ రోడ్డులోని సి. యస్ సినిమాస్ (ఓల్డ్ దేవేంద్ర థియేటర్) దగ్గర డ్యామేజీ అయి త్రాగునీరు వృథాగా పోతున్నదని గుర్తించామని తెలిపారు. ఈ డ్యామేజ్ అయిన పైపులైన్లు మార్పించుటకు, మరియు మరమ్మతులు పనిని చేపట్టుచున్నందున తిరుపతి నగర ప్రజలకు మార్చి 11 వ తేదీ త్రాగునీటి సరఫరాకు అంతరాయం కలుగనుందని తెలిపారు. ఈ మరమ్మత్తుల వలన రాయల్ నగర్ , గోపాలరాజ్ కాలనీ,భైరాగి పట్టెడ, హాథిరంజి కాలనీ, యస్.బి.ఐ కాలనీ, భగత్ సింగ్ కాలనీ, యస్,టి.వి నగర్, కేసవాయన గుంట, రాఘవేంద్ర నగర్, పల్లివీది, బలిజవీది, పూలవీది, మర్రిమాను వీధి, చిన్నకాపు వీధి, బండ్లవీది, సున్నపువీది, జి, యస్, మాడ వీధుల కు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. ఈ మరమ్మతులకు ప్రజలు సహకరించాలని కమిషనర్ ఎన్.మౌర్య ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రజలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను గడువులోపు పరిష్కరించడం పై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు :

పిజిఆర్ ఎస్ లో ప్రజల నుండి అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. అర్జీదారుల ఇచ్చిన వినతులపై నిర్దేశించిన గడువు లోపుగా వారు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని కార్యక్రమం లో భాగంగా ప్రజల నుంచి వినతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ మోహన్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలని అయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. గడువు ముగిసేలోగా అర్జీలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. ఈరోజు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో నందు ప్రజల నుంచి 96 వినతలు స్వీకరించారు

మొత్తం : 96 – రెవిన్యూ మరియు సర్వే శాఖ 59, పంచాయతీ రాజ్ 2, పోలీస్ 6, డీఈవో 2, డిఆర్డిఏ 15, సివిల్ సప్లై 2, విద్యుత్ శాఖ 2, అనిమల్ హస్బంద్రీ 2, డ్వామా 2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 2, ఏపీ ఎస్ ఆర్ టీ సి 2, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, ఆర్డీ ఓ, డిప్యూటీ కలెక్టర్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో మండలం స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

ఏ ప్రభుత్వ అధికారిని నా సొంత పనులకు ఏనాడు ఉపయోగించుకోలేదు . అవినీతి చేయమని నేను ప్రోత్సహించను.. అలాంటి అధికారులను నేను వదలను : ఎమ్మెల్యే . చంద్రగిరి నియోజకవర్గంలో నుండి అత్యధిక పంచాయతీలు జాతీయస్థాయి పురస్కారాలు అందుకునే విధంగా అధికారులు పనిచేయండి : ఎమ్మెల్యే .





నిబంధనలకు విరుద్ధంగా పనిచేయకండి... వివాదాలకు దూరంగా ఉండండి... తప్పులు చేయకండి... ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా పని చేయండి.



కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలో రూరల్ మండలంలో జరిగిన ,జరుగుతున్న అభివృద్ధి పనులు పై అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే .

తిరుపతి రూరల్ మండలంలో ప్రభుత్వభూముల అన్యాక్రాంతంపై తక్షణం స్పందించి అక్రమ కట్టడాలను తక్షణమే తొలగించాలి. ముఖ్యంగా తుమ్మలగుంటలో అభివృద్ధి జరగనీయడం లేదు... స్టేడియం, జిమ్ లీజుకు తీసుకున్న గుర్తేదారులు పన్నులు చెల్లించడం లేదు : ఎమ్మెల్యే. తుమ్మలగుంట పంచాయతీలో గుత్తేదారులు కట్టాల్సిన విద్యుత్ బకాయిలు ..... పంచాయతీ నిధులతో కట్టడం విడ్డూరంగా ఉంది : ఎమ్మెల్యే . తుమ్మలగుంట పంచాయతీలో కొన్ని సంవత్సరాలుగా ఇల్లు కట్టుకొని ఉన్న పేదలకు మీటర్లు ఇవ్వకుండా వైసిపి నాయకులు అడ్డుపడుతున్నారు...వారికి మీటర్లు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటాను. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పంచాయతీలలో త్రాగునీటి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే . ఉపాధి హామీ పనులలో ఇంకా దొంగ మస్టర్లు రాస్తున్న సిబ్బంది పద్ధతి మార్చుకోండి. పంచాయతీలలో అభివృద్ధి నాకు ముఖ్యం .... ఇంటి పన్నులు విధిగా వసూలు చేయండి... ఆ నిధులు జాగ్రత్తగా ఖర్చు చేయండి. ప్రభుత్వ భూములను ప్రజా అవసరాలకు మాత్రమే వినియోగిద్దాం.

## ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 40 వినతులు-కమిషనర్ ఎన్. మౌర్య



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.




నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 40 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 28 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 12 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్ ఎస్.కె.బాబు, ఆంజనేయులు కమిషనర్ ను కోరారు. స్థానిక నాల్గవ వార్డులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, బలిజ వీధిలో ప్రమాధకరంగా ఉన్న చెట్టును తొలగించాలని, సింగాల గుంటలోని అమ్మవారి ఆలయం వద్ద గుంతలు పూడ్చాలని, మరుగుదొడ్ల నీరు రోడ్డు పైకి రాకుండా చూడాలని, సుందరయ్య నగర్ నందు యూడీస్ సరిగా లేనందున త్రాగునీరు కలుషితం అవుతోంది పరిష్కరించాలని, బీమాస్ హోటల్ వద్ద చెత్త కుప్పల వలన మురుగునీరు రోడ్లపైకి వస్తోంది పరిష్కరించాలని, అనంత వీధిలో అనుమతులు లేని నిర్మాణాలు ఆపాలని, యమహా షోరూం వద్ద చెత్త కుప్పలు తొలగించాలని, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పరిష్కరించాలని, శ్రీనివాసం వద్ద తొలగించిన తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకునేందుకు స్థలం చూపాలని, పెద్ద కాపు లేఔట్ కు వెళ్లేలా గరుడ వారధి వద్ద మార్గం ఏర్పాటు చేయాలని, మునిసిపల్ పార్కు వెనుక భాగంలో ఆక్రమణలు తొలగించాలని, పెళ్లి కోసం వేసిన పందిరి వ్యర్థాలు తొలగించాలని, చేపల మార్కెట్ వద్ద యూడీస్ మరమ్మతులు చేయాలని కోరారు.ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీరు శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 358 అర్జీలు

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి
తిరుపతి కలెక్టరేట్.


ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీ దారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివ శంకర్ నాయక్, రోజ్మాండ్ లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.




శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ-217, పంచాయతీరాజ్-24, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-12, గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ -34, హోమ్ -17, సర్వే శాఖ-10, డిసేబుల్ వెల్ఫేర్ -1, స్కూల్ ఎడ్యుకేషన్ -4, కోపరేటివ్ అండ్ కోఆపరేషన్ సొసైటీస్ -1, ఎస్ వి ఆర్ ఆర్ జి జి హెచ్ -3, వాటర్ రిసోర్సెస్-1, ఎండోమెంట్- 1, ఏపీఎంఐపి -1, ఏపీ ఎస్పీడీసీఎల్ -4, ఫ్యామిలీ వెల్ఫేర్ -1, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ -2, సెకండరీ హెల్త్ -1, తుడా -1, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ -2, సివిల్ సప్లైస్ -8, ఫుడ్ సేఫ్టీ -1, రూరల్ డెవలప్మెంట్ -1, సమగ్ర శిక్ష అభియాన్ -1, మైన్స్ అండ్ జియాలజీ -1, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ -1, ఎల్ డి ఎం -1, ఏపీఐఐసీ -1, టీటీడీ -1, రూరల్ వాటర్ సప్లై ఇంజనీరింగ్ -3, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -1, వెరసి మొత్తం 358 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## చంద్రగిరిలో కైలాసధామం నిర్మాణ పనుల పరిశీలన

ప్రజా భూమి ప్రతినిధి
తిరుపతి.



చంద్రగిరి పట్టణంలో నిర్మాణంలో ఉన్న కైలాసధామం అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కైలాసధామంలో నిర్మిస్తున్న శివుడు విగ్రహం, పరిపాలన భవనం పనులను పరిశీలించి పనుల పురోగతిపై కమిటీ సభ్యులు, కాంట్రాక్టర్తో చర్చించారు. ఈ అభివృద్ధి పనులను నాలుగు నెలల్లో పూర్తి చేయాలని సూచించారు.కైలాసధామం అభివృద్ధికి దాతలు విరాళాలు ప్రకటించారు. చంద్రగిరి మండలం పిచ్చినాయుడు పల్లి గ్రామానికి చెందిన సూరినేని సుబ్రహ్మణ్యం నాయుడు కుమారులు సూరినేని సురేష్, సూరినేని రమేష్ కలిసి 1,27,400 రూపాయలు విరాళంగా ప్రకటించారు. అలాగే అగ్రహారం పంచాయతీకి చెందిన టిడిపి నాయకుడు జగన్మోహన్ నాయుడు 3 లక్షల రూపాయలు విరాళంగా ప్రకటించారు. విరాళాలు ప్రకటించిన దాతలకు ధన్యవాదాలు తెలుపుతూ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కైలాసధామం కమిటీ సభ్యులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గానిక్ పద్ధతిలో మహిళా రైతు వ్యవసాయం

ప్రజా భూమి ప్రతినిధి..
శ్రీకాళహస్తి రూరల్



శ్రీకాళహస్తి మండలం లోని వేడాం గ్రామానికి చెందిన పుష్ప అనే మహిళ ఆర్గానిక్ విధానంలో కూరగాయలను పండిస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ తోటి మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నది. మహిళా దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ పంటకు రసాయన ఎరువులు వాడటం వల్ల అనేక రకమైన వ్యాధులు వచ్చి మన ఆరోగ్యాన్ని పాడు చేస్తున్నాయి. ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేయడం వల్ల ఆరోగ్యం తో పాటు ఆదాయం కూడా వస్తుంది. తనకు నేచురల్ ఫామింగ్ ద్వారా నెలకు రూ: 20 వేలు ఆదాయం వస్తుంది. 15 రోజులు కి ఒకసారి ద్రవ జీవార్పతం పంటకు పిచికారి చేస్తాము. పంటకు పురుగు పట్టినప్పుడు పుల్లటి మజ్జిగ, ఎన్ ఎస్ కే ద్రావణం వాడతాము. ఈ ద్రావణాన్ని 200 లీటర్ల నీళ్లల్లో బెల్లం, శనగపిండి, ఆవు పేడ, ఆవు మూత్రం తో తయారుచేసి 4 రోజులు నిల్వ ఉంచి 5 వ రోజు పిచికారి చేస్తాము. ప్రతి ఒక్కరూ రసాయన ఎరువులను వీడి ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేస్తే ఆరోగ్యంతో పాటు ఆదాయం కూడా ఉంటుందని తెలిపారు.

## త్రిభాస సమాచార సాంకేతిక పదకోశం.....

### నిపుణుల సలహా సంఘ సమీక్షా సమావేశం....

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తెలుగు అధ్యయన శాఖ ఃఆ శాస్త్ర వైజ్ఞానిక పరిభాషా కమీషన్, ఉన్నత విద్యా మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న త్రిభాషా సమాచార సాంకేతిక పదకోశం- నిపుణుల సలహా సంఘ సమీక్ష సమావేశం (తెలుగు -ఇంగ్లీష్ - హిందీ 9.3.26 నుండి 14.03.26) నేడు జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగు శాఖాధ్యక్షులు, ఈ కార్యక్రమ సమన్వయకర్త ఆచార్య కొలకలూరి మధుజ్యోతి అధ్యక్షత వహించి సభను నడిపించారు. వారు మాట్లాడుతూ ప్రారంభ సమావేశంలో ఈ కార్యక్రమం మా విశ్వవిద్యాలయంలో ప్రత్యేకంగా తెలుగు అధ్యయన శాఖలో జరగడం గర్వ కారణమన్నారు. నేటి అధునాతన యుగంలో సాంకేతికత ముందంజగా సాగుతుందని భిన్న భాషలలో ఉన్న విజ్ఞానాన్ని అనువదించి మాతృభాషలో అధ్యయనం చేయడం వల్ల మరింత జ్ఞానం సముపార్జించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఆచార్య సి. వాణి . మాట్లాడుతూ తెలుగు అధ్యయన శాఖ అన్ని కార్యక్రమాలను క్రమశిక్షణతో చేయటం కొనియాడదగ్గ విషయం అని అన్నారు. పది లక్షల రూపాయలను అనువాదాల కోసమే కేటాయించామన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ఠ అతిథిగా విచ్చేసిన దీపక్ కుమార్ . మాట్లాడుతూ కళా సంస్కృతి, భాష రెండు వేరు కాదని భాషకి కళ ఆత్మ వంటిదని అన్నారు. అంతర్జాలంలోని వెబ్ సైట్ లో "శబ్ద్ ఎడ్యుకేషన్ గవర్నమెంట్ ఇన్ ఏ భాషలోనైనా ఉన్న శాస్త్ర పదాలను తీసుకోవచ్చన్నారు. వేల కొద్ది భాషలు ఉన్నా, అందులో అన్ని ప్రధానమైనవి విశిష్టమైనవి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కేశవమూర్తి ద్రావిడ విశ్వవిద్యాలయం, డాక్టర్ రఘు ఉస్మానియా యూనివర్సిటీ, డాక్టర్ భుజంగారెడ్డి సెంట్రల్ యూనివర్సిటీ, హైదరాబాద్, డాక్టర్ ముత్తు లక్ష్మి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డాక్టర్ నాగలక్ష్మి జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం, డాక్టర్ సరిత శ్రీ పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం, డాక్టర్. వై. సుభాషిణి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సభ్యులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. డి. యువశ్రీ, డాక్టర్. బి. లక్ష్మీ ప్రియ పీజీ ప్రథమ,ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు పాల్గొని జయప్రదం చేశారు.



## జగనన్న సీఎం అయితే మహిళలకు మంచి రోజులు

### - మాజీ మంత్రి ఆర్కే రోజా



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మహిళలు ఎదిగేందుకు ఎక్కువ అవకాశం ఉంది. ఈ రోజు నేను, వరుదు కళ్యాణి ఈ స్థానంలో ఉన్నామంటే అది వైయస్ జగన్ . ఇచ్చిన ప్రోత్సాహమే. రిజర్వేషన్లతో సంబంధం లేకుండా పురుషులతో పాటు ఎన్నో పెద్ద పెద్ద పదవులు ఇచ్చి ప్రోత్సహించి గౌరవించిన వైయస్ జగన్ గారిని తిరిగి సీఎం చేసుకుంటేనే మళ్లీ మహిళలకు మంచి రోజులొస్తాయి. గతంలో వైయస్ సీఎంగా ఉన్నప్పుడు, చంద్రబాబు సీఎం అయ్యాక మహిళల జీవితాల్లో వచ్చిన మార్పులు మనం గుర్తించడమే కాకుండా అందరికీ తెలిసేలా చెప్పాల్సిన బాధ్యత వైయస్సార్సీపీ మహిళా విభాగానిదే. 20 నెలల చంద్రబాబు పాలన చూసి రాష్ట్రంలోని ప్రతి మహిళ విసిగిపోయింది. ఎప్పుడెప్పుడు ఎన్నికలొస్తాయా అని ఎదురు చూస్తున్నారు. మహిళా సంక్షేమ పాలన పోయి, నారాసుర పాలన వచ్చింది. చంద్రబాబు కేబినెట్లో అనిత, సవిత, సంధ్యలు మంత్రులు కావడం రాష్ట్ర మహిళల దురదృష్టం. హోంమంత్రిగా ఉన్న మహిళ ఆ సంగతి తప్ప అన్ని విషయాలను పట్టించుకుంటుంది. ఇంకో మహిళా మంత్రి పీఏ కారణంగా మహిళల జీవితాలు నాశనమవుతున్నాయి. ఆరేళ్ల చిన్నారి నుంచి 60 ఏళ్ల మహిళలపై అత్యాచారాలు చేస్తున్నా చూసీచూడనట్టు వదిలేస్తున్న ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేస్తున్న అనిత, సవిత, సంధ్యారాణికి మహిళా దినోత్సవంలో పాల్గొనే అర్హతే లేదు. ఒక్క చాన్స్ ఇస్తే ఆడవారి తలరాతలు మార్చేస్తానని, సుగాలి ప్రీతి పేరు వాడుకుని, ఆమె తల్లి కన్నీళ్లను వాడుకుని గెలిచిన పవన్ కళ్యాణ్ వారికి అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదు. వాలంటీర్ల వేతనాలు రూ. 10 వేలు చేస్తానని చెప్పి చివరికి ఉద్యోగమే లేకుండా చేసి మోసగించాడు. తప్పిపోయిన 30 వేల మంది మహిళలను తీసుకొస్తానని చెప్పి 20 నెలలైనా ఆ ఊసే ఎత్తడం లేదు. రాష్ట్రంలో మహిళలందరి ధైర్యం జగనన్నే. కులం, మతం, పార్టీ చూడకుండా అందరికీ న్యాయం చేసిన ఘనత వైయస్ జగన్ కే దక్కుతుంది. ఈవీఎం వల్లే మనం ఓడిపోయామని ప్రతి గ్రామంలో మాట్లాడుకుంటున్నారు. 20 నెలల్లో మహిళలను పూర్తిగా వంచించిన కూటమి నాయకులు గ్రామాల్లో తిరగడానికే భయపడిపోతున్నారు. కూటమి ఎమ్మెల్యేలు మహిళలను మోసగించినా ఇందులో తప్పేముందని మాట్లాడే వారిని దేవుడే చూసుకుంటాడు. బీఆర్ నాయుడు సహా లడ్డూ గురించి తప్పుడు ప్రచారం చేసిన ప్రతి ఒక్కరినీ దేవదేవుడే వరుసపెట్టి శిక్షిస్తున్నాడు. ఆయన్ను రాజీనామా చేయించే ధైర్యం చంద్రబాబుకి కూడా లేదని ఆర్కే రోజా అన్నారు.

## హెచ్ పి వి . వ్యాక్సిన్ బ్యానర్ ఆవిష్కరణ

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.




జిల్లా కలెక్టర్ కార్యాలయము నందు డాక్టర్ వెంకటేశ్వర ఎస్, ఐ ఏ ఎస్ కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో హెచ్ పి వి టీకా బ్యానర్ను ఆవిష్కరించటం జరిగినది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ తిరుపతి వారి పరిధిలో 14 సంవత్సరముల బాలికలకు గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు హెచ్ పి వి టీకాను అందించనున్నారు. సదరు కార్యక్రమంలో డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ శాంత కుమారి, జిల్లా ఇమినైజేషన్ అధికారి, డాక్టర్ మధు, జి మంజుల, డిపిహెచ్ఎన్ఓ, ఎం శివరాజు,ఎన్ లలిత, దేవానందం తదితరులు పాల్గొన్నారు.




## 21,22న రైతు సంఘం మహా సభలు

ప్రజా భూమి ప్రతినిధి
:శ్రీకాళహస్తి టౌన్




శ్రీకాళహస్తి వేదికగా ఈ నెల 21, 22 తేదీల్లో జరగబోయే ఏపీ రైతు సంఘం జిల్లా రెండవ మహా సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హేమలత పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో సోమవారం రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. హేమలత మాట్లాడుతూ.. జిల్లాలో రైతాంగం అనేక సమస్యలు ఎదుర్కొంటోందని తెలిపారు. వరి అధికంగా పండే తూర్పు మండలాల్లో గిట్టుబాటు ధర లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దళారీలే ధరలు నిర్ణయిస్తున్నారని వాపోయారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదని మండిపడ్డారు. ఉన్నా అవి మిల్లర్లకు దళారీగా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాల కారణంగా సూళ్ళూరు పేట మండలంలో 350 ఎకరాల్లో రైతులు పంట నష్టపోతే ప్రభుత్వం కనీసం పరిహారం అందించలేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఇంకా పరిష్కారం కాని రైతాంగ సమస్యలు ఎన్నో ఉన్నాయనీ, వాటిన్నంటినీ మహ సభల్లో చర్చించి ఉద్యమ ప్రణాళికను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. మాజీ జిల్లా కార్యదర్శి అంగేరి పుల్లయ్య, రంగయ్య, మణి తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలను నమ్మవద్దు

### -- భక్తులకు టిటిడి విజ్ఞప్తి

ప్రజాభూమి ప్రతినిధి,తిరుమల:

శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీకి అవసరమైన ఆవు నెయ్యి నిల్వలు టిటిడి వద్ద సమృద్ధిగా ఉన్నాయని టిటిడి స్పష్టం చేసింది. ఇటీవల కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో టిటిడి వద్ద నెయ్యి నిల్వలు లేవని, లడ్డూ ప్రసాదాల తయారీలో అంతరాయం ఏర్పడుతోందని అసత్య ప్రచారం చేయడం సరికాదని టీటీడీ అధికారులు తెలిపారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీకి అవసరమైన ఆవు నెయ్యి సరఫరా మూడంచెల కొనుగోలు విధానం ద్వారా జరుగుతోంది. ఒకే సంస్థపై ఆధారపడకుండా మూడు వేర్వేరు సంస్థల ద్వారా నెయ్యి సరఫరా జరుగుతున్నందున ఎలాంటి అనుకోని పరిస్థితులు తలెత్తినా సరఫరాలో అంతరాయం కలగకుండా టిటిడి ముందస్తు చర్యలు తీసుకుంటోందన్నారు ఈ క్రమంలో ఇందాపూర్ డైరీ నుండి తిరుమలకు వస్తున్న నెయ్యి ట్యాంకర్ ఇటీవల కడప జిల్లా కొండాపూర్ సమీపంలో ప్రమాదానికి గురైన విషయం నిజమేనని అయితే ఒక సంస్థకు చెందిన ట్యాంకర్ ప్రమాదానికి గురైనంత మాత్రాన నెయ్యి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగలేదని టిటిడి స్పష్టం చేసింది. మిగిలిన రెండు సంస్థల నుండి నెయ్యి సరఫరా యథావిధిగా కొనసాగుతోందన్నారు. ప్రస్తుతం భక్తులకు పంపిణీ చేయడానికి సుమారు 7 లక్షల లడ్డూ ప్రసాదాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపింది. అందువల్ల లడ్డూ ప్రసాదాల తయారీ మరియు పంపిణీ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతోందని వెల్లడించింది. అదేవిధంగా వేసవి కాలంలో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు టిటిడి పేర్కొంది. లడ్డూ తయారీకి సంబంధించిన పోటు విభాగంలో యంత్రాల నిర్వహణ, కన్వేయర్ బెల్ట్‌లు వంటి పరికరాల మరమ్మత్తులు సంబంధిత సంస్థల ద్వారా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు తెలిపింది. వాస్తవాలు ఇలా ఉండగా టిటిడి వద్ద నెయ్యి నిల్వలు లేవని, శ్రీవారి కైంకర్యాలకు మరియు లడ్డూ ప్రసాదాల తయారీకి ఆటంకం కలుగుతోందని అసత్య ప్రచారం చేయడం బాధాకరం. ఇటువంటి తప్పుదోవ పట్టించే ప్రచారాలు భక్తుల మనోభావాలను దెబ్బతీసే అవకాశం ఉన్నందున ప్రజలు, భక్తులు వాటిని నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తోందన్నారు. శ్రీవారి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లడ్డూ ప్రసాదాల తయారీ మరియు పంపిణీ పూర్తిస్థాయిలో కొనసాగుతోందని టిటిడి మరోసారి స్పష్టం చేసింది.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

మంగళవారం 10 మార్చి 2025

# బడిబాట కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు

## మండల విద్యాశాఖ అధికారులు వారిచే బడి-బాట కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

మండల కేంద్రంలోని ప్రీ ప్రైమరీ మోడల్ స్కూల్ నందు సోమవారం బడి-బాట కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారులు టి లక్ష్మీపతి మరియు ఆర్ రవికుమార్ అలాగే సిఆర్పిహెచ్ఎం కూనాటి సురేష్ చే నిర్వహించబడింది. కార్యక్రమంలో భాగంగా 2026-2027 విద్యా సంవత్సరానికి గాను 10





మంది పిల్లలను అంగనవాడి కేంద్రం నుంచి ఒకటవ తరగతికి ప్రీ ప్రైమరీ మోడల్ స్కూల్ నందు ఎన్రోల్ చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాల్సిందిగా అలాగే మండలంలోని ప్రతి ఒక్క ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు తమ పరిధి ప్రాంతంలో బడి ఈడు పిల్లలను గుర్తించి పాఠశాలలో ఎన్రోల్మెంట్ అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది. రానున్న రోజుల్లో పాఠశాలల అభివృద్ధి ఇన్ఫ్రా స్ట్రక్చర్ మరింత పెరగనుందని అలాగే విద్యా బోధనలు మెరుగుపడి విద్యార్థులు పాఠశాల వైపు ఆసక్తితో అడుగులు వేసే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ వివిధ కార్యక్రమాలను తీసుకువస్తుందని దీని ద్వారా పాఠశాలలు మెరుగుపడు ఉన్నాయని తెలపడం జరిగింది. కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏ ఎస్ ఆర్ కె ప్రసాద్, ఉపాధ్యాయులు వై ధర్మరాజు రెడ్డి, జి మధు స్వాతి, రాజేశ్వరి, సూపర్వైజర్ కల్పలత, అంగన్వాడి ఉపాధ్యాయులు పి మునీశ్వరి, సి అర్ పి సూపర్ , ఐ ఆర్ టి విభాగం నవీన్, గణేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

## - ఏపీ స్టేట్ యస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డా. పూరిమిట్ల కుమారి




ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం తిరుపతి లో మహిళా యూనివర్సిటీ నందు, తిరుపతి జిల్లా కలెక్టర్. వెంకటే శ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జా తీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో కమిషనర్ మౌర్య. డి ర్ డి ఎ. మెప్మ వారు తిరుపతి జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు పనబాక లక్ష్మి, ఏపీ స్టేట్ యస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డా పూరిమిట్ల కుమారి ముఖ్య అతిథిలుగా, హాజరు కావడం జరిగింది. పూరి మిట్లు కుమారి మాట్లాడుతూ.మహిళలు, ఆర్థికంగా. పారిశ్రామికంగా, సేవలు ,అన్ని రంగాలల్లో రాణించడమే కాకుండా, ఆర్థికంగా స్వతంత్రంలు గా, ఎదగాలన్నదే ధ్యేయమని . మాట్లాడరు.సమాజ ప్రగతి లో మహిళల పాత్ర కీలకం. మహిళ శక్తి సాటిలేనిది,మన ఆడబిడ్డ భద్రత, గౌరవం సాధికారత కోసం నిరంతరం శ్రమిస్తూ,ఆత్మవిశ్వాసం తో ముందడుగు వేద్దాం.నవసమజ నిర్మాణం లో భాగస్వాములు అవుదామని కుమారి తెలిపారు.మహిళా శక్తి నాయకులు . మహిళలందరికీ శుభాకాంక్షలు పాల్గొన్నారు.

# పి.జి.ఆర్.ఎస్ ద్వారా ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారం

## -తహసీల్దార్ లక్ష్మీనారాయణ



ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ ద్వారా ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తున్నట్లు బి.ఎన్.కండ్రిగ మండల తహసిల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు. బి.ఎన్.కండ్రిగ మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల ప్రజలు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాలు, నుంచి ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఈ వ్యవస్థ ద్వారా నమోదు చేసుకుని సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పించబడిందని ఆయన పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్ పోర్టల్‌లో నమోదు చేసిన ఫిర్యాదులను అధికారులు సమీక్షించి వాటిని సంబంధిత విభాగాలకు పంపిస్తూ త్వరితగతిన పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా భూ సమస్యలు, తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తహసిల్దార్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను అధికారికంగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది వ్యవసాయ శాఖ అధికారి కే.షణ్ముగం విద్యాశాఖ అధికారి ఏ. ముని సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యంతోనే ఉజ్వల భవిష్యత్తు

## -కలవగుంట భరత్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు

విద్యార్థులు చిన్నతనం నుండే ఒక ఉన్న తమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, పట్టుదలతో చదివితేనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమ వుతుందని ప్రముఖ సంఘ సేవకులు, సామాజిక కార్యకర్త కలవగుంట భరత్ రెడ్డి అన్నారు. తొట్టంబేడు మండలం పిల్లమేడు కాసరం గ్రామంలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన విద్యా సామాగ్రిని ఆయన సోమవారం అందజేశారు.ప్రతి ఏటా పదవ తరగతి విద్యార్థులకు అండగా నిలుస్తూ, వారిలో ధైర్యాన్ని నింపడం భరత్ రెడ్డికి పరిపాటి.ఈ ఏడాది కూడా పరీక్షల సమయానికి విద్యార్థులకు అవసరమైన రైటింగ్ ప్యాడ్‌లు, పెన్నులు, ఇతర సామాగ్రిని భరత్ యువసేన సభ్యుల ద్వారా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చరవాణి ద్వారా భరత్ రెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ ..ఉత్తమ ఫలితాలు సాధించాలి.. విద్యార్థులకు ఉన్నత లక్ష్యం ఉండటం చాలా అవసరం. కష్టపడి చదివి, క్రమశిక్షణతో పరీక్షలు రాసి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి” అని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులందరికీ ‘ఆల్ ది బెస్ట్’ చెబుతూ వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో భరత్ యువసేన సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు చేదోడు వాదోడుగా నిలుస్తున్న భరత్ రెడ్డి సేవలు ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి.

# జిల్లాలో నిర్వహిస్తున్న గ్లాకోమా వారోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పోస్టర్‌ను విడుదల

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో మార్చి 8 నుండి మార్చి 14 వరకు గ్లాకోమా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్లాకోమా అనే కంటి వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. 40 సంవత్సరాలు పైబడిన వారు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కంటి నొప్పి, తలనొప్పి, మసక చూపు వంటి లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కౌమార దశలో గర్భధారణ నివారణే లక్ష్యం

## -:జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఐ.ఏ.ఎస్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

కౌమార దశలో గర్భధారణ వల్ల కలిగే అనర్థాలపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించి, వాటిని అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం ఉదయం తిరుపతి కలెక్టరేట్‌లోనీ కలెక్టర్ ఛాంబర్ నందు కౌమార దశ గర్భధారణ నివారణపై రూపొందించిన ప్రత్యేక అవగాహన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న వయస్సులో గర్భం దాల్చడం తల్లి ఆరోగ్యంతో పాటు పుట్టబోయే శిశువు ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని కిశోర బాలికలు, వారి తల్లిదండ్రులకు ఈ అంశంపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. చిన్న వయస్సులో ప్రసవం వల్ల తల్లి-శిశు మరణాల రేటు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి బాల్య వివాహాలు మరియు కౌమార గర్భధారణలను అరికట్టేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కిశోర బాలికల విద్యా, ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి వసంత బాయి మాట్లాడుతూ ఈ అవగాహన పోస్టర్లు త్వరలోనే జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి వసంత బాయి, జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎన్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బాలకృష్ణ నాయక్, డీఎంసీ కృష్ణమంజరి, నోడల్ ఆఫీసర్ వాసంతి తదితర అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతి జనసేన పార్టీ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉద్యమి సభ్యత్వ నమోదు భారీగా పాల్గొన్న జనసేన నాయకులు......







ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి జనసేన పార్టీ ఎమ్మెల్యే, తిరుపతి పార్లమెంట్ ఉద్యమ ఆర్డినేటర్ ఆరణి శ్రీనివాసులు ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిమిత్తం, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్. ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని సీఎం ఫంక్షన్ హాల్‌లో శ్రీకాళహస్తి మరియు సత్యవేడు నియోజకవర్గాల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వీర మహిళలతో ఉద్యమి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొట్టేసాయి ప్రసాద్ .నిన్న అనగా మార్చి 8వ తేదీన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మెల్యే చేతుల మీదగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాజా రెడ్డి , సత్యవేడు జనసేన పార్టీ ఇంచార్జ్ లావణ్య కుమార్ .జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి జయప్రకాశ్ .జనసేన శ్రీకాళహస్తి పట్టణ నాయకులు గరికపాటి చంద్ర . మరియు ఇతర జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోర్టు భూములు పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు మండల పరిధిలో తూపిలిపాళెం గ్రామానికి సమీపాన పోర్టు కోసం సేకరించి, గుర్తించి ఉన్న భూములను సోమవారం సాయంత్రం తిరుపతి జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు,స్థానిక తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ తో కలిసి పరిశీలించారు.గత రెండు రోజుల క్రితం భూములను సర్వే చేసినందుకు బృందాలు రాగా సర్వేను స్థానికులు అడ్డుకున్నారు.ముందస్తు గ్రామసభలు నిర్వహించకుండా అకస్మాత్తుగా సర్వే చేయడం ఏమిటి అని స్థానికులు అధికారులను ప్రశ్నించారు.సర్వే అకస్మాత్తుగా ఆగిపోయినది.ఈ నేపథ్యంలో ఈరోజు జెసి రావడం ప్రాధాన్యత సంతరించుకున్నది. మంగళవారం సూళ్లూరుపేట ఆర్డిఓ అధ్యక్షతన గ్రామసభ ఉంటుందని తెలియజాశారు.ఇక్కడ జరుగుతున్న వ్యవహారాలపై పలు వదంతులు వస్తున్నాయని తెలిపారు.





# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్‌లో ఉన్న నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. చంద్రగిరి, యర్రావారిపాల్యం, చిన్నగొట్టిగల్లు, పాకాల, రామచంద్రాపురం, తిరుపతి రూరల్ మండలాలకు చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.57,26,308 సహాయాన్ని మంజూరు చేసింది.అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారి విషయాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే సీఎంఆర్ఎఫ్ సహాయం అందించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.కష్టకాలంలో తమ కుటుంబాలను ఆదుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానికి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్‌లో టీ20 వరల్డ్ కప్ ఫైనల్ వీక్షణ మరువలేని అనుభూతి

## - ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి




ప్రజా భూమి ప్రతినిధి: శ్రీ కాళహస్తి టౌన్

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా జరిగిన ఐసీసీ మెన్స్ టీ 20 వరల్డ్ కప్ ఫైనల్ లో ఇండియా నేషనల్ క్రికెట్ టీం మరియు న్యూజీలాండ్ నేషనల్ క్రికెట్ టీం మధ్య సాగిన ఉత్కంఠ భరితమైన మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ప్రేక్షకులు తెలిపారు. మ్యాచ్ సందర్భంగా స్టేడియం అంతా “ఇండియా... ఇండియా...” నినాదాలతో మారుమోగింది. అభిమానుల ఉత్సాహం, దేశభక్తి భావం అక్కడి వాతావరణాన్ని మరింత ఉల్లాసంగా మార్చాయి. మిత్రులతో కలిసి టీమ్ ఇండియాకు మద్దతు తెలుపుతూ మ్యాచ్‌ను వీక్షించడం ఎంతో గర్వంగా అనిపించిందని వారు పేర్కొన్నారు. క్రీడాకారుల పోరాట పటిమ అద్భుతమని, ప్రపంచం గర్వించేలా ఆడి మూడవసారి ప్రపంచ కప్ ట్రోఫీని కైవసం చేసుకున్న టీమ్ ఇండియాకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో కాపర్ కేబుల్ వైర్ల దొంగతనాల చేసే 7 మంది గ్యాంగ్ అరెస్ట్..!

## -- రూ.5.30 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం..



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం , పాకాల మండలం, పాకాల పోలీస్ స్టేషన్ లో సోమవారం సి.ఐ టి.చిన్న గోవిందు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఉత్తర్వుల మేరకు చంద్రగిరి ఎస్ డి పి ఓ బేత పూడి ప్రసాద్ సూచనలతో జిల్లాలో జరుగుతున్న వ్యవసాయ బోరు మోటార్ కాపర్ కేబుల్ వైర్ల దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో పాకాల పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సి. తరుణ్ తమ సిబ్బంది కానిస్టేబుల్స్ మునిరాజ్, శ్రీనాథ్ మరియు హెడ్ కానిస్టేబుల్ లతో కలిసి ప్రత్యేక గస్తీ నిర్వహించారు.సోమవారం మధ్యాహ్నం సుమారు 3.00 గంటల సమయంలో పాకాల మండలం పరిధిలోపాకాల రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించు చుండగా ఒక ఆటో వద్ద నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు.పోలీసులను గమనించిన వారు ఆటోను అక్కడే వదిలి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటాడి పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న సంచులను పరిశీలించగా కాపర్ కేబుల్ వైర్లు మరియు దొంగతనాలకు ఉపయోగించే పనిముట్లు లభించాయి. విచారణలో వారు తిరుపతి జిల్లా పరిధిలోని పలు మండలాల్లో వ్యవసాయ బోరు మోటార్లకు అమర్చిన కాపర్ కేబుల్ వైర్లను కత్తిరించి దొంగతనం చేయడం మరియు ఇళ్లలో చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు.దర్యాప్తులో భాగంగా మరికొంత మంది సహచరుల వివరాలు బయటపడడంతో మొత్తం 7 మంది నిందితులు ఈ కేసులో ఉన్నట్లు గుర్తించి అరెస్ట్ చేయడం జరిగింది. ఎ1 నల్లతంబి శ్రీనివాస్, 2: ఖ.పృధ్విరాజ్,3: నాగపూర్ బలరాం.4: దేవరాజ్ మురుగేష్ , 5: గంగి శెట్టి, 6: గడ్డం హరి,7: రాజ్ దేవ్. పై తెలిపిన నిందితులు అరెస్టయ్యారు.నిందితులు కలిసి ఒక ఆటో రిక్షా ద్వారా రాత్రి సమయంలో తిరుపతి జిల్లా పరిధిలోని పలు మండలాలకు వెళ్లి వ్యవసాయ బోరు మోటార్లకు అమర్చిన కాపర్ కేబుల్ వైర్లను కత్తిరించి దొంగతనం చేస్తున్నారు. దొంగిలించిన కాపర్ వైర్లను కాల్చి అందులోని రాగిని తీసి తిరుపతి మరియు పరిసర ప్రాంతాల్లోని గుజిరి షాపులకు విక్రయించి వచ్చిన డబ్బును తమ వ్యసనాలకు ఖర్చు చేసుకుంటున్నారు.అలాగే తిరుపతి రూరల్ మండలం మిట్టగాదంకి గ్రామంలో ఒక ఇంటి తలుపు పగలగొట్టి బంగారు నగలు,ల్యాప్‌టాప్,మొబైల్ ఫోన్ మరియు స్మార్ట్ వాచ్ దొంగతనం చేసినట్లు విచారణలో వెల్లడైంది. స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు, సుమారు 2000 మీటర్ల కాపర్ కేబుల్ వైర్లు ,ల్యాప్‌టాప్ , మొబైల్ ఫోన్ , ఫ్యాషన్ స్మార్ట్ వాచ్ బంగారు ఉంగరం-2 గ్రాములు,పిల్లల చెవి మాటీలు-1 జత(1.9 గ్రాములు) కేబుల్ కట్టర్ తాళాలు పగలగొట్టడానికి ఉపయోగించిన ఇనుప రాడ్లు,ఆటో రిక్షా (బజాజ్ మాక్సిమమ్ ఏపీ39 ఖ 1797)టీవీ, నగదు రూ.1,00,000,మొత్తం స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు విలువ సుమారు రూ.5,30,000/-లు.ఈ నిందితుల పై పాకాల పోలీస్ స్టేషన్‌లో 3 కేసులు, తిరుపతి రూరల్‌లో 2 కేసులు,రామచంద్రపురం పోలీస్ స్టేషన్‌లో 1 కేసు, చంద్రగిరి పోలీస్ స్టేషన్‌లో 1 కేసు నమోదై ఉన్నట్లు తెలిపారు.ఈ కేసును ఛేదించడంలో చురుకుగా పని చేసిన పాకాల ఇన్స్పెక్టర్ టి.చిన్న గోవిందు,పాకాల సబ్-ఇన్స్పెక్టర్ సి.తరుణ్,మంజుల మరియు పోలీసు సిబ్బందిని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు అభినందించారు.

# ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించొద్దు

- ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు తప్పనిసరి చేయాలి
- దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరువది సుబ్బారావు



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్
దేశంలో జరుగుతున్న పరిణామ క్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు తప్పకుండా కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరువది సుబ్బారావు డిమాండ్ చేశారు సోమవారం శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ భవన్లో ప్రవేట్ రంగంలో రిజర్వేషన్ల నేను అంశంపై బి నాగభూషణం అధ్యక్షతన సదస్సు జరిగింది ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కరువది సుబ్బారావు మాట్లాడుతూ రోజురోజుకీ అసమానతలు పెరుగుతున్నాయి తప్ప మనుషుల మధ్య సమానత్వం కనుమరుగవుతుందన్నారు . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన ప్రకారం సమాజంలో మార్పు రాలేనందువలన ప్రభుత్వ సంస్థలన్నీ ప్రవేట్ సంస్థలు గా మారిపోతున్న తరుణంలో దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల పేదల అభ్యున్నతి జరగాలంటే తప్పనిసరి పరిస్థితులలో ప్రవేట్ రంగం అన్నది ప్రాధాన్యత పెరుగుతున్న క్రమంలో కింది కులాల అభివృద్ధి కోసం ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించి పేదల అభ్యున్నతికి పాటు పడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు కానీ గ్రామీణ ప్రాంతాల్లో పేదలు రోజురోజుకీ దయనీయమైన జీవితాన్ని గడుపుతున్నారని వేలాదిమంది దళిత గిరిజనులు చదువుకున్న నిరుద్యోగులు రోడ్ల వెంబడి తిరుగుతూ అనేక రకాల అసాంఘిక కార్యకలాపాలకు ఆకర్షితులవుతున్నారే తప్ప సరైన దారిలో జీవనం సాగించలేకపోతున్నారన్నారు గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏ విధానాలను అమలు చేస్తున్నదో అదే విధానాలను కూటమి ప్రభుత్వం మతోన్మాద భావజాలంతో మనువాద సిద్ధాంతాన్ని ప్రజలపై రుద్దే విధంగా చేస్తున్నదని దుయ్యబట్టారు దళితక్కువ పోరాట సమితి రాష్ట్రవ్యాప్త ఆందోళనలో కొనసాగించే క్రమంలోనే ఏప్రిల్ 19వ తేదీన విజయవాడ నగరంలో జరిగే దళిత కుల పోరాట సమితి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఎస్వీ యూనివర్సిటీ విశ్రాంతి ప్రిన్సిపల్ డాక్టర్ సవరయ్య మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో దళితుల బతుకులు దయనీయంగా మారాయి అన్నారు అనేక దళిత గ్రామాల్లో కనీసం స్మశానాలు కూడా లేవని స్మశానాల నిర్మాణం కోసం అంబేద్కర్ భవన్లో నిర్మాణం కోసం విజ్ఞానాలయాలు ఏర్పాటు చేయడం కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఉపయోగించాలి కానీ ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లిస్తూ ఎవరికోసమైతే ఆ నిధులను కేటాయిస్తారో వారికి ఖర్చు చేయకుండా దుబారా చేస్తున్నారని మండిపడ్డారు చదువుకున్న విద్యార్థులు వేలాదిమంది ప్రైవేట్ రంగం వైపు పరుగులు తీసిన అక్కడ కూడా ఉద్యోగాలు లేకుండా నిరసించి పోతున్నారని దీనంతటికీ ప్రధాన కారణం పాలకుల వైపల్యమైన అని అన్నారు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని తెలియజేయడానికి దళిత హక్కుల పోరాట సమితి నాయకత్వం పెద్ద ఎత్తున పోరాటాలు చేయడం అభినందనీయమన్నారు అందుకోసం దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల పేదలు ఐక్యంగా పోరాటాలు చేయాలని ఆయన సూచించారు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ దళితులపై నేటికీ రకరకాలుగా వివక్షతకు గురి చేస్తూ వారిపై దాడులు చేస్తూ మానసికంగా హింసిస్తున్నారని దీనిపై పోలీసులుగా ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తూ దళితుల కు తీరని అన్యాయమే చేస్తున్నారే తప్ప దళితులకు ఏ పోలీస్ స్టేషన్లో కూడా న్యాయం జరగడం లేదని అందుకు తగిన గ్రామీణ ప్రాంతాల్లో జరిగిన తగాదాలను కొన్ని ఉదాహరణగా చూపెట్టారు దళిత హక్కుల పోరాట సమితి చేస్తున్న పోరాటాలకు సిపిఐ తమ వంతు అన్ని రకాల సహాయ సహకారాలు అందించి ఉద్యమం బలపరచడానికి కావలసిన సూచనలు చేశారు ఈ సదస్సులో జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీకాంత్ ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షా ప్రధాన కార్యదర్శి లు బి నాగభూషణం, చిన్నం కాళయ్య ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జే తులసి రాజన్ సహాయ కార్యదర్శి మించిన శివకుమార్ పి బాలకృష్ణయ్య ఆర్ బలరాం నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు సి చారులత తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రి వితరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్
త్వరలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సర్వ ప్రజా సేవా ట్రస్టు పరీక్ష సామాగ్రి వితరణ గావించింది. సోమవారం కొట్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్రస్టు ప్రతినిధులు పరీక్షల సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనేలా సహాయపడే విధంగా వారిలో ధైర్యాన్ని నింపే మాటలను వివరించే ఉద్దేశంతో ఈ వితరణ నిర్వహించినట్లు ట్రస్టు తెలిపారు. విద్యార్థుల్లో మనో ధైర్యాన్ని నింపడమే గాక వారికి భవిష్యత్ లో ఎలాంటి అవకాశాలు ఉంటాయనే వాటి మీద అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఉన్న తమైన చదువులు చదివి ప్రతి ఒక్కరూ సమాజానికి సేవ చేయాలని ట్రస్టు అధ్యక్షులు లోకేష్ తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి కింద అట్ట, పెన్నులు, పెన్సిళ్లు, స్కేలు, రబ్బర్లు ఇతర పరీక్షలకు అవసరమైన స్టేషనరీ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శోభా రాణి, ఉపాధ్యాయులు, పీడీ రమణ పాల్గొన్నారు.

## రామ లాలీత్య నాట్య ప్రదర్శన పట్ల కలెక్టర్, అడిషనల్ ఎస్పీ అభినందన



ప్రజా భూమి, ధర్మవరం
శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణానికి చెందిన నాట్య గురువు బాబు బాలాజీ, కుమార్తె రామ లాలీత్య ప్రదర్శించిన నాట్యమును తిలకించిన కలెక్టర్ తో పాటు అడిషనల్ ఎస్పీ తమ అభినందనలను తెలియజేశారు. అనంతరం రామ లాలీత్య కు ఉత్తమ అవార్డును పంపిణీ చేశారు. తదుపరి బాబు బాలాజీని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గురువు మాట్లాడుతూ.. ఇటువంటి అవకాశం మాకు కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నమయ్య విగ్రహాశీ పునర్ ప్రతిష్ట



ప్రజా భూమి, కడప సిటీ :
కడప నగరంలోని ఆకులవీధి అన్నమయ్య సర్కిల్ను రహదారి విస్తరణ పనులు కూడళ్ల అభివృద్ధిలో భాగంగా 2023లో తొలగించడం జరిగింది. అన్నమ య్య విగ్రహం తొలగింపు సంద ర్భంగా స్థానికుల విజ్ఞప్తి హిందు వుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని తిరిగి విగ్రహ ప్రతిష్ఠ చేస్తామని హామీ ఇచ్చాము. ఈ హామీలు నెరవేరుస్తూ కడప నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సాధారణ నిధులలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన తాళ్ళపాక అన్నమాచార్య ఆలయం నందు అన్నమయ్య విగ్రహ పున:ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించా రు. 25వ డివిజన్ కార్పొరేటర్ సూర్యనారాయణ ఆధ్వర్యం లో అన్నమాచార్య విగ్రహ ప్రతిష్ట సందర్భంగా నిర్వహిజచిన యాగంలో మేయర్, ఎంఎల్ ఏ మాధవి రెడ్డి,డిప్యూటీ మేయర్ పాల్గొని యాగం లో వివిధ పవిత్ర పదార్థాలను సమర్పించారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు డివిజన్ ఇంచార్జిలు లక్ష్మయ్య బాలస్వామి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,షఫీ, హిందూ సమ్మేళన కార్యదర్శిశివకేశవవైఎస్ఆర్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించిన శ్రీమతి సత్యవాణి, శ్రీమతి శాంత కుమారి



ప్రజా భూమి ప్రతినిధి
రామచంద్రపురం
శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించిన ప్రముఖ సామాజిక, ఆధ్యాత్మిక వ్యాఖ్యాత శ్రీమతి సత్యవాణి , ప్రముఖ కాఫీ పొడి కాంటినెంటల్ కాఫీ యజమాని శ్రీమతి చల్లా శాంత కుమారి తిరుపతి జిల్లా, రాయల చెరువు లో వెలసిన శ్రీ శక్తి పీఠాన్ని ప్రముఖ సామాజిక, ఆధ్యాత్మిక వ్యాఖ్యాత శ్రీమతి సత్యవాణి మరియు ప్రముఖ వ్యాపారవేత్త కాంటినెంటల్ కాఫీ యజమాని చల్లా రాజేంద్ర ప్రసాద్ శ్రీమతి చల్లా శాంత కుమారి సందర్శించారు. పరమ పూజ్య శ్రీ స్వామివారిని పూజ్య శ్రీ మాతాజీ వారిని కలిసి వారి ఆశీస్సులు పొందారు. పూజ్య శ్రీ మాతాజీ వారు శేష వస్త్రాలు, పుస్తక ప్రసాదాన్ని అందజేశారు. పీఠం అర్చకులు వేద ఆశీర్వాదం చేశారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు పందుల పట్టిపట్టనట్టు అధికారులు

**- సారు పందులను అరికట్టండి -భయబ్రాంతులు కు గురవుతున్న గ్రామ ప్రజలు**



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు పందుల స్వైర విహారం చేస్తున్నాయి వాకాడు గ్రామంలో,పుర విధులలో పందులు బెడద ఎక్కువగా ఉంది దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులను గురవుతున్నారు పందుల వల్ల అనేక అంటు రోగాలు ప్రబులుతాయని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు వెంటనే అధికారులు స్పందించి వీటి పైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు ఇప్పటికన్నా అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు



ప్రజాభూమి,పులివెందుల
పట్టణంలో రోడ్డుకు అడ్డంగా వాహనాలను ఉంచి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ శాంతి లాల్ వాహన దారులను హెచ్చరించారు సోమవారం ఆయన ట్రాఫిక్ సిబ్బందితో కలిసి పట్టణంలోని పార్లపల్లి రోడ్, పూల అంగళ్ళ సర్కిల్, పాత బస్టాండ్ తది తర ప్రాంతాలలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా లైసెన్సులు, వాహనాలు రికార్డులు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. ముఖ్యంగా సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయ రాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాద న్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా లతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు శివ మహేష్, లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి కోటలో రాయల విగ్రహం ఏర్పాటు

**ఎమ్మెల్యే పులివర్తి నాని కృషితోనే రాయల వారి విగ్రహం ఏర్పాటు**

**ఎమ్మెల్యేనీ ఘనంగా సన్మానించిన బలిజ సంఘం నాయకులు**



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి
చంద్రగిరి కోటలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, అలాగే ఆయన జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే పులివర్తి నానిపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.



విజయనగర సామ్రాజ్య వైభవానికి ప్రతీకగా నిలిచిన చంద్రగిరి చరిత్రను, రాయలవారికి తిరుమల శ్రీవారితో ఉన్న అచంచల భక్తిని స్మరిస్తూ నాని చేసిన ప్రతిపాదనలకు అసెంబ్లీ సాక్షిగా డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజు కూడా పూర్తి మద్దతు ప్రకటించడం విశేషం. ఈ చారిత్రక చొరవను స్వాగతిస్తూ ప్రాంతీయ అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే చూపిస్తున్న నిబద్ధతను ప్రజలు కొనియాడుతున్నారు. పులివర్తి నాని చేస్తున్న ఈ కృషికి సంఘీభావంగా కాపు నాయకులు, తిరుపతి రూరల్ మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ ఊరిబిండి మౌనిక ముని శేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా సత్కరించారు. బారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు మన సంస్కృతిని, పూర్వీకుల గొప్పతనాన్ని భావితరాలకు చాటిచెప్పేలా నాని తీసుకున్న నిర్ణయం పట్ల సామాజిక వర్గ నేతలు హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి తోడు, చారిత్రక వారసత్వ సంపదను గౌరవించడంలో ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంయ్య, కొట్టే శివ కుమార్,గాజుల రవి, డాక్టర్ వాసు,ఊరిబిండి రామయ్య, బాబు రాయలు, వినోద్ రాయలు, రాజు రాయలు,

## హౌస్ హోల్డ్ మ్యాప్ నుంచి కూడా సభ్యులని తొలగించాలి

**ప్రభుత్వానికి పోరుమామిళ్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్వర్ విజ్ఞప్తి**



ప్రజాభూమి పోరుమామిళ్ల :
కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం, ప్రభుత్వ పథకాలను అర్హత ఉన్న ప్రతి పేదవానికి అందించాలనే ఉద్దేశంతో కొత్త రేషన్ కార్డుల ను మంజూరు చేయడం జరిగింది. అయినప్పటికీ గత వైసిపి ప్రభుత్వం హయాంలో వాలంటీర్ల ద్వారా ఏర్పాటుచేసిన హౌస్ హోల్డింగ్ మ్యాప్ అదేవిధంగా ఉండి కేవలం రేషన్ కార్డులు మాత్రమే జారీ అయ్యాయి తప్ప, ఆన్లైన్లో గత ప్రభుత్వ డేటా అలాగే చూపిస్తూ ఉండటం వల్ల కొత్త కార్డులు వచ్చిన ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని, దీనిపై వెంటనే ప్రభుత్వం స్పందించి అర్హత ఉన్న ప్రతి ఒక్కనికి ప్రభుత్వ పథకాలు అందేలా చేయాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, పోరుమామిళ్ల మండల అధ్యక్షులు అన్వర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా ఆయన పోరుమామిళ్ల మండల తహసిల్దార్ కార్యాలయంలో, తహసీల్దారుకి వినతిపత్రం ఇచ్చి గత ప్రభుత్వ హయాంలో హౌస్ హోల్డింగ్ మ్యాప్ ద్వారా ఆ ఇంటిలో ఎంతమంది ఉన్నారు వారిలో ఎవరైనా ఉద్యోగస్తులు ఉన్నారా, నాలుగు చక్రాల వాహనం ఉందా అని గుర్తించి అలా ఉన్న యెడల లబ్ధిదారులకు వస్తున్నటువంటి ప్రభుత్వ పథకాలను తొలగించి అర్హులైన వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలను ఇస్తూ వచ్చారు. నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డులను జారీ చేశారే తప్ప, ఆన్లైన్లో ఉన్న హౌస్ హోల్డ్ మ్యాప్ అదేవిధంగా ఉండడం వల్ల గత డేటాని నేటికి చూపిస్తూ వివాహమై ఉన్న అన్నబిదమ్ములు, కూతురుబి కోడలు లేదా ఉద్యోగస్తులుగా ఉండి విడిపోయి ఉన్న, ఇంటి నుంచి లేదా రేషన్ కార్డు నుంచి విడిపోయి ఉన్న హౌస్ హోల్డ్ మ్యాప్ మాత్రం పాత డేటానే చూపిస్తూ ఉండడం కారణంగా, అర్హత ఉన్న వ్యక్తులకు ఎలాంటి ప్రభుత్వ పథకము ఇప్పటికీ అందదని లబ్ధిదారులు వాపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి అనేక సమస్యలు ఉన్నాయి కనుక వాటిపై శ్రద్ధ చూపి, ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి గత డేటాను పూర్తిగా తొలగించి కొత్తగా ఇచ్చిన రేషన్ కార్డుల ప్రకారం డేటాను పునరుద్ధరించి కేవలం ఆ రేషన్ కార్డులో ఉన్న వారికి మాత్రమే హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేసి అర్హత ఉన్న ప్రతి పేదవానికి ప్రభుత్వం ఇచ్చే అన్ని ప్రభుత్వ పథకాలను, ఎలాంటి ఇబ్బంది లేకుండా అందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముజాహిద్, ఫయాజ్ ,మొహమ్మద్ భాష తదితరులు పాల్గొన్నారు.

## మదర్ తెరిసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు




ప్రజాభూమి పోరుమామిళ్ల :
మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలోని బ్రయాన్స్ టైలరింగ్ సెంటర్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళల సమక్షంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ పలు కార్యక్రమాలను చేపట్టారు.

కార్యక్రమ విశేషాలు: సర్టిఫికెట్ల పంపిణీ: టైలరింగ్ సెంటర్లో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న రెండవ బ్యాచ్ మహిళలకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లను అందజేశారు. వారి ఉపాధి అవకాశాలకు ఇది ఎంతో దోహదపడుతుందని నిర్వాహకులు ఆకాంక్షించారు.

మూడవ బ్యాచ్ ప్రకటన: రేపటి నుండి మూడవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నట్లు ఈ వేదికపై అధికారికంగా ప్రకటించారు.

మహిళా సత్కారం: సమాజంలో వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న పలువురు మహిళలను గుర్తించి, వారిని ఘనంగా సత్కరించారు.

ఎం టి ఎఫ్ క్రాఫ్ట్స్ గ్యాలరీ ప్రారంభం: మహిళలు తయారు చేసిన హస్తకళలను ప్రోత్సహించే ఉద్దేశంతో మదర్ థెరెసా ఫౌండేషన్ నూతనంగా రూపకల్పన చేసిన "ఏంటీఎఫ్ క్రాఫ్ట్స్ గ్యాలరీ" ని ప్రారంభిస్తూ ఈ సందర్భంగా లోగో ఆవిష్కరించారు.

ముఖ్య అతిథులు: ఈ కార్యక్రమంలో మదర్ థెరెసా ఫౌండేషన్ అడ్మినిస్ట్రేటర్ అదూరి ఆరోగ్య రాణి, మాజీ ఎంపిటిసి చిత్తా రోస్లీనా, ఫౌండేషన్ నిర్వాహకులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, చిత్తా గిరి ప్రణీత రెడ్డి పాల్గొని ప్రసంగించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ వేడుకలో చిత్తా మేరీ ప్రజ్వల రెడ్డి, కశ్యం గురు లక్ష్మి, ఫౌండేషన్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎర్రచందనం స్మగ్లర్‌కు జైలు శిక్ష

**- జిల్లా పోలీసుల 'గుడ్ ట్రయల్ మానిటరింగ్' వ్యవస్థ విజయవంతం**



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్ . పర్యవేక్షణలో అమలు చేస్తున్న 'గుడ్ ట్రయల్ మానిటరింగ్' వ్యవస్థ ఫలితంగా ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో కోర్టు కీలక తీర్పును వెలువరించింది. తిరుపతి జిల్లా ఆర్ఎస్ఎస్ ఏడిజె కోర్టు న్యాయమూర్తి ఏ. నరసింహమూర్తి . ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులో నిందితుడికి 5 సంవత్సరాల కారాగార శిక్షతో పాటు రూ.3,00,000 (మూడు లక్షల రూపాయలు) జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 6 నెలల జైలు శిక్ష విధించారు. నిందితుడు ఏ1: తైడాల మధుసూదన్ మధు (33 సంవత్సరాలు) తండ్రి: తైడాల చిన్న స్వామి.. చిరునామా: గొల్లపల్లి హరిజనవాడ, దేవరకొండ గ్రామం, చిన్నగొట్టికల్లు మండలం, తిరుపతి జిల్లా. ఈ కేసు 2017 సంవత్సరంలో ఎర్రవారి పాలెం పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెం.20/2017గా నమోదు చేయబడింది. – ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్., మాట్లాడుతూ, "కోర్టు తీర్పు చట్టాన్ని ఉల్లంఘించే వారికి గుణపాఠం. జిల్లాలో అడవుల సంపదను కాపాడటానికి పోలీసులు దృఢ సంకల్పంతో ఉన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై మా పట్టు కొనసాగుతుంది" అని తెలిపారు.– ఈ కేసు విచారణ, పర్యవేక్షణ మరియు కోర్టు లైజనింగ్‌లో కృషి చేసిన బేతపూడి ప్రసాద్, డీఎస్పీ, చంద్రగిరి (పర్యవేక్షణ), ఏ. అమరనారాయణ -- స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, డి. గోపి– అప్పటి ఎస్ఐ, ఎర్రవారి పాలెం (దర్యాప్తు అధికారి), టి.వి. సత్యనారాయణ– సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎర్రవారి పాలెం, బి.వి. లోకేష్ -- ప్రస్తుత ఎస్ఐ, ఎర్రవారి పాలెం, హరినాథ్ -- కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్, డి. దుర్గాప్రసాద్ – కోర్టు కానిస్టేబుల్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. – సమష్టి కృషి వల్లే ఈ విజయాన్ని సాధించగలిగాం అని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో అక్రమ రవాణను ఉపేక్షించేది లేదని ప్రజలుకూడా సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## గర్భిణీ స్త్రీలకు ఎన్ఎస్ఎస్ ద్వారా పౌష్టికాహార పంపిణీ

**- ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర**



ప్రజాభూమి, వేంపల్లె
2026 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు "గివ్ టు గైన్" అనే థీమ్ ఆధారంగా స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్–1 ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార వస్తువులను పంపిణీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర తెలిపారు. సమాజంలో ఒకరికి ఒకరు సహాయం చేసుకునే భావన పెంపొందితే అందరికీ ప్రయోజనం కలిగి సమాజ అభివృద్ధికి దోహదం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పదిమంది గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార పదార్థాలను అందజేయడం ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు కందిపప్పు, వేరుశనగలు, బెల్లం, బాదంపప్పు, మునగాకు, క్యారెట్లు, నిమ్మకాయలు వంటి పౌష్టికాహార పదార్థాలను పంపిణీ చేసినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డా. ఎం. ఓబుల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె. సతీష్, కంప్యూటర్ విభాగాధిపతి ఎన్. కిరణ్మయి, టీబి సూపర్వైజర్ మధు, సీహెచ్ఓలు దేవి, శైలజ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం



ప్రజా భూమి అన్నమయ్య
మండల కేంద్రంలోని విశ్వ భారతి ఉన్నత పాఠశాలలో సోమవారం ఎస్సై గోల్కొండ శోభ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోల్కొండ శుభ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గుట్ట చూపెట్టొచ్చు పై అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా మీకు తెలిసిన వ్యక్తులు గాని తెలియని వ్యక్తులు గాని మీతో ఏదో విధంగా మాట్లాడడానికి ప్రయత్నించి ఎక్కడపడితే అక్కడ టచ్ చేస్తే వెంటనే మీరు భయపడకుండా మీ తల్లిదండ్రులకు గానీ, ఉపాధ్యాయులకు గాని, పోలీసులకు గాని సమాచారం అందించాలన్నారు. ఒకవేళ మీకు చెప్పడానికి భయమైనట్లయితే వెంటనే 1098, 112 అనే నంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ మొబైల్ ఫోన్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకొని శక్తి ఆప్ పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు తినుబండారాలు ఇస్తే వాటిని తీసుకోకూడదన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ ధీరజ్ రిలీజ్ చేసిన గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై వీడియో ను విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రఘునాథ రాజు, హెడ్ మాస్టర్ రవీంద్ర, శక్తి టీం పీరమ్మ, సాగర్ రెడ్డి, రామంజులు రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్

మంగళవారం, మార్చి 10, 2026





## మచిలీపట్నంలో ఓపెన్ స్కూల్ పరీక్షా కేంద్రాల తనిఖీ

### చేసిన కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి U.V. సుబ్బారావు

మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి)

మచిలీపట్నంలోని పలు ఓపెన్ స్కూల్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరును మరియు విద్యార్థులకు కల్పించిన వసతులను ఆయన స్వయంగా పరిశీలించారు.తనిఖీ చేసిన కేంద్రాలు: సి.పి.ఎం హై స్కూల్ (చిలకలపూడి),భాష్యం ఈఎం హై స్కూల్ (పరసుపేట) ,ప్రభుత్వ రాంజీ హై స్కూల్ , శ్రీ చైతన్య టెక్నో హై స్కూల్ (భాస్కరపురం), సెయింట్ జాన్స్ ఈఎం హై స్కూల్ (చిలకలపూడి)ఈ సందర్భంగా డి.ఇ.ఓ మాట్లాడుతూ, పరీక్షలు పారదర్శకంగా, ఎటువంటి అక్రమాలకు తావులేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు తాగునీరు, వెలుతురు వంటి కనీస సౌకర్యాల్లో లోటు ఉండకూడదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పలువురికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరామర్శ

అవనిగడ్డ/ కోడూరు ప్రజాభూమి ప్రతినిధి:

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సోమవారం కోడూరు మండలంలో పలువురిని పరామర్శించారు. మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో గ్రామ ప్రముఖులు, గ్రామ మాజీ మునసబు విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సూర్యనారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించారు. తమ కుటుంబంతో వారికి ఉన్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. సూర్యనారాయణ మృతి పట్ల తన ప్రగాఢ సంతా పాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. తన తండ్రి మండలి వెంకట కృష్ణారావుతో సూర్యనారాయణ ఉన్న చిత్రపటాన్ని వారికి అందచేశారు. మండల పరిధిలోని ఉల్లిపాలెంలో గ్రామ ప్రముఖులు కోట ముత్తయ్య కుమారుడు పాపారావు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామ ప్రముఖులు సిద్దినేని ధర్మరాజు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జ్ఞాన సుందరరావు తల్లి మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. పూషడపు రాధాకృష్ణ మృతి చెందగా, వారి కుమారులు భాను మూర్తి, సాంబశివరావులను పరామర్శించారు. ఐ-టీడీపీ కన్వీనర్ రాజేష్ కు పరామర్శకోడూరు శివారు స్వతంత్రపురంలో కోడూరు మండల ఐ-టీడీపీ కన్వీనర్, మాజీ తెలుగు యువత అధ్యక్షులు వేములపల్లి రాజేష్ మాతృమూర్తి మాధురి ఇటీవల మృతి చెందగా ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాధురి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. మాజీ ఉప సర్పంచ్ స్వర్గీయ కొక్కిలిగడ్డ శ్రీమన్నారాయణ భార్య, మురళి మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ డీసీ వైస్ చైర్మన్లు గుడిసేవ సూర్యనారాయణ, కాగిత రామారావు, మాజీ ఎంపీపీ మాచర్ల భీమయ్య, పూతబోయిన సీతారత్న సాయిబాబు ఉన్నారు.









## జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

### -ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోడూరు పార్టీ కార్యాలయంలో సమీక్ష

### -విశ్వనాథపల్లి శిబిరం సందర్శన



అవనిగడ్డ/ కోడూరు. ప్రజాభూమి ప్రతినిధి

జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం కోడూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అత్యధిక సభ్య త్వాలు నమోదు చేసిన బచ్చు వెంకటేష్, జరు గు పోతురాజు, పూతబోయిన కరుణ కుమా ర్, తదితరులను అభినందించారు. సభ్యత్వ నమోదు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో రెన్యూవల్స్, నూతన సభ్యత్వాల లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం కోడూరు మండలం విశ్వనాథపల్లిలో సభ్య త్వ నమోదు శిబిరాన్ని సందర్శించారు. అక్కడి సాధకులను అభినందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, పార్టీ మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ కోట సుబ్బారావు, జిల్లా పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత, పార్టీ నాయకులు పూతబోయిన సీతారత్న సాయిబాబు, ముద్దినేని చంద్రరావు, కాగిత రామారావు, గుడిసేవ సూర్యనారాయణ, ఇజ్జినేని శివాజీ, నియోజకవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ కొండవీటి శివరాం, జరుగు ఆదినారాయణ, కొల్లి చినబాబు, బచ్చు పూర్ణచంద్రరావు, అప్పికట్ల వినోద్, చిట్టిప్రోలు ఉత్తేజ్, పూతబోయిన రత్న కుమార్, సనకా జగన్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లాలో మై భారత్ ఆధ్వర్యంలో కే లో ఇండియా అస్మిత ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే నిర్వహణ

మచిలీపట్నం టౌన్ ప్రజాభూమి ప్రతినిధి



కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మేరా యువభారత్ మై భారత్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా కే లో ఇండియా వారి అస్మిత ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది 13 సంవత్సరాల కింద వయసుగల గర్ల్స్ ను మరియు 13 నుంచి 18 సంవత్సరాల లోపు ఉన్న గర్ల్స్ ను మరియు 18 సంవత్సరాలు పైబడిన అమ్మాయిలకు షార్ట్రన్ 400 మీటర్ 200 మీటర్ 100 మీటర్లను పోటీలు నిర్వహించి గెలిచిన 30 మంది విజేతలకు మెడల్స్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సాయి డిపార్ట్మెంట్ అథ్లెటిక్ కోచ్ దేవత్ ద కార్డ్ , మాతి అరుణ స్పోర్ట్స్ జనరల్ సెక్రెటరీ , బి సత్యనారాయణ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ , ఆర్ ఐ రాఘవరావు, డిస్టిక్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఝాన్సీ లక్ష్మి ఎన్జీవో ఆకూరి శ్వేత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారు విధులు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి గెలిచిన అభ్యర్థులకు మెడల్స్ అందజేయడం జరిగింది.

## సీఎం జోక్యం చేసుకొని బ్రిడ్జి నిర్మాణం పూర్తికి నిధులు కేటాయించాలి

### రాస్తారోకోలో రైల్వే అండర్ బ్రిడ్జి సాధన కమిటీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి డిమాండ్



ప్రజాభూమి, కడప సిటీ:

కడప నగరం ఎర్రముక్కపల్లి విశ్వనాథపురం మధ్య ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి పెండింగ్లో ఉన్న నిర్మాణానికి పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని నిధులు విడుదల చేయాలని రైల్వే అండర్ బ్రిడ్జి సాధన కమిటీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సోమ వారం నాడు కడప నగరంలోని విశ్వనాథపురం రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద సాధన కమిటీ ఆ ధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ రాస్తారోకోను ఉద్దేశించి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం ఆగిపోయి పెండింగ్లో ఉందని దీనికి తక్షణమే నిధులు కేటాయించి పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పిలాపరంలో గంటల్లో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం కడప నగరంలో పెండింగ్లో ఉన్న బ్రిడ్జి పట్ల ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచి పెద్ద ఎత్తున పన్నుల రూపంలో నిధులు వసూలు చేస్తోందని, కానీ మూడున్నర కోట్ల రూపాయల నిధులు విడుదల చేయటంలో జాప్యం చేయడం సమంజసం కాదన్నారు.జిల్లాలో ఉన్న ఉన్నత స్థాయి అధికారులందరికీ గత రెండు నెలలుగా విజ్ఞప్తి చేస్తున్నా ఇప్పటివరకు స్పందించకపోవడం సరైనది కాదన్నారు.35 గ్రామాలు,50 వేల మంది ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్య పరిష్కారం పట్ల నిర్లక్ష్యం తగదని ఆయన హెచ్చరించారు. కార్పొరేషన్ అధికారులు కౌన్సిల్లో మూడున్నర కోట్ల రూపాయల నిధులు మంజూరుకు తీర్మానం చేశామని చెప్పడం కేవలం మభ్యపెట్టే చర్యలు మాత్రమేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. కడప జిల్లా అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు ఇస్తామని సీఎం చెప్పిన మాటల్లో వాస్తవం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ప్రజల ఇబ్బందులను గుర్తించి తక్షణమే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని కోరారు. మార్చి 30 లోపు నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించకపోతే రిలే నిరాహార దీక్షలు చేపట్టడానికి సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. అప్పటికి కూడా సమస్య పరిష్కారం చేయకపోతే రైల్ రోకో లు,నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టే ప్రయత్నం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష బ్రిడ్జి సాధన కమిటీ నాయకులు రామ్మోహన్, దస్తగిరిరెడ్డి, నరసింహ, తిమ్మయ్య,రాజారెడ్డి, శ్రీరాములు,రామ్మోహన్ రెడ్డి, వీరబ్రహ్మం,నాగేశ్వరరావు, విజయమ్మ, అంకమ్మ, భవాని, లక్ష్మీ, యశోద,శివమ్మ,రవి, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రపరిచిన గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం :

జిల్లాలోని రాజకీయ పార్టీలు వారి తరపున బూతు స్థాయి ఏజెంట్లను వెంటనే నియమించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయ ప్రాంగణంలోని జిల్లా ఈవీఎంల గోదామును రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ చేశారు.గోదాములో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రములు భద్రపరిచిన షట్టర్ కు వేసిన తాళములు సరిగా సీలు ఉన్నాయా లేదా పరిశీలించి అందుకు సంబంధించిన రిజిస్టర్లో సంతకాలు చేశారు. గోదాముకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు సజావుగా ఉన్నాయా లేదా విచారించారు. అనంతరం అక్కడే జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో 1769 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అన్ని పోలింగ్ కేంద్రాలకు బూత్ స్థాయి ఏజెంట్లను ప్రతి ఒక్క రాజకీయ పార్టీ నియమించుకోవలసి ఉందన్నారు. ఇప్పటివరకు తెలుగు దేశం పార్టీ 1190 మంది ఏజెంట్లను నియమించిందన్నారు. గన్నవరం, అవనిగడ్డలో నియోజకవర్గాలలో ఇంకా ఎవరిని నియమించలేదన్నారు.అలాగే వైఎస్ఆర్సిపి మొత్తం 965 మంది ఏజెంట్లను నియమించిందని, గుడివాడ, అవనిగడ్డ, పెనమలూరు నియోజకవర్గాలలో ఇంకా ఎవరిని నియమించలేదన్నారు. ఇక మిగిలిన భారత జాతీయ కాంగ్రెస్, సిపిఐఎం, బిజెపి, బీఎస్పీ, జనసేన పార్టీలు 7 నియోజకవర్గాలకు ఇంకా ఎవరిని ఏజెంట్గా నియమించలేదన్నారు.ఇకనైనా రాజకీయ పార్టీల ప్రతినిధులు వారికి సంబంధించి నియోజకవర్గాల వారీగా బూత్ స్థాయి ఏజెంట్లను వెంటనే నియమించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీలో తమ వంతు సహకారం అందించాలని కోరారు ఈ తనిఖీలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, ఈవీఎం నోడల్ అధికారి మార్కెటింగ్ ఏడి నిత్యానందం, టిడిపి బిజెపి వైఎస్ఆర్సిపి బి ఎస్ పి పార్టీల ప్రతినిధులు దాసు, పివి గజేంద్రరావు, సిలార్ దాదా, బాలాజీ తదితర అధికారులు పాల్గొన్నారు.

## మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని గుంత బజార్ సమీపం లో ఉన్న ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగం గా తెల్లవారుజామున నుండి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభి షేకం,లింగాష్టకం తదితర పూజా కైంకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసా దాలను భక్తులకు అంద జేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు ఎండో మెంట్ సిబ్బంది ఆలయ నిర్వాహకు లు తదితరులు పాల్గొన్నారు.



## చిత్ర జగతిలో పున్నమి రేడు సింగిల్ స్ట్రోక్ ఆర్టిస్ట్ దామెర్ల రామారావు

### – కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కే. రాంజీ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

ఆధునిక చిత్రకళ పేరు చెప్పగానే గుర్తొచ్చే పేరు కేరళకు చెందిన రాజా రవివర్మ అని ఆయనతో సమానమైన ప్రతిభ ఉన్న తెలుగు చిత్రకారుడు దామెర్ల రామారావు మాత్రమే నని కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రాంజీ కొనియాడారు.ఆంధ్ర శైలి చిత్ర లేఖనానికి మార్గదర్శకుడైన దామెర్ల రామారావు 129 వ జయంతి, మచిలీపట్నం ఆర్ట్ అకాడమీ ( మా) 11వ వార్షికోత్సవం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం కృష్ణాజిల్లా మచిలీపట్నం సన్ స్టార్ స్కూల్లో ఒకరోజు ఆర్ట్ వర్క్ షాప్, జిల్లాస్థాయి చిత్రకళా పోటీలలో విజేతలైన బాల బాలికలకు బహుమతుల ప్రధానం, ప్రముఖ చిత్ర కళాకారుల పెయింటింగ్స్ ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె .రాంజీ తొలుత ప్రసంగిస్తూ, చిత్రించిన ప్రతీది గొప్ప బొమ్మా కాదు, చిత్రించే ప్రతీవాడూ గొప్ప చిత్రకారుడు కాలేడన్నారు .కేవలం దామెర్ల రామారావు వంటి మహనీయులు చేసిన పని కాలానికి కట్టుపడనిదన్నారు. మనిషి మనసుకు శాంతినివ్వడానికి ఇవ్వబడినదని, మనిషి ఎల్లకాలం ఉండడు. గొప్ప కళ ఎప్పటికీ ఉంటుం దన్నారు. ఆ కళ తనున్నంత కాలం తన సరసన ఆ మనిషి పేరును నిలిపి పెడుతుందన్నారు అనంతరం కడప యోగి వేమన యూనివర్సిటీ ఫైన్ ఆర్ట్స్ విభాగపు ప్రొఫెసర్ మృత్యుంజయరావు మాట్లాడుతూ, చిత్రకళావైభవానికి వన్నెతెచ్చిన చిత్రకారుడు దామెర్ల రామారావు జయంతి సభ ఘనం గా నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు .తెలుగు జాతి చిత్రకళావైభవానికి వన్నెతెచ్చిన చిత్రకారుల్లో దామెర్ల రామారావు ఒకరని అంతటి కళాకారుడు జీవించింది 28 ఏళ్ల అతి కొద్ది కాలమైనా.. ఆ కొద్ది కాలంలోనే చిత్రకళకు ఆయన చేసిన సేవ మరువలేనిదన్నారు. తర్వాత మచిలీపట్నం ఆర్ట్ అకాడమీ ( మా ) సభ్యులు ప్రముఖ మ్యుజిషియన్ చిత్రకారులు కోసూరు మాధవ్ మాట్లాడుతూ, గత 11 ఏళ్లుగా తమ అకాడమీ కార్యదర్శి బి ఎస్ వి రమేష్ తో కలసి పలు కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్ధమాన చిత్రకారులను ప్రోత్సాహించి వారి ప్రతిభను మరింతగా సానబట్టడమే తమ అకాడమీ ప్రధాన లక్ష్యమన్నారు. అనంతరం దామెర్ల రామారావు స్మారక అవార్డును మచిలీపట్నం ఆర్ట్ అకాడమీ సభ్యులు కోసూరు మాధవ్ కు అందచేసి ఆయనను ఘనంగా సత్కరించారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మృత్యుంజయరావు, కృతివెన్ను జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయురాలు స్వర్ణలత, గూడూరు జడ్పీహెచ్ఎస్ టీచర్ అరుణ, తెలుగు సినీ చిత్ర పరిశ్రమలో ఆర్ట్ డైరెక్టర్ చిత్రకారులు కోటి, రాజమండ్రికి చెందిన రిటైర్డ్ డ్రాయింగ్ టీచర్ కరణం నూకరాజు, కాకినాడ జిల్లా కిర్లంపూడికి చెందిన వైవిద్య వాష్ డ్రాయింగ్ చిత్రకారులు కె. నాగేశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ నందం రామారావు , సెన్సార్ బోర్డు మెంబర్ వడ్డీ ఓం ప్రకాష్, తులసి హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ చేస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ ఆ సంస్థ నిర్వాహకులు బొడ్డు తులసి రామ్ తదితరులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందచేశారు . ఈ కార్యక్రమంలో క్రిష్ణా యూనివర్సిటీ రిజిస్ట్రర్ ఉషా, మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా న్యూస్ జర్నలిస్ట్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ ( పెన్ యూనియన్ ) రాష్ట్ర అధ్యక్షులు , సీనియర్ జర్నలిస్ట్ బడే ప్రభాకరరావు, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వడ్డీ జితేంద్ర, నాగేశ్వరమ్మ లక్ష్మీ కుమారి ఉషా లక్ష్మి రాంబాబు సత్యదేవ్ నూకరాజు శర్మ మోహన ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించలేని వారు విమర్శలు చేయడం ఆశ్చర్యకరం



### -అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

### దూరులో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా తారు రోడ్డు నిర్మాణం ప్రారంభం

అవనిగడ్డ/ కోడూరు ప్రజాభూమి ప్రతినిధి

ఉపాధి నిధులు రూ.22లక్షలతో ఎస్సీ కాలనీలో ప్రధాన రహదారి నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యేకోడూరు: సమస్యలు పరిష్కరించలేని వారు విమర్శలు చేయడం ఆశ్చర్యకరమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం కోడూరు ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ముందడుగు రోడ్డు వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.22 లక్షలతో పల్లె పండుగ కార్యక్రమం కింద 400 మీటర్ల తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ పనులకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రత్యేక పూజలు చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మౌలిక సౌకర్యాల కల్పన విస్మరించిన వాళ్ళు ఇప్పుడు ఎదురు దాడి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు నియోజకవర్గంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా రూ.56కోట్ల 969లక్షలతో రహదారులు నిర్మించినట్లు తెలిపారు. సాస్కి నిధులు రూ.14.57కోట్లతో గ్రామీణ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. రూ.6.45కోట్లతో నియోజకవర్గంలోని 16 ఆర్.అండ్.బీ రోడ్లకు మరమ్మత్తులు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కనిపించడం లేదా? ఇదంతా అభివృద్ధి కాదా? అని ప్రశ్నించారు. ఐదేళ్లు రోడ్లను పట్టించుకోకుండా దుస్థితి తెచ్చింది కాక ఇప్పుడు విమర్శలు చేస్తున్నారా? అని ప్రశ్నించారు. దినదినగండంగా ఉన్న అవనిగడ్డ-కోడూరు ప్రధాన రహదారి నిర్మాణం తమ ప్రభుత్వంలో పూర్తి చేశామన్నారు. కోడూరులో ఎస్సీ, ఎస్టీ, బీసీలు నివసించే ఈ ప్రాంతంలో ప్రధాన రహదారి నిర్మాణాన్ని గత పాలకులు ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. తమ కూటమి ప్రభుత్వం గ్రామాల అనుసంధాన రోడ్లు కూడా పునర్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయిస్తోందన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోక విధ్వంసానికి గురైన అన్ని రహదారులను పునర్ నిర్మిస్తామని, మరిన్ని నూతన రోడ్లు కూడా నిర్మిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. తమ కూటమి ప్రభుత్వం ప్రధానంగా రహదారుల అభివృద్ధి, వ్యవసాయ రంగ పురోగతిపై దృష్టి సారించినట్లు తెలిపారు. గత పాలకులు జలవనరుల శాఖలో ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టని కారణంగా ఔట్ ఫాల్ స్లూయిజులు పూర్తిగా శిధిలావస్థకు చేరాయన్నారు. కనీసం గ్రీజు పెట్టకపోవటంతో అనేక లాకుల గేట్లు తుప్పు పట్టి చిల్లులు పడ్డాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గంలోని అన్ని పంట కాలువలు, మురుగు కాలువల్లో తూటికాడ, గుర్రపుడెక్క తొలగించి, దాదాపు అన్ని లాకులకు నూతన గేట్లు ఏర్పాటు చేసి, నీటి సంఘాలు నియమించి సాగు రంగానికి పునర్జీవం కల్పించామన్నారు. ఇచ్చిన ప్రతి హామీ కచ్చితంగా అమలు చేస్తామని, ఔట్ ఫాల్ స్లూయిజుల పునర్నిర్మాణంపై తమ కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. గత ప్రభుత్వంలో ఔట్ ఫాల్ స్లూయిజుల సమస్యపై తహసీల్దారుకు అర్జీ ఇస్తామంటే పోలీస్ కవాతులు, హెచ్చరిక ప్రకటనలు, హౌస్ అరెస్టులతో భయానక వాతావరణం సృష్టించిన వాళ్ళు కనీసం ఆ సమస్య పరిష్కారం చేయలేదన్నారు. సమస్యలు పరిష్కరించలేని వాళ్ళు విమర్శలు చేయడం ఆశ్చర్యకరం అన్నారు. విధ్వంసం అంతా చేసి వేరొకరిపై బురదజల్లే ప్రయత్నాలు విడ్డూరం అన్నారు. జగనన్న కాలనీల పేరుతో నివాసయోగ్యం కాని స్థలాలతో లే-ఔట్లు వేసి చేసిన అవినీతిపై విచారణ త్వరలో బయటకు వస్తుందన్నారు. ఇవన్నీ ప్రజలు గమనించి వారిని పారద్రోలి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. దార్శనీకుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వాన, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వాన కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దిశగా పయనిస్తుందని, ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి చేసేందుకు శతవిధాల అహర్నిశలు పని చేస్తున్నామని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రకటించారు. ముందుగా భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ డీఈఈ పగడాల సురేష్ బాబు, మాజీ ఎంపీపీ పెద్ది భాస్కరరావు, పీఏసీఎస్ చైర్మన్లు మర్రె గంగయ్య, పూతబోయిన కరుణకుమార్, కోట సుబ్బారావు, గ్రామ ప్రముఖులు, వార్డ్ సభ్యులు వెన్నా ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్లు మంగళగిరి శ్రీనివాసరావు, జరుగు ఆదినారాయణ, మాజీ డీసీ వైస్ చైర్మన్లు గుడిసేవ సూర్యనారాయణ, కాగిత రామారావు, మాజీ సర్పంచ్ ఇజ్జినేని శివాజీ, సీనియర్ నాయకులు ముద్దినేని చంద్రరావు, జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, పార్టీ నాయకులు పూతబోయిన సీతారత్న సాయిబాబు, పూతబోయిన రత్నకుమార్, కొల్లి చినబాబు, బచ్చు వెంకటేష్, జరుగు పోతురాజు, చిట్టిప్రోలు ఉత్తేజ్, బచ్చు పూర్ణచంద్రరావు, అప్పికట్ల వినోద్, సనకా జగన్, నియోజకవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ కొండవీటి శివరాం తదితరులు పాల్గొన్నారు.



Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

# లేబర్ కోడ్ లు అమలు అయితే శ్రామిక మహిళలకు తీవ్ర నష్టం



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

ఏప్రిల్ ఒకటి నుండి లేబర్ కోడ్ లు అమలు అయితే శ్రామిక మహిళలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని రిటైర్డ్ జిల్లా జడ్జి అడబాల లక్ష్మి ఆందోళన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్లు రద్దు చేసి 29 కార్మిక చట్టాలను కొనసాగించాలని ఆమె కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శ్రామిక మహిళా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సదస్సులో ఆమె ముఖ్యవక్తంగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మిక చట్టాలు ఎవరి దయాభిక్ష కాదని, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులని ఆమె తెలిపారు. కార్మిక చట్టాల అమలు అంతంత మాత్రంగానే ఉందని, అలాంటి చట్టాలు కూడా లేకపోతే కార్మిక వర్గం ప్రత్యేకించి శ్రామిక మహిళల పరిస్థితులు ఇంకా దిగజారిపోతాయని ఆమె ఆవేదన వెలిబుచ్చారు. కార్మిక చట్టాల పరిరక్షణ కోసం శ్రామిక మహిళలు ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు. ఇంకా ఈ సదస్సులో ఏ.పీ ఎన్జీవో అసోసియేషన్ మాజీ జిల్లా నాయకురాలు కాగిత నాగమణి మాట్లాడుతూ స్త్రీ, పురుష సమానత్వం ఇంకా మన దేశంలో రాలేదని అనేక రంగాలలో మహిళలు వివక్షత ఎదుర్కొంటున్నారని ఆమె తెలిపారు. పని ప్రదేశాలలో మహిళలు వేధింపులు, అసమానతలను ఎదుర్కొంటున్నారని ఆమె తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మహిళలకు కొన్ని హక్కులు కల్పించినప్పటికీ,కొంత అభివృద్ధి చెందినప్పటికీ మహిళలు అనుకున్న స్థాయిలో అభివృద్ధి చెందలేదని తెలిపారు. మహిళా సాధికారికత కోసం మహిళలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. ఇంకా ఈ సదస్సులో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు కె.రమాదేవి మాట్లాడుతూ నేడు సమాజంలో మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు యువత బానిసలైపోతున్నారని తెలిపారు. విద్యార్థులు, యువతే దేశానికి సంపదని అలాంటి దేశ సంపద ఈరోజు మద్యం వల్ల నిర్వీర్యం అవుతుందని ఆందోళన వెలిబుచ్చారు. మద్యం,గంజాయి మత్తుకు బానిసైన యువత మహిళలపై దాడులు అత్యాచారాలకు తెగబడుతున్నారని ఆమె ఆవేదన వెలుగుచ్చారు.

ప్రభుత్వాలు మద్యాన్ని ఆదాయ వనరుగా చూడకూడదని అన్నారు. ఇంకా ఈ సదస్సులో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహిళా విభాగం అధ్యక్షురాలు బండి భవాని, హాస్టల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు ఎస్.లక్ష్మి కుమారి మాట్లాడుతూ ఈ రోజున ప్రభుత్వాల కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానం వలన శ్రామిక మహిళలు శ్రమదోపిడికిగురవుతున్నారని అన్నారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వారు కోరారు. స్కూల్ స్వీపర్స్ యూనియన్ నాయకురాలు ఎస్.కృష్ణవేణి మాట్లాడుతూ స్కూల్ స్వీపర్లు, శానిటేషన్ వర్కర్లు అతి తక్కువ వేతనాలతో వెట్టిచాకిరిలో మగ్గుతున్నారని నెలకు 4000 6000 జీతాలతో ఎలా బ్రతుకుతారని ఆమె ప్రశ్నించారు? స్కూల్స్ స్వీపర్లు, శానిటేషన్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు. వెంకటేశ్వరరావు, ఏలూరు నగర అధ్యక్షులు బి.సోమయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లేబర్ కోడ్ల నేపథ్యంలో శ్రామిక మహిళల స్థితిగతులు అనే అంశంపై ఆదివారం నాడు ఐ.ఎఫ్. టి.యు జిల్లా కార్యాలయంలో సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు శ్రామిక మహిళా కన్వీనర్ కే.విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. వివిధ రంగాలకు చెందిన యార్డు హమాలి వర్కర్స్, ఆశా వర్కర్స్, అంగన్వాడి వర్కర్స్, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ కార్మికులు, హాస్టల్ వర్కర్స్, స్కూల్స్ స్వీపర్లు, శానిటేషన్ వర్కర్లు, ఇంటి పని వార్లు,ముగ్గు అమ్మకం వర్కర్లు,వీధి వ్యాపారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# ఘనంగా చాముండేశ్వరి దేవి దశమ వార్షికోత్సవం

## విశేషంగా సహకారం అందించిన దాతలు



ప్రజా భూమి ప్రతినిధి–వేలేరుపాడు

మండలంలోని భూదేవిపేట గ్రామంలో స్వయంభుగా వెలసిన భూగర్భవాసిని శ్రీ శ్రీ శ్రీ చాముండేశ్వరి దేవి దశమ వార్షికోత్సవం వేడుకలను ఆలయ అర్చకులు నందీశ్వర శర్మ, ఆలయ ధర్మకర్తలు భూమా శ్రీధర్, దుర్గ దంపతుల ఆధ్వర్యంలో ఐదు రోజులు ఘనంగా నిర్వహించారు. పదో వార్షికోత్సవం సందర్భంగా పండితులు శ్రీరామ్ సమక్షంలో ఏడుగురు బ్రాహ్మణులతో చండీ పారాయణం, చండీ హోమం, నవగ్రహ హోమం సుబ్రహ్మణ్యం హోమం, రుద్ర హోమం, శివ కళ్యాణం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం, సీతారాముల కళ్యాణం, వివిధ అభిషేకాలు తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఈనెల 5 తేదీ నుండి 9 వరకు ఐదు రోజులు నిర్వహించారు. చివరి రోజు సోమవారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

**విశేషంగా దాతల సహకారం**

వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు దాతలు విశేషంగా సహకారం అందించారు. జంగారెడ్డిగూడెంకు చెందిన కొనగళ్ళ సోంబాబు, తాళ్లి రఘు, నల్లమిల్లి ఆదిరెడ్డి, శీమకుర్తి శ్రీనులు కుటుంబ సమేతంగా వచ్చి శివపార్వతులు, వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, సీతా రామ లక్ష్మణ ఆంజనేయ స్వాముల పంచలోక ఉత్సవ విగ్రహాలను ఆలయానికి అందించారు. 5000 విలువచేసే నాగాభరణంను భూదేవిపేట గ్రామానికి చెందిన పసుపులేటి వెంకన్న దంపతులు ఆలయానికి ఇచ్చారు. సోమవారం నిర్వహించిన అన్న సమారాధనకు ప్రతాపనేని వెంకట సత్యనారాయణ 10116 రూపాయలు, కామినేని రేణుకాదేవి 5001 రూపాయలు ఇచ్చారు. మల్లారెడ్డి ప్రసాద్, మల్లారెడ్డి నరేంద్ర, చెంపాటి మంగరాజు, మంగా చెన్నారావు కలిసి 40వేల రూపాయల విలువచేసే నాగపడక అందించారు. అలాగే చాముండేశ్వరి దేవికి వెండి ఆభరణం చేయించడానికి పాలడుగుల సురేంద్ర, మామిడి మధు, గుద్దేటి భాస్కర్, శీమకుర్తి ఉమా ఒక్కొక్కరు 100 గ్రాములు, పసుమర్తి కృష్ణ, పాలడుగుల గంగాధర్ చేరో 50 గ్రాముల వెండిని ఇస్తామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

## వారం రోజుల్లో ఇంటి పన్నుల వసూళ్లు పూర్తి చేయాలి

తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్నుల వసూళ్లను వారం రోజుల్లోగా వంద శాతం పూర్తి చేయాలని ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్దేశించిన గడువులోగా బకాయిలతో సహా పన్నులన్నీ వసూలు చేయాలన్నారు. డిప్యూటీ ఎంపీడీఓ కే.ఎస్. వీరన్న మాట్లాడుతూ, పన్నుల వసూలులో అలసత్వం వహించకూడదని, క్షేత్రస్థాయి లో సిబ్బంది సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని చేరుకోవా లని సూచించారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి అవగాహన కల్పించి, బకాయిలు చెల్లించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తుమ్మా సంస్థ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

రంజాన్ మాసం సందర్భంగా తాళ్లపూడి మండలంలోని అన్నదేవరపేట మసీదులో తుమ్మా ఆధ్వర్యంలో జనాబ్ మీర్జా అన్వర్ బేగ్ సౌజన్యంతో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ శాసనమండలి చైర్మన్ ఎంఏ షరీఫ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నూర్ బాషా సాధికార కమిటీ అధ్యక్షులు షేక్ సుభాన్ లు హాజరై వారి చేతుల మీదుగా 73 మంది అర్హులైన ముస్లింలకు రంజాన్ తోఫా కిరాణా కిట్లను అందజేశారు. తుమ్మా ప్రధాన కార్యదర్శి ఎం.డి. నజీర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు షేక్ షరీఫ్, జిలాని, నూర్ బాషా సంఘం నాయకులు ఇస్మాయిల్, సూరా సాహెబ్, తుమ్మా దాయి అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురంలో ఫుడ్ సేఫ్టీ అధికారులతో సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి–అమలాపురం

అమలాపురం ఏబిసిడి ఫుడ్ కోర్ట్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి రాములు మరియు రుకో రీ పర్పస్ యుజ్డ్ కుకింగ్ ఆయిల్ సిబ్బంది విచ్చేసి అమలాపురంలో ఉన్న రెస్టారెంట్స్ హోటల్స్ యాజమాన్యం వారితో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి రెస్టారెంట్స్ యూనియన్ అధ్యక్షులు నల్లా పవన్ కుమార్ అధ్యక్షతన జరిగిందని దీనికి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్య వరప్రసాద్ మరియు రెస్టారెంట్స్ యజమానులు అందరూ పాల్గొనడం జరిగింది, ఈ సమావేశంలో ఫుడ్ సేఫ్టీ అధికారి రాముడు ప్రభుత్వం వారు రెస్టారెంట్స్, హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ లో ఉపయోగించిన ఆయిల్ ని అవుట్సోర్సింగ్ వారికి కాంట్రాక్ట్ ఇవ్వడం జరిగిందని. వారు ఈ ఆయిల్ని కలెక్ట్ చేసి బయో డీజిల్ను తయారు చేసే విధంగా వారి ఆయల్ని ఉపయోగిస్తున్నారు. కావున రెస్టారెంట్లో మిగిలిన ఆయిల్ ని రూకో వారు ఇచ్చిన టిన్స్ లో భద్రపరిచి ఉంచితే ప్రతి నెల వారు తగు రేట్ కి ఆయన్ని కలెక్ట్ చేసి తీసుకెళ్తారని ఈ రకంగా ఫుడ్ క్వాలిటీ దృశ్య, ప్రజల ఆరోగ్య దృశ్య యూజ్డ్ ఆయిల్ ని రుకో వారికి ఇవ్వాలని రూకో నుండి వచ్చిన ప్రతిని ధులు కోరారు,తదుపరి రెస్టారెంట్స్ యాజమాన్యం వారు అనేక సమస్యలు,విషయాలు మీద చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ సెక్రటరీ కోకా రాంబాబు ,ఎబీసీడీ ఫుడ్ కోర్ట్ కార్తీక్, జీకే గ్రాండ్ హోటల్ వంశీ, శ్రీకర రెస్టారెంట్ బాబి, కోకాస్ హోటల్ శేఖర్ ,బొండం బాబాయ్ హోటల్ సంతోష్ కుమార్ సత్కార్ హోటల్ రాజేష్, హ్యాపీ హోవర్ సురేష్ ,తార హోటల్ హరిబాబు , దుర్గాస్ హోటల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం మండలం పరిమితడక పామాయిల్ తోటలో గేదెపై దాడి చేసిన పెద్దపులి



ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం పరిమితడక గ్రామ సమీపంలో ఉన్నా పామాయిల్ తోటలో కట్టి ఉన్న గేదెపై పులి దాడి చేసిన సంఘటనలో గేదె మృతి చెందింది. ఆదివారం రాత్రి జరిగిన పెద్దపులి పాడి గేదెపై దాడి చేసిన సంఘటనతో ఆ ప్రాంతమంతా ఉలిక్కిపడింది. గత వారం రోజులుగా పులి సంచారంతో ఏలేశ్వరం మండలం మర్రి వీడు పంచాయతీలోని కంబాల పాలెం అడ్డతీగల మండలం డి. కృష్ణవరం తిమ్మాపురం తదితర గ్రామాలలో పెద్ద పులి సంచారంతో ఆవు దూడ తో పాటు ఆదివారం రాత్రి జరిగిన పరిమితడక లోని పామాయిల్ తోటలో పెద్ద పులి గేదెను చంపిన సంఘటనతో ఆ ప్రాంతలాల్లో నివాసం ఉంటున్న ప్రజలు భయం గుప్పెట్లో పెట్టుకొని జీవిస్తున్నారు. ఈ సంఘటన జరిగిన విధానం పై గ్రామ పెద్దలు టిడిపి ఇన్చార్జ్ రాజు సహకారంతో అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడం తో సోమవారం సంఘటన స్థలాన్ని ఏలేశ్వరం అటవీ శాఖ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు పోలీస్ అధికారులు పరిశీలించి పులి సంచరించిన ప్రాంతాలలో పులి అడుగులను (నమూనాలను) సేకరించి నిర్ధారించారు. పులి ఆ ప్రాంతం నుండి రాజవొమ్మంగి మండలం బొర్నగూడెం అటవీ ప్రాంతానికి వెళ్లినట్లు అధికారులు పులి మెడలో ఉన్న జియో టాక్ ఆధారంగా వెల్లడించారు. ఏది ఏమైనప్పటికీ పులి సంచారంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రాత్రి సమయంలో ఎవరు ఒంటరిగా బయటకు వెళ్ళద్దని అటవీ శాఖ అధికారులతో పాటు ఇతర అధికారులు ప్రజలను ఈ సందర్భంగా హెచ్చరించారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతే లక్ష్యంగా పనిచేస్తా...

## కాకినాడ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రాచర్ల రమేష్

ప్రజాభూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణం కి చెందిన రాచర్ల రమేష్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీగా నియమితులైయ్యారు ఈసందర్భంగా, ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబుని కిర్లంపూడి లో ఆయన నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా రమేష్,ని ముద్రగడ గిరిబాబు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలుపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ విజయం కోసం కష్టపడి పని చేస్తానని నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతపై అంకితభావం పనిచేస్తానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.పట్టణ వైసిపి పార్టీ అద్యక్షులు సిడగం వెంకటేశ్వర రావు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ , పేకల జాన్ బాబు, సఖిరెడ్డి బుజ్జి , లోగేష్ శేఖర్,సిరిపు రపు రాజేష్,లు రాచర్ల రమేష్ ను అభినందించిన వారిలో ఉన్నారు.



## రానున్న ఏసకాలంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

–ఎంపీపీ పోచమ్మ




ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

రానున్న యాసవికాలంలో తాగునీటికి ఎదుటి లేకుండా చూడాలని అధికారులను ఎంపీపీ కొరస పోచమ్మ ఆదేశించారు. మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ అనేక సమస్యలు తిష్ట వేశాయని వాటి పరిష్కారం కోసం అధికారులు తగు శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ సమావేశానికి పలువురు అధికారులు పలువురు గైర్ హాజరు రావడంతో ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైస్ ఎంపీపీ సోమ గాని శ్రీనివాసరావు, ఎంపీటీసీ నాలి శ్రీను, తాటి ఆకులు గూడెం సర్పంచ్ వనమా రామకృష్ణ, రాచన్న గూడెం సర్పంచ్ సున్నం వరలక్ష్మి, పలు సమస్యలను లేవనెత్తారు. ఏ ఒక్క దానికి కూడా అధికార సమాధానం చెప్పకపోవడంతో అసంతృప్తిని వ్యక్తం చేశారు. జడ్పిటిసి వసంతరావు మాట్లాడుతూ సభకు గైర్హాజరైన అధికారులకు నోటీసులు పంపించాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ తదుపరి వచ్చే సమావేశానికి పూర్తి సమాచారంతో అధికారుల హాజరవ్వాలని ఆమె అన్నారు.

## కుక్కునూరులో ''హెచ్ పి వీ 'టీకా పంపిణీ

–ప్రారంభించిన టిడిపి మండల అధ్యక్షుడు నాగు



ప్రజా భూమి ప్రతినిధి–కుకునూరు

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు సోమవారం నాడు టీకా పంపిణీని ప్రారంభించారు . కుక్కునూరుకు చెందిన బాలికకు ప్రభుత్వ వైద్య అధికారిని అనీషా చేతుల మీదుగా హెచ్ .పి.వి వ్యాక్సిన్ను అందజేశారు. ఈ సందర్భంగా వైద్య అధికారినీ మాట్లాడుతూ భవిష్యత్తులో మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ ముప్పును పూర్తిగా నివారించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు చిన్న వయసులోనే (14 - 15 ఏళ్లలో) ఈ టీకా తీసుకోవడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి భవిష్యత్తులో ఈ క్యాన్సర్ సోకకుండా అత్యుత్తమ రక్షణ లభిస్తుందని వైద్యాధికారిని తెలిపారు. ఈ సందర్భంగా మొలిశెట్టి నాగు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో దశల వారిగా దాదాపు 6.75 లక్షల మంది బాలికలకు ఈ టీకా అందించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నారని అందులో భాగంగానే పీ హెచ్ సి లో టీకా పంపిణీ ప్రారంభించామని నాగు తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేదా ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి అర్హులైన బాలికలకు ఈ ఉచిత టీకాను వేయించాలని బాలికల తల్లిదండ్రులకు సూచించారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిచుక రాజు, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ హరిబాబు, నాయకులు బాలాజీ, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరి - పోలీసుల అవగాహన కార్యక్రమం

–రెండు చక్ర వాహనదారులకు భద్రతపై సూచనలు



ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

పోలీస్ స్టేషన్ సమీపంలో రెండు చక్ర వాహనదారుల కోసం హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. రహదారి భద్రతపై వాహనదారులకు పోలీసులు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడుకోవచ్చని వివరించారు.ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి వారికి సూచనలు ఇచ్చారు. మొత్తం 20 మంది రైడర్లను హెల్మెట్ కొనుగోలు చేసి వెంటనే ధరించేలా ప్రోత్సహించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ప్రతి వాహనదారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీసులు సూచించారు. భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి స్థానికులు మరియు వాహనదారులు సహకరించారు.

## ప్రకృతి వ్యవసాయ విధానాన్ని అమలులోకి తేవాలి

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి



ప్రకృతి వ్యవసాయ విధానాన్ని అమలులోకి తేవాలని కోరుతూ తాళ్లపూడి మండల సమాఖ్య కార్యాలయమందు మండల స్థాయి కన్వర్జేన్స్ మరియు సమాఖ్య ప్రత్యేక సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీ.పీ.ఎం వల్లి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధివిధానాలు గురించి ఆరోగ్యం గురించి ప్రకృతి పద్ధతిలో పండించిన ఆహారం తినడం వల్ల వచ్చే లాభాల గురించి వివరించారు. ఈ నేపథ్యం లో ఏపీఎం మంగాయమ్మ మాట్లాడుతూ సం ఘాలలో అందరూ ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ వరలక్ష్మీ మాట్లాడుతూ సప్త సూత్రాలు మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఆహార పదార్థా ల గురించి అవి ఎక్కడ నుంచి సరఫరా చేయబడతాయి అనేది వివరంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షులు, వీవోఏ లు, ఎఫ్ పి ఓ బోర్డ్ డైరెక్టర్లు, మండల సమైక్య సిబ్బంది, ఎఫ్.పి.ఓ సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 14

మంగళవారం 10, మార్చి 2026


## పి జి ఆర్ ఎస్‌లో కుల ధ్రువీకరణ పత్రం మంజూరు.



ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో కుల ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకున్న బాలునికి ఎట్టకేలకు మంజూరు అయ్యింది. స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో సోమవారం తహసిల్దార్ ఎస్.రాధాకృష్ణ అచ్చియ్యపాలెం కు చెందిన కుంజా ప్రణీత్ అనే బాలునికి కుల ధ్రువీకరణ పత్రం అందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఎస్.రాధాకృష్ణ మాట్లాడుతూ కుంజా ప్రణీత్ కుల ధ్రువీకరణ పత్రం కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని నెలలు క్రితం దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. సాంకేతిక కారణాల వలన బాలునికి కుల దృవీకరణ పత్రం మంజూరు చేయడంలో కొంత జాప్యం జరిగిందని తెలిపారు. దీనిపై బాలుడు కుటుంబం ఆవేదనతో నిరసన దీక్షకు సైతం పూనుకోవడంతో, దీనిపై స్పందించిన స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధికారులను ఆదేశించడంతో, బాలునికి కుల దృవీకరణ పత్రం మంజూర అయిందని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్య పరిష్కారంపై ఎండార్స్మెంట్, బాలునికి కుల దృవీకరణ పత్రాన్ని అందించినట్లు వివరించారు.

## మంత్రి సుభాష్‌ను కలిసిన కాజులూరు ప్రెస్ క్లబ్ యూనియన్ సభ్యులు బృందం

–యూనియన్ అభివృద్ధికి మంత్రి సుభాష్ సహకారం : సత్యం.



ప్రజా భూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలానికి చెందిన పలువురు వర్కింగ్ జర్నలిస్టులు నూతనంగా ఏర్పాటు చేసుకున్న కాజులూరు మండల ప్రెస్ క్లబ్ యూనియన్ బృందం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన తండ్రి సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం లను మర్యాదపూర్వకంగా కలిసి తాము నూతనంగా ఏర్పాటు చేసుకున్న యూనియన్ యొక్క సమాచారాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన యూనియన్ సభ్యులు బృందం మంత్రి సుభాష్, ఆయన తండ్రి సత్యం లను శాలువా కప్పి పూలమాలలు వేసి,బోకేలు , స్వీట్స్ అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ , వాసం శెట్టి సత్యం నూతన ప్రెస్ క్లబ్ యూనియన్ సభ్యులని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మంత్రి సుభాస్ సత్యంలు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ యూనియన్ అభివృద్ధికి తమ ఆశీస్సులు ,ఎల్లవేళలా ఉంటాయని భరోసా ఇచ్చారు.అలాగే యూనియన్ సభ్యులకు కూడా ఐక్యతతో ముందుకెళ్లి మీరు ఏర్పాటు చేసుకున్న యూనియన్ మంచి సంకల్పంతో వృత్తి పరంగా సమాజంలో ప్రజా వ్యతిరేక విధానాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.మంత్రి సుభాష్, సత్యం లను కలిసి వారిలో యూనియన్ అధ్యక్షులు వీరవల్లి గణపతి, ఉపాధ్యక్షులు అనుసూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దడాలు ఏడుకొండలు, ట్రెజరర్ కేసన గంగరాజు, జాయింట్ సెక్రెటరీ తోట శివకృష్ణ, కార్యవర్గ సభ్యులు అత్తిలి వెంకటరమణ, పోతుల సత్య కిషోర్, గౌరవ అధ్యక్షులు దేవు ఉమామహేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన కానుకగా వంటగ్యాస రేటు పెంచడం

–గండేటి నాగమణి ఆరోపణ




ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం వార్షికోత్సవ సందర్భంగా ఏలేశ్వరం బాలాజీ సౌక్ సెంటర్లో సీపీఐఎంఎల్ మహిళా సంఘం నాయకత్వంలో ప్రభుత్వం వంటగ్యాస్ రేటు పెంచడంపై నిరసన ప్రదర్శన కార్యక్రమం సోమవారం నిర్వహించారు.మహిళలకు సమాన హక్కు, అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని గొప్పలు చెప్తున్నా ప్రభుత్వాలు మహిళ వ్యతిరేక కార్యక్రమాలు మహిళలను అణసవేసే దిశగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని మహిళా సంఘం నాయకురాలు ఏలేశ్వరం మండలం సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యదర్శి గండేటి నాగమణి విమర్శించారు.మహిళా దినోత్సవం మార్చి 8 సందర్భంగా.కానుకగ ఇచ్చిన వంటగ్యాస్ రేటు పెంచారని ఆక్షేపించారు. మహిళలకు రాజకీయ పదవులు రిజర్వేషన్ ఉన్నప్పటికీ భర్తలైన మగవాళ్లే అధిపత్యం కొనసాగిస్తారని ఆమె విమర్శించారు. ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ గా ఉన్న అలమండ సత్యవతి కి బదులుగా ఆమె భర్త అలమండ చలమయ్య ప్రజల్లో చైర్మన్ గా చలామణి అవుతూ దంతాలు నిర్వహిస్తూ ఉంటారని గండేటి నాగమణి ఆరోపించచారు . సమాజంలో రోజు రోజుకి మహిళలపై అత్యాచారాలు మానభంగాలు. కాలేజీల్లో టార్చర్ అనేక సమస్యలతో మహిళలు హింసలకు గురవు తున్నారు. మహిళల కు రక్షణగా ఆయుధాలు ప్రభుత్వం ఇవ్వాలని కోరుతున్నాం ప్రతి మహిళకు ఆత్మరక్షణకు ఆయుధంఉండాలి. ఉచిత బస్సు ప్రయాణానికి మహిళలకు ఇచ్చారు అవకాశం ఏపీ రాష్ట్ర ప్రభుత్వం కానీ వృధా అవుతుంది దానివల్ల అనేక మంచి జరుగుతుంది చెడు జరుగుతుంది. మహిళలకు నిరుద్యోగ భృతి ఇష్టమని హామీ ఇచ్చి. ఇవ్వలేకపోతున్నా మగవాళ్ళు అక్రమ సంబంధాలు పెట్టుకోవచ్చు. మహిళలు అక్రమ సంబంధాలు పెట్టుకుంటే. తప్పుగా భావించి మనంపురుషులు. పంపడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారం ఆలోచించాలి. స్త్రీ పిల్లలు కనే. యంత్రంగా ఉంది. దీనిని ఖండించి మార్పు రావాలి. భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకుని ప్రతి మహిళ పుత్ర ఆదిపత్యాన్ని వ్యతిరేకించి. మాతృ సమాజాన్ని. కొరకు. మహిళా సంఘాలు ఉద్యమించవలసిన పరిస్థితి ఉంది.. ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి బాలాజీ సౌక్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి. బాలాజీ సౌక్ సెంటర్లో. ప్రభుత్వానికి వ్యతిరేకంగానిరసన ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో. మహిళా సంఘం నాయకురాలు ఏలేశ్వరం మండలం లోకల్ కమిటీ కార్యదర్శి గండేటి పెద నాగమణి సహాయ కార్యదర్శి కందుల కృపా ప్రసాదు కదా కందుల వరలక్ష్మి. గోనాపు వరలక్ష్మి పలప సుందరి గుమ్మడి పాదాలమ్మ. పశ్చిమల్ల సుబ్బలక్ష్మి. పల్లి బోయిన లక్ష్మి పందిరి సుబ్బలక్ష్మి ఇంజుమల్ల అప్పలరాజు. యలమర్తి మనీ. పందిరి లోవ చాచుపల్లి సీత సంధక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్‌కు 450 అర్జీలు రాక

- సకాలంలో నాణ్యతతో అర్జీల పరిష్కారం చేయాలి
- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ

ప్రజా సమస్యలపై అందిన అర్జీల పరిష్కారం పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు జరిగాయి. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి.. సీపీవో పీ.త్రినాథ్, డీఆర్డీఏ పీడీ జి.శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ డా.జె.నరసిహ నాయక్, జిల్లా ఉపాధి అధికారి జీ.శ్రీనివాసరావు డీఎల్పీవో వాసుదేవరావు తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లా చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు, దరఖాస్తు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం వంటి అంశాలపై మొత్తం–450 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా ప్రజా సమస్యలపై పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందుతున్న అర్జీలపై అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలన్నారు. ఆయా శాఖలలో ఒకే అంశంపై మళ్లీ.. మళ్లీ అర్జీలు నమోదు అవ్వడానికి గల కారణాలు సంబంధిత అధికారులు సమగ్రంగా అధ్యయనం చేసి, అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. శాఖల వారిగా పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సూచించారు.



**రెవెన్యూ క్లినిక్ కు 25 అర్జీలు..**

రెవిన్యూ అంశాలలోని సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలు పైన జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్వో తిప్పే నాయక్.. కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, పెద్దాపురం ఆర్డీవో ఎన్.శ్రీధర్ లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే, భూముల వివరాలు ఆన్ లైన్ లో నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22ఏలోని భూములు, సర్వే నెంబర్లు ఇతర రెవెన్యూ అంశాలపై మొత్తం –25 అర్జీలు అందాయని డీఆర్వో వెంకటరావు తెలిపారు.ఈ కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్.. రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించి ఈ అర్జీలను గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమాలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల కుటుంబాలకు అండగా ఏపీడబ్ల్యూజేఎఫ్....

- మృతి చెందిన జర్నలిస్టు డేగల చినబాబు కుటుంబానికి ఆర్థిక సహాయం చెక్కు అందజేత.
- ఏపీడబ్ల్యూజేఎఫ నాయకులు వాతాడ నవీన్ రాజ్ ముమ్మిడి లక్ష్మణరావు ఎండి అధికార్

ప్రజా భూమి ప్రతినిధి–అన్నవరం

ఇటీవల మృతి చెందిన ఏబీఎన్ అన్నవరం రిపోర్టర్ డేగల చినబాబు కుటుంబానికి జర్నలిస్టుల ఫెడరేషన్ అండగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో చినబాబు కుటుంబ సభ్యులకు సోమవారం ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు చినబాబు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చినబాబు మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటని వారు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ కష్టకాలంలో జర్నలిస్టుల ఫెడరేషన్ ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అధికార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ చినబాబు జర్నలిజం రంగంలో ఎంతో అంకితభావంతో పనిచేసిన వ్యక్తి అని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఆయన ఎప్పుడూ ముందుండేవారని గుర్తుచేశారు. నిజాయితీ, నిబద్ధతతో వార్తలను అందించడంలో ఆయన చూపిన కృషి ఇతర జర్నలిస్టులకు ఆదర్శమని తెలిపారు.జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తోందని, జర్నలిస్టులు లేదా వారి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటామని నాయకులు పేర్కొన్నారు.



ఈ నేపథ్యంలో చినబాబు కుటుంబానికి సంఘం తరఫున ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలి పారు. నిరంతరం పని ఒత్తిడితో జర్నలిజం వృత్తిని చేస్తున్న పలువురు అకస్మాత్తుగా మరణిస్తుండడంతో వారి కుటుంబాలు వీధిని పడుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ సందర్భంగా చినబాబు కుటుంబ సభ్యులు ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సమయంలో జర్నలిస్టుల సంఘం అండగా నిలవడం తమకు ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు పుర్రె త్రినాథ్, కే.వి.సత్యనారాయణ, శ్రీధర్, ఎస్ కే ఇమ్రాన్, దుర్గా శ్రీనివాస్, స్థానిక జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు రమణ, వెంకట్, ప్రసాద్, హరగోపాల్, ప్రవీణ్, లోవరాజు పడాల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# 14 సంవత్సరాల బాలికలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమం

**పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్**

ప్రజా భూమి ప్రతినిధి –రాజమహేంద్రవరం

గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధిని ముందుగానే నివారించేందుకు 14 సంవత్సరాల బాలికలకు ఒక డోసు హెచ్ పి వి (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ ఇవ్వడానికి భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తెలిపారు. హెచ్ పి వి వల్ల కలిగే గర్భాశయ క్యాన్సర్ ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా ఉండగా, టీకా ద్వారా దీనిని సమర్థవంతంగా నివారించవచ్చని ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 28 తేది నుంచి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయనగరం జిల్లా చీపురుపల్లి నుంచి ప్రారంభించినట్లు డి ఎమ్ హెచ్ వో వెంకటేశ్వర రావు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలో మార్చి 10 తేది తేదీ నుండి అన్ని సిహెచ్సిలో కేంద్రాల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 14 సంవత్సరాల బాలికలు 13,964 మంది డేటా ఆధారంగా గుర్తించగా, మొదటి విడతగా 7,681 డోసుల హెచ్ పి వి వ్యాక్సిన్ సరఫరా చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం మార్చి 1వ తేది నుండి ఈ సంవత్సరం ఫిబ్రవరి 28 వ తేది మధ్య 14వ పుట్టినరోజు జరుపుకున్న బాలికలు ఈ వ్యాక్సినేషన్‌కు అర్హులని తెలిపారు. గత 7 తేదీన జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలకు వ్యాక్సిన్ సరఫరా చేసినట్లు తెలిపారు.ఈనెల 10 వ తేదీ నుండి అన్ని కేంద్రాల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని, కార్యక్రమంపై మెడికల్ ఆఫీసర్లు మరియు సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వ్యాక్సినేషన్ పూర్తిగా పీహెచ్ / యూపి హెచ్ సి లలో మరియు కోల్డ్ చైన్ పాయింట్ల వద్ద మాత్రమే నిర్వహించబడుతుందని తెలిపారు.14 సంవత్సరాల బాలికల



తల్లిదండ్రులకు ముందుగా అవగాహన కల్పించి వారి సమ్మతి (కాన్సెంట్ ) తీసుకున్న తర్వాత మాత్రమే వ్యాక్సినేషన్ నిర్వహించబడుతుందని తెలిపారు.

అలాగే యు–డబ్ల్యు ఐ ఎన్.పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసి, ఏ బి హెచ్ ఏ ఐడి ద్వారా మాత్రమే టీకా ఇవ్వబడుతుందని, టీకా అనంతరం సర్టిఫికేట్ కూడా జారీ చేస్తారని తెలిపారు. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రతిరోజూ కొనసాగుతుందని పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆధ్వర్యంలో విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు ఇతర లైన్ విభాగాలతో సమన్వయం చేసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. హెచ్ పి వి వ్యాక్సినేషన్ పోస్టర్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్డిసి కె భాస్కర్ రెడ్డి, ఎమ్ ఆర్ ఆర్ ప్రేమ్ కుమార్, వి భాగ్యవతి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. బి. శ్రీదేవి,, జిల్లా సర్వే అధికారి బి లక్ష్మీ నారాయణ, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. వసుంధర, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. షమ్మీ కుమార్, ఇన్‌చార్జ్ డి పి హెచ్ ఎన్ ఓ ఎ.వి. సత్యవతి, డిప్యూటీ డెమో పి. సత్యవతి, బి. కామేశ్వర శర్మ, బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.జిల్లాలో ఈ కార్యక్రమం అమలు కోసం అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె. వెంకటేశ్వరరావు తెలిపారు.

# గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి మంత్రి సుభాష్ భరోసా

- ప్రజల చెంతకు ఆరోగ్య సేవలకు శ్రీకారం.
- రూ. 2 కోట్లతో గ్రామీణ సంచార వైద్యశాల, 3 కంటైనర్ హెల్త్ క్లినిక్‌లు ప్రారంభం.
- నెరవేరిన మంత్రి సుభాష్ ఆశయం.
- మంత్రి సంకల్పానికి కియా సంస్థ చేయూత.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజల ఆరోగ్య భద్రతకు మరో కీలక అడుగు పడింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలో ద్రాక్షారామం, కె గంగవరం, కాజులూరు మండలాల్లో ఏర్పాటు చేసిన మూడు కంటైనర్ హాస్పిటల్ క్లినిక్‌లు, ఒక గ్రామీణ సంచార వైద్యశాల సేవలను మంత్రి సుభాష్, కియా మోటార్స్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టీ హూ ఇన్ కిమ్, సీనియర్ లీగల్ అడ్వైజర్ జింగో యాన్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తాను కలగన్న స్వప్నం నేడు కార్యరూపం దాల్చడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఇంటి వద్దకే వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కంటైనర్ హెల్త్ క్లినిక్‌లు, సంచార వైద్యశాలలను ఏర్పాటు చేశామని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్నవారు కేవలం ఒక మిస్డ్ కాల్ ఇస్తే ఎలక్ట్రికల్ ఆటో వారి ఇంటి వద్దకు వెళ్లి రోగులను ఆసుపత్రికి తీసుకువస్తుందని, అక్కడ వైద్యుల పరీక్షలు, మందులు, రక్త పరీక్షలు తక్షణమే పూర్తి చేస్తామని మంత్రి వివరించారు.అధునాతన టెక్నాలజీ అయిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టెతస్కోప్ సహాయంతో గుండె సంబంధిత వ్యాధులను తక్షణమే గుర్తించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ పరీక్షల వివరాలు మొబైల్ యాప్ ద్వారా ముంబై, హైదరాబాద్ నగరాల్లో ఉన్న గుండె నిపుణుల వైద్యులకు వెంటనే చేరి, వారు పరిశీలించి సకాలంలో చికిత్స సూచనలు అందిస్తారని చెప్పారు. కేవలం నామమాత్రపు చార్జీలతో ఈ కంటైనర్ హెల్త్ క్లినిక్‌లు పనిచేస్తాయని మంత్రి తెలిపారు. ఈ సేవల కోసం కియా మోటార్ సంస్థ తమ సి ఎస్ ఆర్ నిధుల ద్వారా రెండు కోట్లు కేటాయించినందుకు సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి కంటైనర్ హెల్త్ క్లినిక్‌లో డాక్టర్‌తో పాటు వైద్య సిబ్బంది ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సేవలు అందిస్తారని చెప్పారు. గత 19 నెలల్లో తన నియోజకవర్గంలో సుమారు 450 మంది గుండెపోటుతో మరణించారని, అలాంటి మరణాలను నివారించడమే లక్ష్యంగా ఈ కంటైనర్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించామని మంత్రి పేర్కొన్నారు. సంచార వైద్యశాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు.మరో ఐదు కోట్ల ఓఎన్జిసి సిఎస్ఆర్ నిధులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సహకారంతో అన్ని రకాల శస్త్ర చికిత్సలు జరిగేలా కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మానానికి కృషి జరుగుతుందన్నారు. దీనికి దాతలు కూడా స్థలం ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు. త్వరలోనే ఈ ప్రక్రియను కూడా వేగవంతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, అనకాపల్లి బిజెపి ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు, పప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను), కాజులూరు ఎంపీడీవో రాంబాబు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.